epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

29-12-2024 ఆదివారం

సంపుటి: 30 సంచిక: 331

పేజీలు: 10+4 వెల: 8.00

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam



# మరింత నాణ్యమైన వైద్య సేవలు



శనివారం వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు నిర్ణయం: సిఎం చంద్రబాబు

108 అంబులెన్స్ సిబ్బంది, డ్రైవర్లకు అదనంగా రూ.4వేలు

ఇన్సూరెన్స్ పద్ధతిలో ఎన్టీఆర్ వైద్యసేవ

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అందరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దని సిఎం చంద్రబాబు వెల్లడించారు.,. వైద్య ఆరోగ్యశాఖను మళ్లీ గాడిన పెట్టి, పేదలకు నాణ్య మైన వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా పలు కీలక ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతెలిపారు. ఉండవల్లి లోని తననివాసంలో వైద్య ఆరోగ్య శాఖపై >>2



శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ పార్థివ దేహంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తదితరులు

## మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు 2లో



మెల్‌బోర్న్‌లో నితీష్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..

కడప జిల్లాలో

## ఘోర విషాదం

ఒకే కుటుంబంలో నలుగురు మృతి 2లో






# మెల్‌బోర్న్‌లో నితీష్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..

**మెల్‌బోర్న్, డిసెంబరు 28:** బాక్సింగ్‌డే టెస్టులో యువ ఆటగాడు నితీష్‌కుమార్‌రెడ్డి తన మొదటి హాఫ్ సెంచరీ సాధించి 'పుష్ప' తరహాలో సంబరాలు చేసుకున్న తర్వాత, సెంచరీ చేయడం విశేషం.అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024,25 నాలుగో టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. తాజాగా భారత యువ ఆటగాడు నితీశ్‌కుమార్ రెడ్డి సెంచరీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నితీష్‌కుమార్‌కి ఇదే తొలి టెస్టు సెంచరీ కాగా, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సూపర్, గ్రేట్ అని మెచ్చుకుంటూ కామెట్లు చేస్తున్నారు. ఆస్ట్రేలియాపై నితీష్ కుమార్‌రెడ్డి తన టెస్టు కెరీర్‌లో తొలి అర్ధసెంచరీని నమోదు చేసి, తాజాగా సెంచరీ కూడా పూర్తి చేశాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న తన టెస్ట్ కెరీర్‌లో మూడో మ్యాచ్‌లో ఆరో ఇన్నింగ్స్‌లో ఆయన ఈ అర్ధసెంచరీని సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన వైడ్ డెలివరీలో నితీష్ బంతిని ఆఫ్ సైడ్‌లోకి ముందుకు పంపించాడు. ఆ క్రమంలో నితీష్ మొదటి టెస్ట్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఈ అద్భుతమైన షాట్ తర్వాత నితీష్ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పుష్ప సినిమా స్టైల్‌లో తన క్రికెట్ బ్యాట్‌ను తగ్గేదేలే అంటూ ఒక స్టిల్ ఇచ్చాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో నితీష్ భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఆడిన ప్రతి టెస్టు మ్యాచ్‌లో నితీష్ 40కి పైగా పరుగులు చేశాడు.

**నితీష్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు :**

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ ట్రోఫీ 2024లో ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్‌లో జరుగుతున్న నాలుగవ టెస్టు మ్యాచ్‌లో సెంచరీ సాధించిన విశాఖపట్నం యువకుడు కె.నితిష్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. టెస్టు మ్యాచ్‌లలో ఈ ఘనత సాధించిన భారతీయ క్రికెటర్లలో మూడో అతి పిన్న వయస్కుడు కావడం మరింత సంతోషం కలిగిస్తున్నదన్నారు. రంజీలో ఆంధ్రా తరఫున ఎన్నో విజయాలు సాధించిన నితీష్ అండర్ 16లో సైతం అద్భుత విజయాలు అందుకున్న విషయం మనకు తెలిసిందేనని అన్నారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని, భారత క్రికెట్ జట్టులో ఉండి దేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింప జేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.

**మంత్రి లోకేశ్ అభినందనలు:** మెల్‌బోర్న్ టెస్టులో శతకం సాధించిన నితీశ్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. విశాఖ కుర్రాడు నితీష్‌రెడ్డి ఆసీస్‌పై అద్భుత శతకం చేశారని కొనియాడారు. ఒత్తిడిలోనూ నితీష్ అద్భుత శతకం సాధించారని, అతని ధైర్యం, పట్టుదల, సంకల్ప శక్తిని చూసి గర్విస్తున్నామన్నారు.

**నితీష్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహం:**

ఎసిఎ తరఫున క్రికెటర్ నితీశ్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. నితీష్‌కు అభినందనలు తెలిపిన శివనాథ్, త్వరలోనే సిఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని అన్నారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో స్టేడియాన్ని అమరావతిలో నిర్మిస్తామని, ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఎపికి కూడా ఐపిఎల్ టీమ్ ఉండేలా ఎసిఎ ఆలోచన చేస్తోందని వెల్లడించారు.



శనివారం మెల్‌బోర్న్ టెస్ట్‌లో సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డి


నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పాడెమోసిన రాహుల్ గాంధీ



శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

**న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్‌ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు**

**కడసారి భౌతిక కాయాన్ని దర్శించి నివాళుర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు ఖర్గే, సోనియా, రాహుల్, తెలంగాణ సిఎం రేవంత్ తదితర ప్రముఖ నేతలు**

**భూటాన్ రాజు వాంగ్చుక్, మారిషస్ విదేశాంగమంత్రి తదితర విదేశీ ప్రముఖులు సైతం హాజరు**

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి ఆర్మీ ఫిరంగిరైలులో పార్థివదేహాన్ని ఉంచిన అంతిమయాత్ర ఊరేగింపుగా సాగిన తర్వాత ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మన్మోహన్ చితికి ఆయన పెద్దకుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. మన్మోహన్‌సింగ్‌ను గురుతుల్యుడుగా భావించే కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, కిరణ్‌రిజిజు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా హాజరై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఈక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగమంత్రి, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు సందర్శనార్థం శనివారంఉదయం ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంకగాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపి మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడి నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటేఉన్నారు. 92 యేళ్ల మన్మోహన్‌సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటి వద్ద అకస్మాత్తుగా స్పృహకోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు

**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం..**

అంతకుముందు మన్మోహన్‌సింగ్ మరణానికి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్‌సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# ప్రభుత్వ కార్యాలయాలు వైఎస్సార్సీ జాగీర్లు కాదు

**11 మంది ఎమ్మెల్యేలనే ఇచ్చినా వైఎస్సార్సీకి బుద్ధిరాలేదు: డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్**

**గాలివీడు, డిసెంబర్ 28(ప్రభాతవార్త):** ప్రభుత్వ కార్యాలయాలు వైఎస్సార్సీ జీగీర్లు కాదని, అధికారులపై దాడులు చేస్తే ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడుతో కలిసి గాలివీడు పట్టణంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జవహర్‌బాబుపై జరిగిన దాడిని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపిపి కుమారుడు జల్లా సుదర్శన్‌రెడ్డి ఎంపిపి ఛాంబర్ తాళాలు ఇవ్వాలని అడుగగా ఎంపిపి పద్మావతమ్మ వస్తే ఇస్తానని, ఇతరులకు ఇవ్వలేమని సమాధానమివ్వగా ఉద్వేగంతో ఊగిపోయిన జల్లా సుదర్శన్‌రెడ్డి ఆయన అనుచరుడు వెంకటరెడ్డి మరో 15 మంది అనుచరులతో ఎంపిడిఒను తన గదిలో నిర్బంధించి ఎంపిడిఒ ఛాతిపై సుదర్శన్‌రెడ్డి తన్ని కింద పడవేసి పిడిగుద్దులతో, కుర్చీలతో అమానుషంగా దాడి చేశారన్నారు. అక్కడితో ఆగక అడ్డొచ్చిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా చితకబాదారన్నారు. వెంటనే అప్రమత్తమైన కార్యాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తలుపులు బద్దలు కొట్టి ఎంపిడిఒను రక్షించారన్నారు. అంతటి దాడికి పాల్పడిన సుదర్శన్‌రెడ్డి తన అనుచరులు దర్జాగా మరో గంట వరకు ఎంపిడిఒ కార్యాలయంలో స్వైరవిహారం చేయడం వారి బరితెగింపుకు నిదర్శనమన్నారు. సత్వరం స్పందించిన ఎస్ఐ రామకృష్ణ, సీఐ కొండారెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకుని దాడులకు పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వైసీపీ నాయకుడు జల్లా సుదర్శన్‌రెడ్డికి ఇలాంటి దాడులు కొత్తేమీ కాదని గతమంతా కూడా నేరచరిత్రేనన్నారు. గతంలో గాలివీడు మండలంలో ఎంపిడిఒలుగా విధులు నిర్వహించిన ప్రతాప్, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌నాయక్‌లపైకూడా అనేకమార్లు తన అనుచరులతో దాడులకు పాల్పడ్డారన్నారు. వైకాపాకు ప్రజలు 11 మంది ఎమ్మెల్యేలను కట్టబెట్టి బుద్ధి చెప్పినా ఇంకా వారికి బుద్ధి రాలేదన్నారు. ఉపాధి పనులకు అనుమతుల విషయంలో వైకాపా మండలాధ్యక్షులు అడ్డు తగులుగుతున్నారని ఇకపై అభివృద్ధికి అడ్డుతగిలితే సహించబోమని 14 రోజుల సమయం ఇచ్చి అప్పటికీ వారు స్పందించి వారి గౌరవాన్ని వారు దక్కించుకోకపోతే కలెక్టర్ విచక్షణా అధికారులు ఉపయోగించకునేలా చర్యలకు ఉపక్రమిస్తామన్నారు. ఎంపిడిఒ జవహర్‌బాబుపై దాడులకు పాల్పడిన వారందరికీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. ఇలంటి దాడులపై ఇప్పటికే జిల్లా ఎస్పీ చట్ట పరంగా నిక్కచ్చిగా వ్యవహరించాలని సూచించామన్నారు. అవసరమైతే డిజిపితో చర్చించి కఠినమైన చర్యలు తీసుకునేలా ముందుకెళ్తామన్నారు. ఇక్కడి చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో చెప్పడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు అండగా మేము ఉంటామన్న భరోసా కల్పించడానికే వచ్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుఎంతో సహనంతో ఉన్నారని, అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారన్నారు.వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చి వేషాలు వేసి అధికారు లను భయభ్రాంతులకు గురిచేస్తే అన్నమయ్య జిల్లాలోనే క్యాంపు ఆఫీసును ఏర్పాటు చేసుకుని రౌడీమూకలను ఏరివేస్తానని హెచ్చరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 539295
2nd Prize Rs.7000/- 87356
3rd Prize Rs.3500/-
36020 43097 43458 53659 57872
59876 64967 67835 78321 99806
4th Prize Rs.200/-
1257 1448 1709 2365 3022
3313 4120 4776 4876 7242
5th Prize Rs.100/-
0529 0700 1347 2155 3244
4008 4612 5406 7451 7723
6th Prize Rs.50/-
0106 1930 3847 5793 7307 8782
0322 2000 3881 5890 7459 8783
0481 2049 3906 6265 7540 8902
0629 2126 3935 6308 7690 8911
0680 2226 4001 6313 7696 8963
0745 2396 4081 6497 7721 9067
0759 2448 4242 6517 7804 9107
0841 2620 4402 6549 7853 9215
0907 2667 4716 6582 7894 9416
0933 2693 4947 6594 8047 9457
0954 2770 5254 6641 8066 9542
1096 3224 5275 6748 8135 9621
1178 3483 5319 6915 8379 9771
1364 3489 5390 6991 8407 9778
1658 3522 5416 7066 8505 9885
1774 3641 5494 7097 8670
1908 3724 5618 7190 8700

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 893644
2nd Prize Rs.7000/- 60152
3rd Prize Rs.3500/-
01019 23961 35313 54708 61616
70069 75408 87257 89014 93318
4th Prize Rs.200/-
0027 0960 1004 1718 2213
3403 4897 7052 8078 8444
5th Prize Rs.100/-
0881 4118 4409 5464 5590
7136 7994 8038 8099 9319
6th Prize Rs.50/-
0126 1892 3372 5033 6391 8527
0147 2058 3467 5108 6590 8543
0174 2075 3659 5138 6602 8551
0350 2108 3807 5477 6903 8569
0448 2114 3906 5508 7039 8790
0718 2151 3942 5703 7151 9104
0749 2329 4053 5715 7490 9130
0783 2340 4176 5742 7686 9237
0847 2363 4198 5888 7747 9331
0917 2472 4209 5908 7757 9368
0984 2743 4251 5935 7786 9732
1013 3023 4432 5971 7871 9733
1027 3026 4470 6045 7977 9824
1028 3072 4608 6262 7986 9934
1416 3240 4721 6331 8207 9944
1480 3339 4727 6338 8320
1675 3345 4731 6343 8333

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 512139
2nd Prize Rs.7000/- 45792
3rd Prize Rs.3500/-
18231 26859 31383 36010 46575
46779 48671 69051 75624 98514
4th Prize Rs.200/-
0096 0905 1723 3117 5465
5524 6582 7655 9224 9717
5th Prize Rs.100/-
0766 1871 3751 3937 4457
5126 5533 6188 7979 9387
6th Prize Rs.50/-
0093 1575 3520 4550 6116 8726
0246 1623 3528 4678 6282 8942
0278 1773 3601 4791 6392 8958
0305 1799 3669 4811 6485 9152
0365 1980 3758 4872 6684 9296
0491 2030 3903 5057 6919 9392
0666 2445 4022 5069 6953 9511
0791 2588 4057 5108 7166 9544
0804 2631 4071 5129 7654 9618
0839 2971 4203 5221 7901 9668
1115 2991 4278 5320 7983 9710
1138 2993 4299 5479 8079 9756
1207 3126 4381 5799 8125 9771
1314 3226 4435 5821 8161 9808
1330 3345 4495 5891 8238 9849
1458 3396 4542 5927 8473
1540 3482 4548 6049 8537

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 477333
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
15954 18628 22083 28468 41180
57990 77448 83632 92976 97142
4th Prize Rs.200/-
0073 0541 0792 1905 2679
2735 2783 4387 4598 7605
5th Prize Rs.100/-
1046 1910 2042 2250 2935
5979 6153 6910 7552 9680
6th Prize Rs.50/-
0042 2091 3202 4792 6995 9016
0489 2125 3436 4811 7020 9084
0538 2320 3587 5056 7091 9192
0691 2469 3597 5060 7137 9349
0754 2472 3648 5130 7145 9374
0939 2492 3651 5221 7253 9390
1089 2552 3696 5351 7449 9440
1144 2576 3710 5552 7510 9445
1198 2695 3749 5924 7683 9527
1333 2720 3975 6002 7776 9762
1341 2846 3988 6199 8056 9796
1343 2857 4318 6628 8125 9816
1534 2886 4345 6657 8346 9821
1731 2924 4401 6706 8403 9885
1739 2982 4545 6840 8780 9918
1918 3069 4567 6948 8956
2063 3107 4694 6991 8986

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 824939
2nd Prize Rs.7000/- 52816
3rd Prize Rs.3500/-
42573 43550 56383 56865 58362
62376 64854 73337 84817 93462
4th Prize Rs.200/-
1703 1708 2972 4225 5465
5979 8015 8266 8740 8971
5th Prize Rs.100/-
1276 3016 4641 6851 7566
7846 9022 9427 9766 9891
6th Prize Rs.50/-
0208 1269 2413 4921 6663 8466
0212 1454 2627 4928 6911 8709
0299 1469 2817 4982 6980 8823
0373 1504 3079 5012 7148 8899
0605 1564 3117 5088 7189 8929
0633 1668 3254 5215 7207 8951
0761 1679 3372 5336 7398 8970
0899 1797 3525 5368 7433 8979
0921 1825 3599 5445 7444 9273
0937 2043 3799 5803 7521 9366
0945 2070 4139 5934 7775 9437
1016 2073 4150 5971 7798 9473
1062 2099 4712 6223 7860 9529
1118 2217 4734 6380 8038 9621
1211 2241 4792 6390 8133 9947
1229 2285 4805 6636 8253
1240 2405 4919 6657 8389

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 136798
2nd Prize Rs.7000/- 48252
3rd Prize Rs.3500/-
10398 27423 28094 28474 30534
30535 49815 68873 79472 85548
4th Prize Rs.200/-
0889 3129 4270 4423 4781
4907 5202 5833 5948 8343
5th Prize Rs.100/-
1714 2232 4594 5792 6623
6975 8280 8296 8560 9642
6th Prize Rs.50/-
0240 2109 3896 5409 7284 8583
0337 2144 4017 5442 7364 8783
0338 2216 4075 5589 7383 8832
0543 2245 4137 5699 7421 8835
0710 2289 4208 5719 7467 8880
1237 2424 4297 5728 7478 8948
1362 2507 4347 6015 7509 8980
1431 2672 4852 6130 7566 9223
1448 2741 4878 6386 7683 9279
1494 2799 4969 6392 7727 9355
1509 2915 4990 6420 7942 9384
1575 3108 5175 6589 8062 9438
1577 3332 5196 6590 8097 9519
1719 3485 5216 6789 8105 9783
1760 3531 5286 6826 8150 9801
1923 3589 5333 6927 8154
1972 3731 5381 7116 8430

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 982690
2nd Prize Rs.7000/- 10764
3rd Prize Rs.3500/-
01293 09616 15369 39233 64204
67663 71620 81118 81396 88789
4th Prize Rs.200/-
0411 1587 1843 2992 3103
3217 3663 3869 4782 8957
5th Prize Rs.100/-
1067 4360 5215 5519 6702
7042 8005 8094 8175 9542
6th Prize Rs.50/-
0049 1666 3274 4777 7062 9081
0141 1757 3345 5043 7126 9119
0150 1821 3376 5044 7188 9144
0400 1936 3404 5259 7457 9207
0550 1962 3443 5329 7707 9369
0662 2044 3552 5454 7734 9379
0737 2598 3691 5502 7757 9410
0791 2630 3704 5666 7793 9493
0849 2646 3814 5902 7896 9509
0928 2772 3890 5986 7915 9655
1070 2927 3942 5996 8406 9660
1122 3039 3970 6017 8532 9770
1141 3047 3974 6058 8640 9826
1261 3054 4197 6092 8660 9852
1391 3099 4271 6207 8771 9943
1414 3143 4533 6332 8828
1465 3224 4598 6780 9041

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 378175
2nd Prize Rs.7000/- 77153
3rd Prize Rs.3500/-
35162 38039 39686 46896 55732
72162 86552 92344 94653 97166
4th Prize Rs.200/-
0777 2110 2705 5444 6467
7155 7434 8285 8388 8438
5th Prize Rs.100/-
0565 1792 3295 3520 5103
5489 5826 6048 9058 9146
6th Prize Rs.50/-
0141 2174 3749 5120 6369 8073
0161 2184 3781 5171 6378 8219
0193 2198 3794 5370 6398 8327
0389 2384 3974 5425 6419 8348
0593 2394 4060 5448 6572 8489
0747 2407 4079 5556 6671 8647
0801 2410 4146 5647 6702 8917
0850 2564 4306 5664 6951 8962
1073 2751 4316 5894 7061 9011
1298 2921 4323 5918 7226 9328
1343 2943 4450 5942 7351 9359
1553 3036 4542 6003 7369 9685
1726 3344 4680 6028 7480 9691
1810 3434 4729 6079 7534 9789
1937 3473 4886 6151 7569 9923
1956 3524 4983 6258 7841
2142 3592 4992 6363 7878

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 764302
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
03246 03508 18933 27511 31797
41157 49586 57450 65959 72110
4th Prize Rs.200/-
1750 2886 3087 3412 3902
5517 6383 6611 8612 9441
5th Prize Rs.100/-
0095 0588 2997 3065 5302
5363 7121 8707 9069 9639
6th Prize Rs.50/-
0487 2275 3363 5561 7128 8941
0511 2383 3469 5648 7182 8945
0708 2534 3772 5758 7467 8980
0840 2548 4091 5798 7486 9088
0969 2670 4214 5824 7519 9156
1064 2752 4323 5842 7647 9176
1092 2783 4329 5915 7939 9204
1146 2826 4355 6005 7983 9385
1281 2827 4434 6159 8170 9424
1346 2862 4609 6309 8184 9685
1466 2869 4680 6617 8209 9757
1541 2957 4748 6643 8279 9839
1605 2970 4773 6769 8565 9900
1653 3031 4790 6848 8646 9908
1762 3139 4817 6914 8752 9974
2218 3225 4933 6958 8861
2225 3357 5052 7102 8915

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 635760
2nd Prize Rs.7000/- 59686
3rd Prize Rs.3500/-
02649 19916 20642 66019 68711
70335 71107 71862 72961 94872
4th Prize Rs.200/-
2623 2906 3126 4452 5114
5278 6380 7523 8212 8775
5th Prize Rs.100/-
0914 1725 1792 2077 3748
5881 6618 7550 8666 9066
6th Prize Rs.50/-
0358 2003 3957 5038 6621 8466
0378 2033 3983 5096 6716 8720
0632 2087 4015 5154 6747 8758
0688 2207 4038 5169 6907 8891
0702 2226 4075 5449 6946 9068
0741 2291 4154 5557 6962 9140
0743 2348 4231 5568 6993 9158
0847 2442 4429 5755 7131 9302
0956 2630 4581 5799 7426 9539
1003 2941 4738 5858 7499 9728
1157 2976 4792 5950 7560 9761
1293 2991 4861 6014 7692 9852
1312 3080 4867 6486 7850 9971
1390 3113 4881 6501 7856 9984
1453 3253 4897 6520 7936 9987
1822 3449 4924 6529 8300
1852 3722 5014 6619 8336

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 527319
2nd Prize Rs.7000/- 62434
3rd Prize Rs.3500/-
16474 27485 38256 49195 51133
51516 62190 73166 84504 95202
4th Prize Rs.200/-
0048 1773 4117 5547 5740
5858 6884 7505 7685 7698
5th Prize Rs.100/-
0933 0975 1542 2391 3018
4926 5685 6946 8729 8866
6th Prize Rs.50/-
0003 1718 3570 5428 7384 8493
0058 1858 3716 5702 7467 8549
0210 1986 3753 5741 7563 8603
0338 2002 3764 5778 7579 8682
0394 2044 3774 6172 7599 9188
0462 2221 3899 6289 7647 9237
0464 2403 3932 6480 7711 9278
0519 2427 3942 6655 8094 9284
0579 2475 4013 6694 8109 9330
0640 2485 4067 6755 8111 9430
0757 2592 4074 6855 8187 9450
0773 2758 4105 6956 8210 9593
0811 2846 4904 6975 8311 9675
1005 2964 5010 7008 8329 9796
1197 2987 5197 7020 8360 9862
1400 3111 5214 7153 8401
1539 3186 5384 7237 8434

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 237858
2nd Prize Rs.7000/- 72729
3rd Prize Rs.3500/-
15308 26901 37334 48525 48874
59429 61430 61911 72346 83379
4th Prize Rs.200/-
1243 1728 4398 5690 6001
6540 7184 7528 8702 8830
5th Prize Rs.100/-
0223 0934 1636 3836 4329
4591 5222 6576 8196 9474
6th Prize Rs.50/-
0187 2427 3522 4627 6767 8782
0351 2592 3526 4650 6793 8783
0398 2627 3599 4922 6863 8804
0560 2633 3631 5152 6898 8844
0607 2658 3640 5160 6955 8917
0823 2670 3689 5301 7272 9454
0875 2979 3863 5313 7296 9517
0939 2988 3891 6085 7415 9560
1051 3158 3952 6096 7443 9634
1212 3204 4036 6098 7502 9659
1353 3254 4117 6105 7670 9689
1626 3267 4156 6131 8016 9732
1679 3297 4159 6224 8071 9780
1797 3405 4344 6501 8290 9878
2079 3417 4400 6579 8556 9953
2185 3445 4482 6731 8562
2360 3457 4565 6742 8563

# మరింత నాణ్యమైన వైద్యసేవలు

>> శనివారం సిఎం సమీక్ష చేశారు. వైద్య శాఖలో పేరుకుపోయిన సమస్యలు, తీసుకురానున్న సంస్కరణలపై చర్చించారు. ప్రివెంటివ్ హెల్త్ కేర్‌పై వైద్య ఆరోగ్య శాఖ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. 104 సర్వీసుల ద్వారా రక్త పరీక్షలు సహా పలు టెస్టులు చేసి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధానాన్ని పైలెట్‌గా ప్రారంభించాలని సిఎం నిర్ణయాంచారు. ప్రజల హెల్త్ రిపోర్టులు రూపొందించడం, ప్రభుత్వ పరంగా ఆరోగ్య పరీక్షలు చేసి హెల్త్ కార్డ్ ఇచ్చే విధానాలను అమలు చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని సిఎం అన్నారు. వైద్యంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవను సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు రచించాలని సిఎం సూచించారు.కొత్త అంబులెన్స్‌ల కొనుగోలుకు నిర్ణయం, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం, 108, 104 సేవలు, ఎన్టీఆర్ వైద్య సేవను బీమా విధానంలో తీసుకువచ్చి నాణ్యమైన వైద్యసేవలు అందించే విషయంపైనా అధికారులతో సిఎం చర్చించారు. గత ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో వైద్య సేవలు అందించడంలో కీలకమైన 104 అంబులెన్స్‌లను బలోపేతం చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడంతో పాటు పలు రకాల టెస్టులు చేసే సౌలభ్యాన్ని మళ్లీ తీసుకురానున్నారు. 108 సిబ్బందికి అదనంగా రూ.4 వేలు108 సర్వీసులో సిబ్బంది, డ్రైవర్ 12 గంటల పాటు డ్యూటీలో ఉంటారని.. వీరికి జీతంతో కలిపి అందనంగా రూ.4 వేలు చెల్లించేవారు. అయితే గత ప్రభుత్వం రూ.2 వేలు మాత్రమే ఇచ్చింది. దీన్ని తిరిగి పెంచి....గతంలో ఇచ్చినట్లు ఇకపై జీతానికి అదనంగా రూ.4 వేలు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. 58 మహాప్రస్థానం వాహనాలను సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా అందుబాటులోకి తేనున్నారు. దీనికి యేడాదికి రూ.9.45 కోట్లు అదనంగా ఖర్చు అవనుంది. ఆరోగ్య బీమాతో నాణ్యమైన వైద్య సేవలుఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ ఉంటుంది. ట్రస్ట్ పద్దతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగ్గా, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి బీమా విధానాన్ని ప్రారంభించనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్‌లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అదే విధంగా జన్ ఔషధి మందుల షాపులను ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో ఘోర విషాదం

**పులివెందుల, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వ్యవసాయం అనుకూలించక కాలం కలిసి రాక అప్పుల ఊబిలో చిక్కుకుని కనికరం లేని కఠినాత్ముల హింసను భరించలేక ఒక అన్నదాత కుటుంబం అంతా ఆశువులు బాసిన సంఘటన పులివెందుల నియోజకవర్గం లోని సింహాద్రిపురం మండలంలోని దిద్దెకుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సింహాద్రిపురం మండల ఎస్సై తులసి నాగ ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దిద్దెకుంట గ్రామానికి చెందిన కొమ్మెర నాగేంద్ర(40), భార్య వాణి(38), కుమారుడు భార్గవ్(13) కుమార్తె గాయత్రి(12) లు శుక్రవారం రాత్రి ఆత్మ హత్య చేసుకున్నారు. దిద్దెకుంట నుంచి రావుల కొలను గ్రామంలోని తమ పొలం వద్దకు మొదటగా భార్యను, తర్వాత కుమార్తెను చివరగా కుమారుని తీసుకెళ్లి తాడుతో మెడను చిదివేసి హత్య చేసిన అనంతరం తాను ఉరి వేసుకుని మృతిచెందడం జరిగింది. ఇంట్లో ఎవరూలేకపోవడంతో నాగేంద్ర తల్లి పొరుగు వారికి సమాచారం ఇవ్వడంతో అందరూ వెతకగా పొలంవద్ద మృతదేహాలు కనిపిం చాయి. వెంటనే మృత దేహాలను పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బావ మరిది రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**అప్పుల బాధ తోనే ఆత్మహత్య :**

అప్పులు అధికం కావడంతోనే తనతో పాటు కుటుంబ సభ్యులందరని నాగేంద్ర చంపి తానూ ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు ఉన్న 1.42 ఎకరాల పొలంలో చీనీ సాగు చేస్తున్నారు. అదేవిధంగా మరో 15 ఎకరాలు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో కౌలుకు తీసుకున్న పొలం నుంచి ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో పాటు పెట్టుబడి వ్యయం పెరిగి అప్పుల పాలయ్యారు. దాదాపు రూ20 లక్షలు బయటివ్యక్తులనుంచి అప్పులు తీసుకున్నట్లు తెలిసింది. ఏది కలసి రాకపోవడం అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడి పెట్టడంతో చేసేది ఏమీ లేక ఆత్మ హత్య చేసుకోవాలని నాగేంద్ర నిర్ణయించుకున్నట్లుంది. తానుచనిపోతే తనకుటుంబం కూడా వీధిన పడుతుందని కుటుంబంతో సహా ఉరివేసుకుని మృతి చెందాడు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.4.02
జ్యేష్ఠ రా.11.21
వర్జ్యం : తె.4.04-5.45
దు.సా.4.18-5.02
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మిత్రుల పరిచయాలు.

**వృషభం:** పనులన్నీ ఆశావహంగా పూర్తికాగలవు. ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం కలుగుతుంది.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విషయాలు గ్రహిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** వ్యతిరేక వాతావరణంలోను అనుకూల ఫలితాలను సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** స్వంత మనుషులు ఆత్మీయులని భావించిన వారి కోసం మీ పరపతిని ఉపయోగిస్తారు.

**ధనుస్సు:** జీవితసారం ఏమిటి అనే వైరాగ్యధోరణిని కనబరుస్తారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు.

**మకరం:** ప్రత్యర్థుల నుండి గట్టిపోటీని ఎదుర్కొంటారు. అయినా నిలబడతారు.

**కుంభం:** విదేశీయాన ప్రయత్నాలు సానుకూలపడతాయి. ముందుచూపుతో వ్యవహరించగలుగుతారు.

**మీనం :** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## 50రోజుల్లో రూ.55లక్షలు విరాళాలు

### కియోస్క్‌యంత్రం ద్వారా దాతలు అందజేత



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశ విదేశాల నుండి ప్రతిరోజూ దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్న టిటిడి అన్నప్రసాదం విభాగానికి దాతలు భారీగానే విరాళాలిస్తున్నారు. సామాన్యభక్తులు కూడా తమ విరాళాలను 1రూపాయి నుండి లక్షరూపాయల లోపు అందించేందుకు వీలుగా అన్నప్రసాదం భవనంలో కియోస్క్‌యంత్రాలు(సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్‌లైన్ పేమెంట్)ద్వారా 50 రోజుల్లో 55లక్షలు రూపాయులు విరాళాలందాయి. అన్నప్రసాదానికి విరాళాలివ్వాల్సిన భక్తుల కోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో వివిధ బ్యాంకుల కియోస్క్ యంత్రాలను ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ మిషన్లద్వారా అన్నప్రసాదం ట్రస్ట్‌కు 55లక్షలు రూపాయలు విరాళం అందడం ఆనందదాయకం, తిరుమలలోని అన్నప్రసాదం భవనం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల్లో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో 5లక్షలు రూపాయలు విరాళంగా అందినట్లు అదనపు ఇఒ వెంకయ్య చౌదరి తెలిపారు. తాజాగా శనివారం తిరుపతి పేరూరు సమీపంలోని వకుళమాత ఆలయంలోనూ కియోస్క్ ఏర్పాటుచేశారు. రానున్న వారంరోజుల్లో విజయవాడ, చెన్నై, హైదరాబాద్ లోని శ్రీవారి ఆలయాల్లో భక్తులకు కియోస్క్ యంత్రాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్నప్రసాదానికి మాత్రమే విరాళం ఇచ్చే అవకాశం ఉంది. త్వరలో టిటిడి ఆలయాల్లో అన్ని సేవలకు కియోస్క్ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపులు చేసే విధానం టిటిడి అందుబాటులోకి తీసుకురానుంది.

## రేపటి నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. రానున్నజనవరి 23వతేదీ వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా జరిపిస్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పతు అని, మిగిలిన 10రోజులు రాపత్తు అని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూత్రందాది. 24వ రోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## పవన్ మన్యం పర్యటనలో ఫేక్ ఐపిఎస్



**పార్వతీపురం మన్యం, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ మన్యం, సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలానికి వచ్చిన సమయంలో ఆయన వెన్నంటే ఉండి ఐపిఎస్ ఆఫీసర్‌లా ప్రవర్తించాడో వ్యక్తి పర్యటన అనంతరం కింద స్థాయి సిబ్బందితో ఫొటోలకు ఫోజులు ఇచ్చాడు. అధికారులు కూడా అతను నిజమైన ఐపిఎస్ అనుకున్నారు. అయితే ఫొటోలు బయటకు రావడంతో అసలు ఆ ఐపిఎస్ ఎవరు అన్న డౌట్ వచ్చింది. డిపార్ట్‌మెంటు మొత్తం ఆరా తీశారు. దీంతో నకిలీ అని గుర్తించారు. వెంటనే అతను ఎవరో గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. విజయనగరం రూరల్ పోలీసులు నకిలీ ఐపిఎస్ ఆఫీసర్ గరివిడి మండలానికి చెందిన బలివాడ సూర్యప్రకాష్ అనే వ్యక్తిగా గుర్తించారు. ఘటనపై సీరియస్ అయిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. అసలు డిప్యూటీ సీఎం పర్యటనను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకుని భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అది సున్నితమైన ప్రాంతం కావడంతో పోలీసులు అసలు పర్యటన విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోమన్నారు. కానీ పవన్ వెళ్ళాల్సిందేనని పట్టుబడటంతో ఏర్పాట్లు చేశారు. పర్యటన సక్సెస్ అయ్యింది. అయితే అసలు భద్రత ఏం డొల్లగా చేశారన్నది ఇప్పుడు బయటపడింది. ఏ ఉద్దేశ్యంతో అతను పవన్ కల్యాణ్‌తో కలిసి ఐపిఎస్‌గా తిరిగారు బయటకు లాగుతున్నారు. అయితే ఇది చిన్న సెక్యూరిటీ బ్రీచ్ కాదు ఎవరైనా హాని తలపెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇలా చేరి ఉంటే పరిస్థితి ఏమయ్యేదన్న ఆలోచన వస్తేనే పోలీసు వర్గాల్లో ఆందోళన నెలకొంది. ఎందుకు గుర్తించలేకపోయారన్న దానిపైన విచారణ జరుగుతుందన్నారు.



శనివారం పంటలు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

## ఖరీఫ్‌లో ఆశాజనకంగా వరి దిగుబడి

**ఏలూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్‌కు పంటకోత ముగింపు దశలో ఉన్నట్లు జిల్లా అర్థగణాంక అధికారి కుమారి బి.శ్రీదేవి పేర్కొన్నారు. దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు తెలియజేసారు. ఇప్పటివరకు జిల్లాలో సరాసరి దిగుబడి ఎకరానికి 32 నుండి 35 బస్తాల వరకు వచ్చినట్లుగా తెలియజేశారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 318 యూనిట్లలో 1344 ప్రయోగములు నిర్వహించవలసి యుండగా దాదాపు అన్నిచోట్ల పంటకోత ప్రయోగములు పూర్తి అయ్యాయని తెలిపారు. పంటకోత ప్రయోగములు పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర సంచాలకులు, అర్థ గణాంక శాఖ వారి కార్యాల యం నుండి ఉప సంచాలకులు జే.సౌజన్య ముగ్గురు సహాయ సంచాలకులు యు. రమేష్‌బాబు,రామారావు, ఎస్.భీమరాజు, ఇద్దరు ఉపగణాంక అధికార్లు. ఎస్పి శేషుబాబు, జి.వి.వెంకటేశ్వర రావు, ఇద్దరు సహాయగణాంక అధికార్లు శ్రీనివాస ప్రసాద్ ఎ.వి.ఎస్.నాగబాబులతో కలసి రాష్ట్ర కార్యాలయం నుండి పర్యవేక్షణ నిమిత్తం శనివారం ముదినేపల్లి, మండపల్లి, ఏలూరు, పెదపాడు మండలములలో పంటకోత ప్రయోగముల పర్యవేక్షణ చేశారు.పర్యవేక్షణ ప్రయోగముల ద్వారా దిగుబడి ఆశాజనకంగా ఉన్నట్లు ఎకరా నికి సరాసరి దిగుబడి 35బస్తాలు వరకు దిగుబడి నమోదు అయినట్లు రాష్ట్ర అర్థగణాంక శాఖ ఉప సంచాలకులు కె.సౌజన్య తెలిపారు.



శనివారం మీడియతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ నాయకర్

## ఉనికి కోసమే వైఎస్సార్సీ కొత్త నాటకం: నాయకర్

**నరసాపురం,డిసెంబరు,28: ప్రభాతవార్త:** ఉనికిని చాటుకోవడం కోసమే జగన్,వైసిపి నేతలు సరికొత్త నాటకానికి తెరతీశారని ప్రభుత్వ విప్. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం నరసాపురం ప్రభుత్వ విప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామరాజు)తో కలిసి నాయకర్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెంచిన విద్యుత్తు చార్జీలకు ఇప్పుడు ప్రతిపక్ష హోదాలో నిరసన కార్యక్రమాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారో గుర్తు చేసుకోవాలని అన్నారు. ఎన్డీయే కూటమి హయాంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన ఉంటుందని, నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో నియోజవర్గంలో అవసరమైన ప్రాంతాల్లో రహదారులు నిర్మాణం త్వరితగతిన చేపడుతున్నామన్నారు.

సమావేశంలో నాయకులు కొల్లాటి గోపి,జక్కం శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

## ఆ పదిరోజులు టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే దర్శనానికి రావాలి



### జనవరి 15నుండి సుప్రభాతసేవ పునరుద్ధరణ

### జనవరి 9న ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో వైకుంఠ దర్శన టోకెన్లు

### టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినంతో బాటు మరో ఎనిమిదిరోజులు ఆలయంలో తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గోవిందమాల ధరించిన భక్తులు కూడా తిరుపతిలో టోకెన్లు పొంది స్వామివారిని దర్శించుకోవాలని స్పష్టం చేశారు. జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనం సందర్భంగా పదిరోజులు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని, విఐపి బ్రేక్ రద్దుచేశామన్నారు. ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేయడం జరుగుతుందన్నారు. శనివారం ఉదయం 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం ముందు దేశవ్యాప్తంగా ఉన్న భక్తులనుద్దేశించి వైకుంఠద్వార దర్శనాలు, ఏర్పాట్లు, సౌకర్యాలు, టోకెన్లు జారీ, టిటిడి తిరుమలలోని ఆలయ విశేషాలు గురించి ఇఒ శ్యామలరావు వివరించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి పలు అంశాలను వెల్లడించారు. రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజుల పాటు భక్తులకు శ్రీవారి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆ పదిరోజులపాటు సామాన్యభక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తామన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 1.40లక్షలు విడుదల చేశామని, శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు జనవరి 10వతేదీ వైకుంఠ ఏకాదశి 1,500టిక్కెట్లు, మిగిలిన రోజుల్లో రోజుకు 2వేల టిక్కెట్లు,గదులు కోటాను భక్తులు అందుకున్నారన్నారు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఆ పదిరోజులు మహాలఘు దర్శనం ఉంటుందన్నారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్‌ద్వారా దర్శనానికి అనుమతిస్తామన్నారు. సామాన్యభక్తుల సౌకర్యార్థం జనవరి 8వతేదీ నుండి 11వతేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు, మిగిలిన రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో జనవరి 9నుండి టైమ్‌స్లాట్ టోకెన్లు మంజూరుచేస్తామన్నారు. జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 15వతేదీ నుండి ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ పునరుద్ధరణ జరుగుతుందన్నారు. ఈనెల 30వతేదీ సోమవారం నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతుందన్నారు. 2025 సంవత్సరం టిటిడి క్యాలండర్లు, డైరీలు తిరుమల,తిరుపతితో బాటు చెన్నై,హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లోని శ్రీవారి ఆలయాలు, ముంబై, న్యూఢిల్లీ, వేలూరులోని సమాచార కేంద్రాల్లో అందు బాటులో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌ద్వారా వీటిని బుక్ చేసుకుని పొందే సౌకర్యాన్ని కల్పించా మన్నారు. జనవరి 13వతేదీ నుండి అలహా బాద్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద శ్రీవారి నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేసి, భక్తులకు స్వామివారి దర్శనం, కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహి స్తామని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఉత్తరాది భక్తులు స్వామివారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారిని దర్శించుకునే అవకాశం టిటిడి కల్పిస్తున్న దన్నారు. జనవరి 18,26,ఫిబ్రవరి3,12తేదీల్లో శ్రీవారి కల్యాణాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంది!

### ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే సమస్య

### 'డయల్ యువర్ ఇఒ' కు భక్తులు



**తిరుమల,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కోరినరోజు, ప్రశాంత దర్శనం చేసుకునేలా ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లు లభిస్తున్నాయి కానీ వసతి లభించడంలేదని,లడ్డూప్రసాదం తడిగా ముద్దగా ఉంటోందని హైదరాబాద్‌కు చెందిన మురళి ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళంనుండి కిరణ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి టిక్కెట్లు బుకింగ్‌లో పేమెంట్ గేట్‌వే వద్ద సమస్య వస్తోందని, వర్చువల్ టైమ్‌లో తేడాలున్నాయని తెలిపారు. ఈ ప్రశ్నలకు టిటిడి ఇఒ శ్యామలరావు సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో నాలుగైదు లక్షలమంది బుకింగ్‌కు ప్రయత్నించడం వల్ల ఎస్ఇడి టిక్కెట్లు కొద్దినిమిషాల్లోనే అయిపోతాయి. ఇక దేవుని లడ్డూప్రసాదం దిట్టం ప్రకారమే తయారుచేస్తున్నామని, ఒకసారి పరిశీలిస్తామన్నారు. టిక్కెట్లు బుకింగ్ పేమెంట్ సమస్యపై సంబంధిత అదికారులు మాట్లాడి పరిశీలిస్తారని తెలిపారు. శనివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ 'కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి భక్తులు ఫోన్‌ద్వారా తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులు, అభిప్రాయాలను టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నిటిపై ఇఒ శ్యామలరావు టిటిడిలోని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్,సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలిసి సమాధానమిచ్చారు. తిరుమలలో వయోవృద్దులకు పాతపద్ధతిలోనే ఆధార్‌కార్డుతో శ్రీవారి దర్శనం కల్పించాలని విశాఖపట్నంనుండి సత్యానందరెడ్డి,శ్రీకాళహస్తినుండి లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆన్‌లైన్‌లోనే వయోవృద్దులు, దివ్యాంగులు శ్రీవారి దర్శనం టోకెన్లు పొందాలని, ఆఫ్‌లైన్‌లో అనుమతించడం వీలుకాదన్నారు. ఎస్వీబిసిలో భాగవతం నిలిపివేశారని, పునరుద్ధరించాలని బల్లారి నుండి రఘు, కాకినాడ నుండి కృష్ణమూర్తి, వనస్థలిపురం నుండి సాయికుమార్, హైదరాబాద్‌నుండి నరసింహారావు మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ప్రసారం చేసిన ఈ భాగవతం నిలిపివేయడం సరికాదన్నారు. ఇందుకు ఇఒ స్పందించి పరిశీలించి తగిన విధంగా ప్రసారం చేస్తామన్నారు. హైదరబాద్‌నుండి ప్రకాశ్‌రావు,చిత్తూరునుండి రాజశేఖర్ మాట్లాడుతూదేవదేవుని దర్శనం కోసం తిరుమల ఆలయంలోనికి వచ్చినపుడు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది దురుసుగా ప్రవర్తించారని, సన్నిధిలో శ్రీవారి సేవకులు, మహిళ సిబ్బందిని నియమించాలని సూచించారు. దీనిపై ఇఒ శ్యామలరావు స్పందనగా భక్తులతో దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, మహిళ ఉద్యోగులను నియమిస్తామని తెలిపారు. వరంగల్‌నుండి సుమన్, రాజంపేటనుండి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ అంగప్రదక్షణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో జారీచేయాలని, ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు చాలావరకు రావడం లేదని తెలిపారు. ఇఒ సమాధానంగా ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేయడం కుదరదని తేల్చేశారు. శ్రీరంగంనుండి దేవకి మాట్లాడుతూ 90రోజుల ముందుగా తిరుమలేశుని దర్శన టిక్కెట్లు విడుదల చేసి, టిక్కెట్లు పొందిన భక్తులు ఆ రోజు రాలేకుంటే ఆ టిక్కెట్లపై అదే నెలలో మరోరోజు స్వామివారిని దర్శించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ శ్యామలరావు సమాధానంగా స్వామివారి దర్శనానికి సంబంధించి అన్ని రోజులు అన్ని స్లాట్‌లు బుక్‌అయిపోతాయని, దీనికారణంగా మరో అదకాశం వీలుకాదని తెలిపారు. కాగా గత నవంబర్‌నెలలో 20.35లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా కానుకల రూపంలో హుండీ ఆదాయం 111.30కోట్లు రూపాయలు చేకూరింది. 97.01లక్షల లడ్డూలు విక్రయించారు. 7.31లక్షలమంది భక్తులు మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించారు.

## దేశ ఆర్థికతకు వెన్నుదన్ను ఎస్‌బిఐ

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



శనివారం తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చల్లా శ్రీనివాసులు శెట్టి

**తిరుపతి,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు వినియోగదారులకు సేవలందించడమే కాదని, భారతదేశ ఆర్థిక చరిత్రకు వెన్నుదన్నుగా నిలిచిన సంస్థఅని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగబ్యాంకుగానే ఎస్‌బిఐ కేవలం బ్యాంకు మాత్రమే కాదని, వినియోగదారుల శ్రేయస్సే ధ్యేయంగా సేవలందించడం జరుగుతోందన్నారు. నూతన ప్రాజెక్టు చేపట్టడంవల్ల తిరుపతి జిల్లా ప్రాంత ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ప్రాజెక్టు ప్రాముఖ్యత, ఎస్‌బిఐ తన పరిధిని విస్తరించడం, వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తారన్నారు. ఈ సేవలే వినియోగదారుల నుండి మన్ననలు, ప్రాజెక్టు విస్తరణకు ఉపయోగకరంగా ఉందన్నారు. ఎస్‌బిఐ నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత శనివారం ఉదయం తొలిసారిగా తిరుపతికి వచ్చిన చల్లా శ్రీనివాసులుశెట్టి తిరుపతి కరకంబాడిలో నూతన పరిపాలన భవనం నిర్మాణానికి భూమిపూజ చేపట్టారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా సకాలంలో పూర్తిచేయడానికి ,ఉద్యోగుల శ్రేయస్సుకోసం ఈ భవనం నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి 37.1లక్షల రూపాయలు విలువైన వైద్య పరికరాలను, స్వికార్‌కి 1.16కోట్ల రూపాయలు విలువైన వైద్యపరికరాలను సిఎస్ఆర్ కార్యకలాపాల క్రింద అందించడం జరిగిందని ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్‌పటేల్,జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.లేఖా మీనన్, తిరుపతి ప్రాంతీయ కార్యాలయం,జోనల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు భేష్: సిఎం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వ హించుకోవడం తెలుగువారందరికీ గర్వకారణం. మాతృభాషను భవిష్యత్ తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తోన్న ఈ మహాసభలు జరిగే ప్రాంగణానికి, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం ఆ మహానుభావుడు తెలుగు జాతికోసం చేసిన అద్వితీయ త్యాగాన్ని ప్రతి ఒక్కరికీ గుర్తు చేస్తోంది. అలాగే ప్రధాన వేదికకు తెలుగు భాషాభివృద్ధి కోసం గణనీయ కృషి చేసిన రామోజీరావు పేరు పెట్టడం కూడా అభినందనీయం.ఈ మహాసభలకు విచ్చేసిన అతిథులకు, పాల్గొంటున్న తెలుగు భాషాభిమానులకు అందరికీ ధన్యవాదాలు. ఈ మహా సభలు విజయవంతం అవ్వాలని కోరుకుంటూ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్ళాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-01-25) అమలాపురం-మెయిన్ రోడ్; PGC2SGL9565135, 9581389, 9727984, 9728752, 9789871, 9789692, 9799232. అనంతపురం - సుభాష్ రోడ్; PGA7SGL9663084, 9714358, 9784609, 9833140. చిరాల - సంత బజార్; PEJ9SGL9574177, 9675434, 9753686, 9805700. ఏలూరు - వసంత మహల్ వీధి; PEG8SGL9654245. గుడివాడ - బిజిఎల్; P563SGL6282590. గూడూరు; P5N7SGL8708895. గుంతకల్ - వెజిటబుల్ మార్కెట్; PBV9SGL9652539. గుంటూరు - అరుండేల్‌పేట; PEK1SGL8930548. జంగారెడ్డిగూడెం - ఏలూరు మెయిన్ రోడ్; PGH1SGL9630223. కాకినాడ - జగన్నాథపురం; PBW1SGL9532534, 9574895, 9589609, 9828480. కాశీబుగ్గ - కెటి రోడ్; PEG5SGL9600276, 9693871, 9810499. రాజమండ్రి - దేవి చౌక్; PBW3SGL9754704, 9828799. శ్రీకాకుళం - రామలక్ష్మణ్ జంక్షన్; PBW5SGL9536685, 9798169, 9805097. తణుకు - వేల్పూరు రోడ్; P6I4SGL9537800, 9538457, 9538199, 9567964, 9568628, 9699825, 9699382, 9692234. విజయనగరం - ఫోర్ట్ ఏ జి రోడ్; PBX1SGL8969523, 8973007, 9190353, 9203771, 9215900, 9499991, 9524210, 9532929, 9533098, 9551700, 9589981, 9589412, 9624034, 9623987, 9699891. (16-01-25) అనకాపల్లె - భార్గవి ప్లాజా; PBV8SGL9552748, 9630764, 9649031, 9795975, 9827575. గుంటూరు-కొత్తపేట; P73FSGL9656275. హిందూపురం-ధన లక్ష్మీ రోడ్; PEG4SGL9577403, 9797827. కర్నూల్ - గాంధీ నగర్; PBW2SGL9534560, 9534767. మదనపల్లె - ఎన్‌టిఆర్ సర్కిల్; PEG6SGL9553316, 9581702, 9834674. మర్కాపురం; PW03SGL7268576, 7966954, 8225849, 8225183, 9507524. నంద్యాల-శ్రీనివాస్ నగర్; PE01SGL9535432. నరసరావుపేట-అరుండేల్‌పేట; PE02SGL9246837, 9302460, 9416347, 9569695, 9590377, 9591795, 9598671, 9615943, 9629599, 9643249, 9657700, 9666090, 9694701, 9737391, 9736256, 9736436, 9737238, 9737023, 9806467. తుని - సినిమా రోడ్; PBW9SGL9495575, 9521226, 9524155, 9552871, 9730641, 9756890. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL9531873, 9742880, 9776747, 9776664, 9777954, 9785488. వైజాగ్ - న్యూ గాజువాక; PI53SGL9526552, 9758496. వైజాగ్ - ఓల్డ్ గాజువాక; PB47SGL9554385, 9695229, 9694787, 9695120, 9743879, 9743687, 9740764, 9743511, 9793611. (17-01-25): నెల్లూరు-కనకమహల్ సెంటర్; P19ISGL9616538. నెల్లూరు-నవాబుపేట; PXB4SGL9319737, 9616604, 9819951, 9817058, 9819649, 9828521. ఒంగోలు అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7791828, 9614608, 9633864, 9791960. పిలేరు-కడప రోడ్; PEG3SGL9778059. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PGC5SGL9757512. రాయచోటి - బంగ్లా రోడ్; PBW4SGL9588709, 9722065, 9727503, 9756740, 9778477, 9775690, 9827258. శ్రీకాళహస్తి - మెయిన్ రోడ్; PGC6SGL9725534, 9816664. సూళ్ళూరుపేట - పాండు రంగ వీధి; PBW7SGL9599732, 9643656, 9641281, 9647875, 9783012, 9783884, 9818617. తాడిపత్రి - యల్లనూరు రోడ్; PBW8SGL9520760, 9700882, 9751864, 9764683. తెనాలి-గాంధీ చౌక్; PEK2SGL9567267, 9794696, 9818848, 9819408. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL8722970, 8965783, 9525590. వైజాగ్ - బిజిఎల్; P408SGL9521451, 9614980, 9652752, 9696267, 9711047, 9767633, 9767572, 9777232, 9793068. వైజాగ్-హెచ్‌బి కాలనీ; PI58SGL9549854. వైజాగ్-పెదవాల్తేరు; PI56SGL9588036, 9675234, 9695929, 9726132, 9784944, 9792873. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL9576488, 9646910, 9651549, 9787344. (20-01-25) శృంగవరపు - కోట; PBW6SGL9576993, 9698685, 9707442. తిరుపతి-ఆర్‌సి రోడ్; PNB2SGL8149793, 8846316, 9059677, 9119534, 9551770, 9581253. విజయవాడ-అజీత్‌సింగ్ నగర్; PLB9SGL9522032, 9635472. విజయవాడ - భవానీపురం; PMB1SGL9751540, 9766056, 9830035. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL9756638. విజయవాడ - ఏలూరు రోడ్; PMB2SGL9668102, 9711818, 9722226. విజయవాడ-గురునానక్ కాలనీ; PGH4SGL9619476. విజయవాడ-ఇబ్రహింపట్నం; PMB6SGL9605353, 9752047, 9816492. విజయవాడ - సత్యనారయణపురం; PMB4SGL9727555. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL9692942, 9805316. వైజాగ్ - దాబాగార్డెన్స్; PI55SGL9778713, 9778580, 9778916, 9784966, 9785237, 9785472. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL9553660, 9651412, 9694694, 9776159, 9821478. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL9523379, 9641556, 9654601, 9807668. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL9547542, 9590955, 9630678, 9833641. వైజాగ్ - మధురవాడ; PI93SGL9692230. వైజాగ్ - పెందుర్తి; PI92SGL9520054, 9547546, 9616559, 9679157, 9730428, 9751652, 9785099, 9809233.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రస్తుతం శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోయి తెలుగు రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. దీంతో ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు వంటి వాటి వాడకం తగ్గి, తద్వారా విద్యుత్ వినియోగం తగ్గడం సర్వసాధారణం. అయితే ఈ శీతాకాలంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం పెరగడం విశేషం. ఇలా చలికాలంలోనే కరెంటు వాడకం పెరుగుతుండగా, ఇక వేసవికాలం వస్తే ఈ వినియోగం ఇంకెలా ఉంటుందనే దానిపై విద్యుత్ పంపిణీ సంస్థలు తారెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం, వివిధ రాష్ట్రాల విద్యుత్ శాఖలు అప్రమత్తం అవుతున్నాయి. ముందస్తు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. ఒక్క ఏడాదితోనే కాకుండా భవిష్యత్‌లో మరిన్ని సంవత్సరాలకు పెరిగే కరెంటు వాడకాన్ని దృష్టిలో ఉంచుకునిఅందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నిపెంచుకునేందుకు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనున్న దృష్ట్యాదేశంలోని థర్మల్‌విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాలు పూర్తి సామర్థ్యంలో పనిచేయాలని కేంద్రవిద్యుత్ మంత్రిత్వశాఖ అన్ని యూనిట్లను ఆదేశించింది. కరెంట్ కొరత లేకుండా ఈ ఏడాది అక్టోబరు 15వరకూ విద్యుత్‌ఉత్పత్తిని పూర్తిగా చేయాలని స్పష్టంచేసింది. దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూవస్తోంది. దేశవ్యాప్తంగా మొత్తం స్థాపితవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం416గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లోసైతం ఇప్పటివరకూ గరిష్ట డిమాండ్ 221గిగావాట్లు మాత్రమేకావడం విశేషం. తెలంగాణలో ఈనెల24వ తేదీన 13976మెగావాట్లు,గతనెల ఇదేరోజున11880మెగావాట్లు, ఈనెల 25వ తేదీన 12981మెగావాట్లుమేర రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12165మెగావాట్లు చొప్పున డిమాండ్ చోటుచేసుకుంది.ఈనెల 26న 13109 మెగావాట్లు,246.442 మిలియన్ యూనిట్లకు వినియోగం పెరిగింది.

# రాష్ట్రాలకు 'కరెంటు' టెర్రర్

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం, డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో 6వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ.), గుజరాత్ (12,948), తమిళనాడు (11,929), ఉత్తర్‌ప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి 5 స్థానాల్లో ఉన్నాయి. ఏపీలో 7,358 మి.యూ. విద్యుత్ వినియోగించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్, ఒడిశా, పశ్చిమబెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం ముందు స్థానంలో ఉంది. 2023 మే 1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మి.యూ. ఉంటే 2024లో అదే రోజున (మే 1న) అది 222.58 మిలియన్ యూనిట్ల వినియోగం పెరిగింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో గతమార్చిలో 10,538మి.యూ. అవసరం ఏర్పడగా అంతకన్నా 31మి.యూ. తక్కువగా సరఫరా జరిగింది. అలాగే ఝార్ఖండ్‌లో 25తమిళనాడు ఒక మిలియన్‌యూనిట్, దేశమంతా కలిపి చూస్తే 75 మి.యూ. తక్కువగా సరఫరా చేసినట్లు వివరించింది. తెలంగాణలో మాత్రం 9,009 మి.యూ.లు అవసరమైతే వంద శాతం సరఫరా అయింది. ఈ నేపథ్యంలో దేశంలో మొత్తం17.50లక్షల బిలియన్ యూనిట్ల కరెంటును ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని పెట్టుకోగా 17.38 లక్షల బి.యూ. ఉత్పత్తి జరిగింది. దేశంలో 2022-23 నాటికి వార్షిక తలసరి వినియోగం 1,331 యూనిట్లుగా ఉంది. విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి వచ్చే 8ఏళ్లకు దేశంలోని విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లతో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 2032 వరకూ ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, జర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. జాతీయ విద్యుత్ ప్రకణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగా



వాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల(9,732 మెగావాట్ల)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా. వీటన్నింటికీ గాను రూ.33,60,594 కోట్ల నిధులు అవసరం అవుతాయి. మరోపక్క దేశంలోదాదాపు 27గిగావాట్ల థర్మల్ పవర్‌ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదకశక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియాశీల నిర్మాణ దశలోఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030నాటికి 100 గిగావాట్లకు పెరగనుంది. ఇక తెలంగాణ వేసవిలో ఏప్రిల్ నుండి జూన్ వరకూ 260 గిగావాట్ల విద్యుత్‌కు పీక్ డిమాండ్ ఏర్పడే వీలుందని అంచనా వేసింది.గత ఏడాది సెప్టెంబరులో పీక్ డిమాండ్ 243 గిగావాట్లుగా రికార్డయింది. ఒకవైపు వ్యవసాయం కోసం, మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్‌ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోయింది. గత ఏడాదిమే నెలలో 15,497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడినట్లు చెబుతున్నారు. ఇది రాబోయే నెలలో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి నెలలో సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అంటే సుమారు 22.7 శాతం విద్యుత్ అత్యధికంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఏటా 8 నుంచి 10 శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది.ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి, శీతలగాలులు వీస్తున్నా అందుకు తగినట్లుగా విద్యుత్ వినియోగం తగ్గాల్సింది పోయి పెరుగుతుండటం విద్యుత్ శాఖ అధికారుల్లో కలవరానికి గురిచేస్తోంది. ఈ నెల 20వ తేదీన 14009 మెగావాట్ల కరెంట్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12126 మెగావాట్లు డిమాండ్ నమోదైంది. కాగా రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద దాదాపు 50 లక్షల గృహాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో కరెంటు వినియోగం ఇప్పటికే దాదాపు 10శాతం పెరుగుదల నమోదైంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా రోజువారి కరెంటు వినియోగం పెరగడంతో రాష్ట్ర విద్యుత్‌పంపిణీ సంస్థలు కొనుగోళ్లను పెంచాయి. ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం 100మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అందుకోసం ప్రతిరోజూ పవర్ ఎక్చేంజ్‌లో సుమారు 60మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని అంచనా. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశంఉన్నట్లు అధికారులు లెక్కలు వేస్తున్నారు. తెలంగాణలో విద్యుత్ డిమాండు గణనీయంగా పెరగడానికి పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ పరిశ్రమలు,గృహ, వాణిజ్యంతో పాటు,వ్యవసాయానికి కరెంటు వినియోగం బాగాపెరుగుతోంది.రాష్ట్రంలో 29లక్షలకు పైగా ఉన్న వ్యవసాయబోర్లకు ఏటాఆగస్టు, సెప్టెంబరులో తిరిగి ఫిబ్రవరి, మార్చిలో అత్యధికంగా కరెంటువినియోగం ఉంటోంది. వర్షాకాలమైనా సరేఆగస్టులో పంటలసాగుకు వినియోగం పెరగడంతో జాతీయ ఇంధన ఎక్స్ఛేంజీలో రూ.1,000కోట్లు వెచ్చించి అదనపు కరెంటును డిస్కంలు కొనుగోలు చేశాయి. తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు రూ.15,231కోట్ల వ్యయంతోపనులు చేపట్టాలని విద్యుత్‌సంస్థలు తాజాగా నిర్ణయించాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ,విస్తరణ పనులకు ప్రణాళికలు సిద్ధంచేశాయి.రాష్ట్రంలో రోజువారీ విద్యుత్‌డిమాండ్ ఈఏడాది మార్చి 8న 15,623 మెగావాట్లుగా నమోదైన నేపథ్యంలో. వచ్చే వేసవి (2025) మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇది 16,877 మెగావాట్లకు, 2030 నాటికి ఇది 22,488 మెగావాట్లకు చేరుతుందని రాష్ట్రవిద్యుత్ సంస్థ టాన్స్‌కోఅంచనా వేసింది. దీనికి అనుగుణంగా నిరంతరసరఫరా చేయాలంటే పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరంఉందనేది గుర్తించాయి. నిరంతర కరెంటు సరఫరాకు ఆటంకంకలగకుండా 2030 నాటికి పెరిగే అదనపుడిమాండుకు అనుగుణంగారూ.10,640 కోట్లతో 400కేవీ, 220కేవీ,132కేవీ సామర్థం ఉన్న 70భారీ సబ్‌స్టేషన్లను ట్రాన్స్‌కో నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇవేకాకుండా మరో 132సబ్‌స్టేషన్లలో రూ.2,743కోట్లతో 193పవర్‌ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంపెంచాలని నిర్ణయించారు. ●

ఢిల్లీ

# పొత్తులు..కత్తులు!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల షెడ్యూలు ఇంకా విడుదల కాకపోయినా, దేశ రాజధానిలో ఎన్నికల వేడి మాత్రం గరిష్ట స్థాయికి చేరుకుంటోంది. ఇండియా కూటమిలోనే ఉన్న రెండు పార్టీలు కాంగ్రెస్, ఆప్ ఒకదానిపై మరొకటి కత్తులు దూయడమే దానికి కారణం. కూటమి ఆవిర్భవించినప్పటి నుంచి ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య లేకపోయినా, ఇటీవల విభేదాలు మరింత అధికం కావడంతో తరుచుగా రోడ్డునపడుతున్నాయి. కూటమి నుంచి ఒకరినొకరు బహిష్కరించుకోనడానికి కూడా పోటీలు పడుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయనేది ఖారరవడంతో ఆప్‌ముందుగానే తన అభ్యర్థుల జాబితాను మూడుదఫాలుగా విడుదల చేసింది. కాంగ్రెస్‌తో తాముపొత్తుపెట్టుకొనే ప్రసక్తి లేదని అంటూ మొత్తం 70 సీట్లకు తమ అభ్యర్థులను పార్టీఅధినేత కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు కూడా. ఏఏ నియోజక వర్గాలలో ఎవరెవరు బరిలోకి దిగుతున్నారో తెలియడంతో కాంగ్రెస్‌కూడా వారికి దీటుగా తన అభ్యర్థులను ఒక్కొక్కరిగా ప్రకటిస్తూవస్తోంది. అదే ఇప్పుడు బాగా వివాదాస్పదమవుతోంది. ఆప్‌లో మళ్లీటిక్కెట్లు దొరకని అభ్యర్థులు స్వతంత్రంగానో, కాంగ్రెస్ తరపునోబరిలోకి దిగుతూండడంతో నిన్నటిదాకా మిత్రులుగా ఉన్నవారే ఇప్పుడు శత్రువులుగా కత్తులు దూస్తున్నారు. కొందరు సీనియర్ నేతలను కాంగ్రెస్ బరిలోకి దించుతూ ఆప్‌సీనియర్ నేతలపై గురిపెడుతోంది. అయితే కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నేతలకు గెలిచే అవకాశాలు ఎంత ఉన్నాయన్నది ఒక సందేహమైతే, అట్టడుగు స్థాయికి చేరిన కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగలదా?అన్నది మరోసందేహం. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఢిల్లీ తర్వాత బిజెపికి, ఆ తర్వాత ఆప్‌కి కంచుకోటగా మారి పోయింది. అయితే ఆప్ 'కంచు' కూడా కరిగి పోతోందనీ, మళ్లీ బిజెపికి పెరుగుతోందనీ కొం దరు అంటున్నారు. తిరిగి ఎలాగైనా ఢిల్లీ పీఠం చేజిక్కించుకోవాలన్నది కాంగ్రెస్, బిజెపిల ఆరాట మైతే, ఉన్నపీఠాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని ఆప్ పోరాటం సాగిస్తోంది.అందరికంటె ముం దుగా అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తే వారందరు జారిపోకుండా ఉంటారనేది అసలు కారణమైనా, తాము ఎంతో ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకొనడానికివారికి ఉపయోగిస్తోంది. అయితే కాంగ్రెస్ మాత్రం ఆచితూచి వ్యవహరిస్తూ ఆప్ అభ్యర్థులను ఎదుర్కొనగలవారిని ఎంపిక చేసుకుంటోంది. ఈ దశలో గత గురువారం (26,డిసెంబరు)ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి, ఎంపి సంజయ్‌సింగ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమినుంచికాంగ్రెస్‌ను బహిష్కరించాలంటూ పిలుపునిచ్చారు. వెంటనే కాంగ్రెస్ కూడా ఆప్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇలాఒకరిపైఒకరు బహిరంగంగానే కత్తులు దూయడంతో కూటమి భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడిందనే అనిపిస్తుంది. అవసరమైతే కూటమి సారథ్యం వహించడానికి తాము వెనుకాడబోమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రైన టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకూడా ఇప్పటికే ముందుకు వచ్చారు. ఇప్పుడు ఆప్ కాంగ్రెస్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్‌చేస్తోంది. ఆర్‌జెడి కూడాకాంగ్రెస్‌కు దూరమవుతోంది.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసి ఎంతవరకు నిలదొక్కుకోగలదన్నది కూడా సందేహమే. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీకి 40రోజులపాటు మద్దతు ఇవ్వడం వల్లనే ఢిల్లీలో కాంగ్రెస్‌పార్టీ బలహీనపడిందనీ, అదే తాము చేసిన పెద్దపొరబాటనీ ఎఐసిసికోశాధికారి అయిన అజయ్‌మాకెన్ ఇటీవల చేసిన ఒప్రకటన ఆప్ ఆగ్రహ జ్వాలల్లో ఆజ్యం పోసింది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుపెట్టుకోవడం కూడా తాముచేసిన మరో పొరబాటని మాకెన్ వ్యాఖ్యానించారు.ఇలా కొన్నిసార్లు పొత్తులు, కొన్నిసార్లు కత్తులు కాంగ్రెస్, ఆప్ కొనసాగించడంతో చూసేవారికి అదో చోద్యంలా తయారైంది. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న గోల్‌మార్కెట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ షీలాదీక్షిత్ కుమారుడైన సందీప్ దీక్షిత్‌ను నిలబెట్టడంతో అదికూడా వివాదాస్పదమవుతోంది. బిజెపి,కాంగ్రెస్ తమ అభ్యర్థులఎంపికలో ఒకరినొకరు సంప్రదించుకొంటున్నాయనీ, ఆప్‌ను ఓడించడానికి ఉమ్మడి వ్యూహం రూపొందిస్తున్నాయనీ పరిశీలకుల అంటున్నారు. ఆరునెలలక్రితం సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవడంవల్ల ఆప్‌కు ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. రాజధానిలోని ఏడులోక్ సభస్థానాలను 55శాతం ఓట్లతో బిజెపి ఎగరేసుకుపోయింది. అప్పట్లో బిజెపికికాంగ్రెస్ సహకరించిందనే ప్రచారంకూడా జరిగింది.అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందనీ,చాలా బలహీనంగా ఉన్న అభ్యర్థులనే బిజెపి ఎంపికచేస్తోందనీ ఆప్ ఆరోపిస్తోంది. గోల్ మార్కెట్‌లో ఆప్ నుంచి కేజ్రీవాల్, కాంగ్రెస్ నుంచి సందీప్‌దీక్షిత్ పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి మాత్రం రాజకీయాలతో అంతగా సంబంధంలేని ఒకరు పోటీచేస్తున్నారు. అంటే కాంగ్రెస్ గెలుపుకోసం బిజెపిత్యాగానికి సిద్ధమవుతోందన్నమాట. అయితే ఈ ఫార్ములా అన్నివేళలా అంతగా ఉపయోగించకపోవచ్చు. కేజ్రీవాల్ లిక్కర్ కేసు నుంచి బయటపడకపోవడంతో ఈసారి అది ఆయనకు ఎక్కువమైనస్ అవుతుందనీ, ఆకారణంగా తమ గెలుపు తేలికవుతుందనీ కాంగ్రెస్ భావిస్తోంది. కానీ గత రెండు ఎన్నికలలో 90శాతం సీట్లను సాధించి చాలా బలమైన స్థానంలో ఉన్న ఆప్‌ను కాంగ్రెస్‌ఒంటరిగా ఢీ కొనడం సాహసమే అనిపి స్తుంది. 2015, 20లో జరిగిన ఎన్నికల్లో ఒక్కసీటునైనా సాధించలేకపోయిన కాంగ్రెస్‌ఓట్లశాతం కూడా 4.26కు క్షీణించింది. ఆప్‌కు ఈసారిఓట్ల శాతం తగ్గే అవకాశం ఉన్నా,దానిని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం కూడా కష్టమేనని చెప్పవచ్చు. గత 15 సంవత్సరాలుగా తిరిగి కోలుకోలేని దెబ్బలను కాంగ్రెస్ తినడంతో దాదాపు అన్ని నియోజకవర్గాలలోనూ చాలా బలహీనపడినట్లే కనిపిస్తోంది. ఆప్ దూకుడుకు కాంగ్రెస్ కళ్లెం వేయడం ఇప్పట్లో సాధ్యం కాదనే పరిశీలకులు అంటున్నారు. ●



కేజ్రీవాల్

జర్మనీ

# చట్టసభ రద్దుకు దారితీసిన సంక్షోభం

**గన్ని మోహన్**

ప్రపంచంలో దాదాపు 50కి పైగా దేశాల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా యూరోప్‌లోని కీలక దేశంగా భాసిల్లుతున్న జర్మనీ అంతర్గత సంక్షోభంలో చిక్కుకుంది. అక్కడి ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌ను అవిశ్వాసంతో దించివేయడంతో దేశ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్‌మీయర్ ఈ వారాంతంలో జర్మనీ దిగువసభను రద్దుచేసి పార్లమెంటు ఎన్నికలకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ ఎన్నికలు నిర్వహించేందుకు స్టీన్‌మీయర్ సిద్ధం అయ్యారు. దేశంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావాలని అందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు వెళ్లడం ఒక్కటే మార్గమని అధ్యక్షుడు భావించారు. ఇప్పటివరకూ ఛాన్సలర్‌గా ఉన్న ఒలాఫ్ షోల్జ్ అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో నెగ్గుకు రాలేకపోవడంతో ఆయన పదవీచ్యుతి తప్పలేదు. తన ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక మంత్రి క్రిస్టినా లిండర్‌ను మార్చివేసి ఆమె స్థానంలో జార్గ్ కుకీస్‌ను ఆర్థిక మంత్రిగా ప్రకటించడం విపక్షాలకు సైతం సుతరాము ఇష్టం లేదు. దీనికితోడు మూడుపార్టీల సంకీర్ణంలో ప్రధాన పార్టీకి సైతం చెప్పకుండా ఆర్థిక మంత్రిని మార్చడంపై సంకీర్ణ మిత్రుల్లో ఒకరు మద్దతును ఉపసంహరించుకున్నారు. ఫలితంగా అవిశ్వాస తీర్మానంపై విపక్షం సులువుగానే విజయం సాధించింది. అప్పటినుంచే జర్మనీలో అంతర్గత సంక్షోభం కొనసాగుతూ ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటయినా మెజార్టీపై రాజకీయ పార్టీల మధ్య సఖ్యతకానీ లేదా అవగాహన ఒప్పందం కానీ లేకపోవడంతో పార్లమెంటును రద్దుచేసి తాజా ఎన్నికలకు వెళ్లడమే మంచిదని అధ్యక్షుడు భావించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి తన ప్రసంగంలో దేశానికి మంచి జరగాలంటే కొత్త ఎన్నికలే సరైన మార్గమని భావించి పార్లమెంటును రద్దుచేసి ఫిబ్రవరి 23నే ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ప్రకటించారు. ఛాన్సలర్‌గా ఏంజెల్లా మర్కెల్ దిగిపోయిన తర్వాత నుంచి జర్మనీలో అంతర్గతసంక్షోభం చుట్టుముడుతూనే ఉంది. రెండో ప్రపంచ యుద్ధం కాలం నుంచి కూడా జర్మనీ రాజ్యాంగం పార్లమెంటు అంటే జర్మనీ భాషలో బుందె స్టాగ్‌ను రద్దు చేసేందుకు అనుమతించదు. అయి తే అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో తనకు ఉన్న విచక్షణాధికారాలతో రద్దు చేసే వెసులుబాటు ఉంది. ఇందుకోసం కనీసం 21 రోజుల వ్యవధి ఉంటుంది. ఒకసారి పార్లమెంటు రద్దయితే 60రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పుడు జర్మనీ అధ్యక్షుడు ఈ దిశగానే ఎన్నికల నిర్వహణకు మొగ్గుచూపించారు. రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత జర్మనీలో పార్లమెంటును రద్దు చేయడం ఇది నాలుగోసారి. 1972లో అప్పటి ఛాన్సలర్ విల్లీ బ్రాండిట్ హయాంలో ఒకసారి, 1982లో హెల్మట్ కొల్, 2005లో గెర్హార్డ్ ష్రోడర్ హయాంలో నాలుగోసారి పార్లమెంటును రద్దు చేసారు. అయితే అప్పటి ఛాన్సలర్ ష్రోడర్ విశ్వాస పరీక్షను నిర్వహించి ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు వ్యూహం వేస్తే ఆనాడు మధ్యేవాద నాయకురాలు ఎంజెల్లా మర్కెల్ ఈ విశ్వాసపరీక్షను సవాల్ చేసింది. అయినా కూడా ష్రోడర్ స్వల్ప మెజార్టీతో కనిపించినా మర్కెల్ నెగ్గుకొచ్చారు. ఆతర్వాత ఆమె స్థానంలో ఒలాఫ్ షోల్జ్ వచ్చారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకం అని స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ముఖ్యమని ప్రజల తీర్పుతోనే సుస్థిర ఏకపార్టీ ఆధిక్యం ఉన్న ప్రభుత్వం ఏర్పాటు కావాలని జర్మనీకి అలాంటి ప్రభుత్వమే ఇప్పుడు అత్యవసరమని స్టీన్‌మియర్ చెపుతున్నారు. రోమన్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలను పరిగణనలోనికి తీసుకుని ఇలాంటి ఎన్నికలు జర్మనీలో ఉండకూడదన్న లక్ష్యంతోనే ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. సోషల్ డెమొక్రాట్‌అయిన ఒలాఫ్‌షోల్జ్ ప్రస్తుతం కేర్‌టేకర్ ప్రభుత్వం అధిపతిగా ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆయనే కొనసాగుతారు. కన్సర్వేటివ్ పార్టీనేత ఫ్రెడ్రిక్ మెర్జ్ తనవంతు వ్యూహాలతో ముందుకు వచ్చినా అధ్యక్షుడి ప్రకటనతో డీలాపడిపోయారు. తరచూ షోల్జ్‌పై విమర్శలతో ధ్వజమెత్తే నాయకుడు ఫ్రెడ్రిక్ అనవసర పన్నులు విధించారని, కఠిన ఆంక్షలు అమలు చేసారన్న విమర్శలతో షోల్జ్‌ను తికమకపెట్టిన ఫ్రెడ్రిక్ ఎన్నికలు లేకుండా అధికారాన్ని మాత్రం హస్తగతం చేసుకోలేకపోయారు. ప్రస్తుతం జర్మనీ పార్లమెంటులో సోషల్ డెమొక్రాట్లు కంటే పది పాయింట్ల ఆధిక్యంలో కన్సర్వేటివ్‌లు ఉన్నారు. మరో పార్టీ ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ కూడా ఎస్‌పిడికి సమాంతరంగా పెరుగుతూ వస్తోంది. ఇక మరో సంకీర్ణ భాగస్వామి గ్రీన్స్‌పార్టీ నాలుగో స్థానంలో ఉంది. మెజార్టీ పార్టీలు ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ పార్టీకి అధికారం ఇవ్వడానికి సుతరాము అంగీకరించడం లేదు. వీటన్నింటినీ ఆలోచించిన అధ్యక్షుడు స్టీన్‌మియర్ వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తే అటు యూరోపియన్ పార్లమెంటుకు సైతం ప్రాతినిధ్యం వహించేందుకు వీలు కలుగుతుందని భావించి ఎన్నికలకు మొగ్గు చూపించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే యూరోపియన్ యూనియన్‌లో అత్యంత కీలకంగా కొనసాగే దేశంలో కూడా అంతర్గత కల్లోలం తప్పలేదు. సరికదా ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఎన్నికలు ఒక్కటే మార్గంగా ఎంచుకోవాల్సిన పరిస్థితి ఈ అభివృద్ధి చెందిన దేశానికికూడా తప్పలేదు. కేవలం ఒక ఆర్థికమంత్రిని మార్చడంతో ప్రభుత్వం సంక్షోభంలోకి వెళ్లిపోయిందంటే జర్మనీ రాజకీయ చైతన్యం ఏపాటితో ఇటే అవగతం అవుతుంది. యూరోపియన్ యూనియన్ దేశాలన్నింటిపైనా పట్టుచూపించే సామర్థ్యం ఉన్న దేశంగా భాసిల్లిన ఈయూరోప్ దేశానికి ఇప్పుడుఅంతర్గత సంక్షోభంతో సుస్థిరప్రభుత్వం ఏర్పాటుకు సతమతమవుతున్నట్లు అక్కడి పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



స్టీన్‌మీయర్

# దేశంలో పేదరికం ఏ మేరకు తగ్గింది?

**బొల్లిముంత సాంబశివరావు**

భారతదేశంలో గ్రామీణ పేదరికం 2022-23 నాటికి 7.2 శాతానికి, పట్టణ పేదరికం 13.7 నుండి 4.6 శాతానికి తగ్గిందని, సగటు కుటుంబ వార్షిక నికర ఆదాయం 86,637 నుండి 1,72,000 పెరిగిందని, 2030నాటికి ఏడు ట్రిలియన్ ( 1ట్రిలియన్ వెయ్యి కోట్ల డాలర్లు. రూపాయల్లో లక్షకోట్లు) డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉద్భవిస్తుందని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, ప్రపంచబ్యాంకు ప్రచారం చేస్తున్నాయి. కానిదేశంలోని పరిస్థితులు అందుకు పూర్తిభిన్నంగాఉన్నాయి. దావోస్లో 2023లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ ప్రారంభం రోజున ప్రచురితమైన ఆక్స్ఫామ్యొక్క సర్వైవల్ ఆఫ్దిరిచెస్ట్ని వేదిక ప్రకారం 2021లో భారతదేశంలో అగ్రశ్రేణి 1 శాతం మంది ధనవంతులు, మొత్తం దేశసంపదలో 40.5 శాతంపైగా కలిగిఉన్నారు. దిగువ జనాభా(70కోట్లు) మొత్తం సంపదలో 3శాతం మాత్రమే కలిగిన ఉన్నారు. కోవిడ్ ప్రారంభమై నవంబర్ 2022 వరకు భారతదేశంలోని బిలియనీర్లు వారి సంపదలో 121వృద్ధిసాధించారని, అదే కాలంలో ఆకలితో ఉన్న భారతీయుల సంఖ్య 190 నుండి 350 మిలియన్లకు పెరిగిందని పేర్కొంది. క్రెడిట్సూయిస్సెర్స్ ఇన్స్టిట్యూట్ గ్లోబల్ రిపోర్టు ప్రకారం 2018లో భారతదేశం మొత్తం సంపద 3,881 లక్షలకోట్లు. అందులో 3,012.28 లక్షలకోట్లు (78)కి సమానమైన సంపద దేశంలోని 20శాతం సంపన్నుల ఆధీనంలో ఉంది. 10 జనాభా దేశ సంపదలో 73శాతం కలిగి ఉన్నారు. వీరిలో అత్యంత సంపన్నులైన ఒకశాతం మంది 991.6 లక్షల కోట్ల సంపద కలిగి ఉన్నారు. దేశంలోని బిలియనీర్ల సంపద కేంద్రప్రభుత్వవార్షికసంవత్సరబడ్జెట్ కంటే ఎక్కువ. 40శాతం దేశప్రజలువద్ద 869.52 లక్షలకోట్ల(22.4) సంపదఉంది. వీరు మధ్యతరగతి వర్గంఉన్నారు. మిగతా 40శాతం పేదల సంపద34 లక్షలకోట్లు మాత్రమేనని నివేదికపేర్కొంది. దీన్ని గమనిస్తే దేశసంపద ఎవరివద్ద పోగుబడి ఉందో వెల్లడిఅవుతుంది. భారతదేశంలోని జనాభాలో 34శాతం మంది రోజుకి వంద రూపాయలకంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. 47.3 మందిరెండు వందలలోపు ఆదాయంతో జీవిస్తున్నారు. జనాభాలో కేవలం 0.2 మంది రోజుకు 1000 రూపాయలపైగా ఖర్చుచేస్తున్నారు. (ఇది ఇండియా ఫోరంమ్జర్నల్లో ప్రచురించబడింది). ఒకశాతంగా ఉన్నవారు పెద్దమొత్తంలో సంపదపోగు చేసుకోవటమేకాకుండా, దానిని కూడబెట్టుకుంటారని చెప్పింది. అందువల్ల సంపదల్లో అసమానతలకు దారితీసింది. ప్రాథమిక సౌకర్యాలు పొందటంలో వ్యత్యాసాలను చూపడంద్వారా పేదరికంలేని భారతదేశం ప్రకటనలను కూడా సర్వే సవాల్చేసింది. ప్రపంచదేశాల్లో మార్కెట్ ఆధారిత వ్యవస్థలను అధ్యయనం చేసే ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్కో ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఒఈసీడి)తో కలిసి ప్రపంచబ్యాంక్చేసిన అధ్యయనం 20వేల లోపు ఆదాయం ఉన్నవారిని పేదలుగా పేర్కొంది. మోడీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతిఆయోగం మాత్రం గ్రామీణ ప్రాంతంలో ప్రజలనెలసరి ఖర్చు2,112 రూపాయలు, పట్టణ ప్రజల ఖర్చు 3,157రూపాయలుగా చెప్పి, ఈ ఖర్చుచేసే వారంతా పేదరికం నుంచి బయటపడ్డారంటున్నది. ఈ మొత్తంతో నీతిఆయోగ్ అధికారులు గ్రామాలకు వెళ్లి నివ సించి జీవితం ఎంతసంతోషంగా ఉందో నివేదించాలి. భారతదేశంలో 5శాతం మించి పేదలు లేరని చెబుతున్న నీతిఆయోగ్ 80కోట్లమందికి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా మోడీ ప్రభుత్వం ఎందుకు పంపిణీ చేస్తున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే659 నెలలమధ్య వయస్సు పిల్లలలో రక్తహీనత 67శాతంగా ఉందని, 31 శాతంమంది పిల్లలు ఎత్తుపెరగడంలో లోపంఉందని,



42.2శాతం గ్రామీణ ప్రాంతంలో, 19.9 శాతం పట్టణ ప్రాంతంలో పిల్లలు బలహీనంగా ఉన్నారని, తక్కువబరువు పిల్లలు గ్రామీణ ప్రాం తంలో32.8, పట్టణప్రాంతంలో 29.1 ఉన్నారని, పేద కుటుంబాల్లో శిశుమరణాలు 56.3 ఉన్న వివరాలను కుటుంబ ఆరోగ్యసర్వే ఎందుకు నమోదు చేసింది. మహాత్మాగాంధీ గ్రామీణ పథకం కింద15 కోట్ల మంది క్రియాశీలక నమోదు కార్మికులు ఎందుకు ఉన్నారు. దేశంలో సగటు తలసరి ఆదాయాన్ని లెక్కించటంలో కూడావాస్తవంలేదు. ఒకనిర్దిష్ట ప్రాంతంలోని వ్యక్తి సగటు ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. మొత్తం ప్రాంతం ఆదాయాన్ని దాని మొత్తం జనాభాతో భాగించడం ద్వారా వచ్చే సంఖ్యకాబట్టి కొన్ని జనాభా విభాగాల ఆదాయం పెరిగినప్పుడు, అది తలసరి ఆదాయాన్ని పెంచుతుంది. భారతదేశంలో తలసరి ఆదాయం పెరుగుదల కూడా అలాంటిదే. పేద, మధ్య తర గతి,బిలియనీర్ల ఆదాయం కలిపితలసరి ఆదాయాన్ని లెక్కించారు. ఫలితంగా తలసరి ఆదాయం పెరిగింది. వాస్తవంలో పేదల ఆదాయం పెరగదు. ఇదే తలసరి ఆదాయంలో దాగి ఉన్న మోసం. బడా పరిశ్రమాధిపతులకు చౌకగా కూలీలు లభించటం కోసం, భారతదేశంలో వ్యవసాయరంగం నుంచి 40 కోట్లమంది ప్రజలను నగరాలకు వలసబాట పట్టించాలని ప్రపంచబ్యాంక్ 1996లో భారత పాలకులను కోరింది. ఈ జనాభా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీల ఉమ్మడి జనాభా కన్నా ఎక్కువ. ప్రపంచ బ్యాంకు కోరిన విధం గానే మోడీప్రభుత్వం పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగేలా ఎరువుల, విత్తనాల, పురుగు మందుల, డీజిల్ ధరలుపెంచింది. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించ నిరాకరించింది. ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దోపిడీ గురిచేసింది. ఫలితంగా వ్యవసాయం దండగ మార్చింది. ఫలితంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రైతు సగటు అప్పు 76వేల నుండి 2లక్షలపైగా ఉంది. పాలకుల విధానాల ఫలితంగా గత30 సంవత్సరాల్లో 4లక్షల మంది రైతులు బలవన్మరణాలపాలైయ్యారు. వ్యవసాయంలో అవసరానికి మించి యంత్రాలు ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధిని మోడీప్రభుత్వం గణనీయంగా తగ్గించింది. ఫలితంగా లక్షలాది వ్యవసాయకూలీలు, పేదరైతులు ఉపాధికోసం పట్టణాలకు వలస బాటపట్టేలా చేసి ప్రపంచబ్యాంకు కోరికను తీరుస్తున్నది. భారత ఆర్థికవ్యవస్థ 2030 నాటికి 3.36 ట్రిలియన్ డాలర్ల నుండి ఏడు ట్రిలియన్ డాలర్లకు అభివృద్ధి చెందుతుందని, అందుకు మౌలికసదుపాయాల కోసం 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరమని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్నైట్ఫ్రాంక్ పేర్కొంది. ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ కోసం 2.2 ట్రిలియన్ల డాలర్లు పెట్టుబడిముందుగా పెట్టడమంటే బడాపారిశ్రామికవేత్తల, బహుళజాతి సంస్థల వ్యాపారాల అభివృద్ధికి, వారిసంపదలను పెంచుకోవటానికి కావాల్సిన అన్నిరకాల మౌలికసదుపాయాలకోసం ఖర్చుచేయటం తప్ప, దేశఅభివృద్ధికి, సామాన్య ప్రజల అభివృద్ధికి మాత్రంకాదు. తమసంపదను బిలియనీర్లు మరింత పెంచుకోవడానికి మాత్రమే. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు, సంపదకేంద్రీకరణ, పేదరికం, నిరుద్యోగం, రైతుల బలవన్మరణాలు గమనించినప్పుడు ప్రస్తుత దేశఆర్థికవ్యవస్థ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించేది కాదని కొద్దిమంది కోటీశ్వరుల సంపదను పెంచేదని ఎవరికైనా అర్థంఅవుతుంది. ప్రస్తుత దోపిడీ వ్యవస్థను రద్దుచేసి బిలియనీర్ల సంపదను జాతీయం చేసి, భూస్వాముల భూములు, సెజ్లపేరుతో వేలాది ఎకరాలు స్వాధీనం చేసుకున్న భూఎస్టేట్ దారుల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచే నూతన ప్రజాతంత్రవ్యవస్థ ఏర్పడితేనే దేశంలోప్రజల ఆర్థికవ్యవస్థ ఏర్పడి పేదరికం తగ్గుతుంది. ●



శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ సతీమణి, కుమార్తెలతో వస్తున్న రాహుల్ గాంధీ



శనివారం న్యూఢిల్లీలో అశేష అభిమానుల మధ్య మన్మోహన్ అంతిమయాత్ర దృశ్యం

# ఏదీ మన్మోహన్ స్మారక స్థూపం?

## కేంద్రం ఏర్పాటు చేయకపోవడం అవమానకరం

### మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన రాహుల్ గాంధీ, స్పందించిన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్మారక స్థూపాన్ని సూచించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా సేవలందించిన గొప్ప దార్శనికుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ సింగ్ 92 ఏళ్ల వయసులో డిసెంబర్ 26న ఢిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసారు. ఈ రోజు అధికార లాంఛనాలతో ఢిల్లీ నిగమ్‌బోధ్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మన్మోహన్ స్మారక చిహ్నం ఏర్పాటుపై మోడీ ప్రభుత్వం మాజీ ప్రధానిని అవమాని స్తుందంటూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ముద్దుబిడ్డ, సిక్కు వర్గంలోనే మొదటి ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ప్రభుత్వం నిగమ్‌బోధ్‌లో నిర్వహించడం ఆయనను అవమానించినట్లేనన్నారు. ఆర్థికరంగాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టి, దేశంలోని పేద, వెనుకబడిన ప్రజలకు ప్రోత్సాహక ప్రణాళికలు అమలు చేసిన మానవతావాదికి సరైన గౌరవం దక్కలేదంటూ రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణానంతరం మాజీ ప్రధానులకు తుది వీడ్కోలు పలికి శ్రద్ధాంజలి ఘటించుకునే సందర్భంలో కూడా వారికి ఇటువంటి పరిస్థితులు ఉండటం దురదృష్టకరమన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని అంత్యక్రియలపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బిజెపి ఖండించింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ రాహుల్ గాంధీ అంత్యక్రియల సందర్భంలో కొత్త రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అంత్యక్రియలను కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్లకాలం ప్రధానిగా చేసిన మన్మోహన్‌సింగ్ గౌరవార్థం ఆయన స్మారక స్థూపం ఏర్పాటు నిర్ణయాన్ని కేబినెట్ మీటింగ్‌లో చర్చించామని, అదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి, మన్మోహన్ సింగ్ కుటుంబానికి లేఖ ద్వారా తెలియపరచామని వెల్లడించారు. దేశమే కాదు, ప్రపంచమే గుర్తుపెట్టుకునే విధంగా ఆయన స్మారకస్థూపాన్ని ఏర్పాటు చేస్తామని పాత్రా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలైన మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరును గుర్తు చేస్తూ విమర్శించారు. డాక్టర్ సింగ్ భౌతికకాయాన్ని పూలతో అలంకరించిన వాహనంలో అధికార లాంఛనాలతో ఢిల్లీలోని నిగమ్‌బోధ్‌లో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అంతిమయాత్రలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లిఖార్జునఖర్గే, జైరాం రమేష్, బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## పాక్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ విషయాన్ని అఫ్గన్ రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. పాకిస్థాన్‌పై అఫ్గాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయతుల్లా ఖ్వార్జామి ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు. దీనిలో ఎంతమంది మరణించారనే అంశాలను ప్రతినిధి ప్రస్తావించలేదు. అయితే తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ మాత్రం ఈ దాడుల్లో 19 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని కథనంలో పేర్కొంది. తాలిబన్ల దాడులపై ఇప్పటివరకు పాక్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్ర దాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది.

ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ యేడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్ ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46 మంది ప్రాణాలు కోల్పోగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన అఫ్ఘానిస్తాన్ తాజాగా దాడులకు దిగింది.

## బోరుబావిలో పడిన చిన్నారికోసం

# ఆరురోజులుగా శ్రమిస్తున్న సిబ్బంది!

**జైపూర్, డిసెంబరు 28:** పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరుబావిలో 150 అడుగుల వద్ద ఉన్న చేతనను బయటకు తీసేందుకు దాదాపు ఆరురోజులుగా సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు. సోమవారం ఈ ఘటన జరగ్గా ఇప్పటి వరకు చిన్నారిని బయటకు తీయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తెను రక్షించాలంటూ బాలిక తల్లి అధికార యంత్రాంగాన్ని వేడుకుంటున్నారు. రాజస్థాన్‌లోని కోతపుత్లీ, బెహ్రార్ జిల్లాలో చేతన అనే చిన్నారి తండ్రి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడిపోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక



చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబసభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరు బావిలోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

క్లిప్‌ల సాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు వెల్లడించారు. మరోవైపు చిన్నారి చిన్నారి పడిపోయిన బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వడంపై అధికారులు దృష్టి సారించారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేసుకుని బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు ర్యాట్ హోల్ మైనర్స్ సహాయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

## అత్యాచారానికి గురైన అన్నా వర్సిటీ విద్యార్థినికి రూ.25లక్షల పరిహారం అందించాలి: మద్రాసు హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 28:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా వర్సిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఘటనపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సిట్‌లోని ముగ్గురు సభ్యులు మహిళా ఐపిఎస్ అధికారులే ఉండాలని స్పష్టం చేసింది. అంతేగాక బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం అందించాలని రాష్ట్ర సర్కార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును సిబిఐకి అప్పగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామాల కారణంగా విద్యార్థిని చదువుపై ఎలాంటి ప్రభావం పడకూడదని తెలిపింది. ఆమె నుంచి ఫీజు వసూలు చేయవద్దని వర్సిటీని న్యాయస్థానం ఆదేశించింది. చెన్నై అన్నా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని డిసెంబరు 23న రాత్రి తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆమె స్నేహితుడిపై దాడి చేసి అక్కడి నుంచి పంపించేశారు. అనంతరం తనపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలో తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు.

దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా ఓ యువకుడిని అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ ఘటనలో నిందితుడికి డిఎంకెతో సంబంధాలున్నాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# రేపురాత్రి పిఎస్ఎల్‌వి- సి60 ప్రయోగం

## నేడు షార్‌కు రానున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్



శ్రీహరికోట మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఉపగ్రహాలు వేరువేరు చోట్ల ప్రవేశించినా అవి ఒకదానికొకటి అనుసంధానం అయ్యే సరికొత్త ప్రయోగానికి ఇస్రో సిద్ధమయింది. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సోమవారం రాత్రి 9.58 గంటలకు జరగనుంది. ఈ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్ సిద్ధంగా ఉంది. ఇందుకు సంబంధించి షార్‌లో ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 25 గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ కీలక రాకెట్‌ను నింగిలోకి పంపించడానికి శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం శనివారం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు నిర్వహించారు.

ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ఆదివారం షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాలను నిర్వహిస్తారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో నిర్మించిన 18వ రాకెట్ ఇది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్ఎల్‌వి-సి60. స్పేడెక్స్ ఉపగ్రహాలను ఒక ప్రయోగాత్మకంగా జరుపుతుండగా, రాకెట్లోని నాలుగవ దశలో మరో 24 ఉపకరణాలు, సూక్ష్మ ఉపగ్రహాలను పంపుతున్నారు. భూమికి 350 కిలోమీటర్ల సర్క్యులర్ ఆర్బిట్‌లో నాలుగో దశ ప్రవేశించి పరిశోధనలు మొదలుపెడుతుంది. స్పేడెక్స్-ఎ, స్పేడెక్స్-బి పేరుతో ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న రెండు ఉపగ్రహాలు ఈ ప్రయోగంలో కీలకంగా ఉంటున్నాయి. డాకింగ్ విధానం, పరిశోధన, అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం ఇందులో ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఇస్రో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలు దూరం నుంచి ఏ విధంగా దగ్గరకు చేరుతాయో అనే దానిపై ఇప్పటికే ఒక వివరణ చేసింది. అంతరిక్షంలో అనుసంధానం జరిగే తీరును శాస్త్రవేత్తలు నిర్దేశించారు.

స్పేడెక్స్‌లో లేజర్ రేంజ్ ఫైండర్ (ఎల్‌ఆర్‌ఎఫ్), రెండె జౌస్ సెన్సార్ వంటి డాకింగ్ పరికరాలు ఉన్నాయి. వీటి దూరాన్ని ఖచ్చితమైన కొలత కోసం డాకింగ్ సెన్సార్లు శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తాయి. ఇందుకోసం మెకానిజం, ఎంట్రీ సెన్సార్ మరియు రియల్‌టైం ఇమేజింగ్ కోసం వీడియో మానిటర్ డాకింగ్ కార్యక్రమాలు ఇందులో అమర్చబడి ఉన్నాయి. మెకానిజమ్స్ ఆన్ బోర్డు కంప్యూటర్ అనేది కమాండ్ ప్రాసెస్‌ను డేటాను నిర్వహించే ఒక అధునాతన సిస్టంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇటువంటి కీలకమైన, అత్యాధునికమైన పరికరాలతో ఈ రెండు ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఇది భవిష్యత్ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని కూడా నమ్ముతున్నారు.

**నాలుగవ దశలో 24 ఉపకరణాలు**

పిఎస్ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో ప్రవేశపెట్టిన ఉపకరణాలు వివరాలను కూడా ఇస్రో శనివారం ప్రకటించింది. పోయం ఫోర్‌గా ఈదశను ఇస్రో పేర్కొంటోంది. రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత అందులో ప్రవేశపెట్టిన ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చిన అనంతరం కూడా కొంత దూరం ఈ నాలుగవ దశ నడిచి అక్కడే ఉండి తనలో అనుసంధానం చేసిన సూక్ష్మ ఉపగ్రహాలతో పరిశోధన చేయడం ఇస్రో ఇంతకుముందే ప్రారంభించి ఉంది. అయితే ఈ సారి ఏకంగా అటువంటివి 24 ప్రవేశపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీటిలో 14 ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించినవే. అతి తక్కువ బరువు కలిగిన డెగ్రిస్ కాప్చర్ రోబోటిక్ ఆర్మ్‌తో పాటు మల్టీ సెన్సార్ ఇంటీరియల్ రెఫరెన్స్ సిస్టం, ఈటా పైలెట్-2 వంటివి ఇందులో ఉన్నాయి. ఇతరఏజన్సీలు ఇన్‌స్టిట్యూషన్ల నుంచి రూపొందించిన వాటిలో జలాక్స్ ఐస్పేస్, ఆర్‌వి శాట్, వరుణ, స్వేఛ్ శాట్‌వంటి పది ఉపగ్రహాలను ఇందులో అమర్చి ఉన్నారు.

# నిరాహారదీక్ష చేస్తున్న రైతునేతకు సహాయం అందనివ్వరా?

### రైతు సంఘాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంప్రధాని కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని అయితే వాటిని అమలు చేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## ఆ నలుగురి చేతిలో బందీగా బిహార్ సిఎం

### మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఆరోపణ



**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్.. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ మరోసారి కూటమి మారతారా? అనే ఊహాగానాలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఈ ఊహాగానాలకు ఎటువంటి ఆధారాల్లేవని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. అయితే నితీశ్ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా రాష్ట్రాన్ని నడపలేకపోతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన విషయాల్లో ఆయన సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, ముఖ్యంగా నలుగురునేతల చేతిలో ఆయన బందీగా మారారని ఆరోపించారు. అందులో ఇద్దరు ఢిల్లీలో ఉండగా.. మరో ఇద్దరు ఆయన పక్కనే ఉన్నారని అన్నారు. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యల నేపథ్యంలో బిజెపితో దోస్తీపై పునరాలోచించుకోవాలని నితీశ్‌కు కేజ్రీవాల్ లేఖ రాయగా.. స్పందన మాత్రం జెడియుకి చెందిన సంజయ్ ఝా నుంచి వచ్చిందని పేర్కొన్నారు. సిఎంకు రాసిన లేఖకు బదులివ్వడానికి ఆయన ఎవరని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా నితీశ్ ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలియడంలేదని అన్నారు. దీన్ని బట్టి రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. నితీశ్ పాలనలో బీహార్ ప్రజలు ఇంకా ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో అని తాను ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుని బిజెపి మాపై కుట్రపన్నుతోంది

### ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్, బిజెపిలపై విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ఆప్ సర్కార్ ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జి సెక్రటేరియట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై స్పందించిన మాజీ సిఎం కేజ్రీవాల్ ఇవన్నీ తమను అడ్డుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేక బిజెపి కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శించారు. ఢిల్లీ ప్రజలకు తాము అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందితే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఈ రెండు పథకాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని భావించి ఇప్పటికే లక్షల మంది తమపేర్లు నమోదు చేసుకుంటుండటంతో బిజెపి భయపడుతోందని అన్నారు.

ఈ పథకాలకు నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగించడానికి గూండాలను సైతం పంపారని ఆరోపించారు. ఆ పార్టీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అక్కరలేదని అన్నారు. అందువల్లే ఇవి ఆప్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఎన్నికల తాయిలాలని తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆప్ సంక్షేమ పథకాల విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత, ఢిల్లీ అసెంబ్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత ఎల్‌జికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయంపై దర్యాప్తు చేయాల్సిందిగా ఎల్‌జి సెక్రటేరియట్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాసింది.

అర్హులైన మహిళా ఓటర్లకు రూ.2,100 అందచేస్తామని ఆప్ ప్రకటించింది. ఢిల్లీలోని కాంగ్రెస్ అభ్యర్థుల నివాసాల్లో పంజాబ్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారులు పనిచేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నిలకు ముందు పంజాబ్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీ అయింది.

## కజకిస్థాన్ విమానం ఘటన పట్ల విచారం వ్యక్తం చేసిన రష్యా అధ్యక్షుడు పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** అజర్‌బైజాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం కూలిపోవడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తాజాగా స్పందించారు. ఈ ప్రమాదం జరగడపై విచారం వ్యక్తం చేసిన ఆయన అజర్‌బైజాన్ దేశాధినేతను క్షమాపణలు కోరారు. విమానం అజర్‌బైజాన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నికి ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకొంది. కజకిస్తాన్‌లో ల్యాండింగ్ సమయంలో విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 38 మంది మృతి చెందగా 29 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన రోజున ఉక్రెయిన్ డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు గ్రోజ్నిసమీపంలో రష్యా గగనతల రక్షణ వ్యవస్థ క్షిపణులను ప్రయోగిస్తోందని క్రెమ్లిన్ పేర్కొంది. ఆ క్షిపణుల్లో ఒకటి విమానాన్ని తాకినట్లు సరిగ్గా స్పష్టం చేయలేదు. అంతకుముందు రష్యా క్షిపణి తాకడం కారణంగా విమానం కూలిదంటూ ఉక్రెయిన్‌తో పాటు అజర్‌బైజాన్‌కూడా ఆరోపించింది. ఈ క్రమంలోనే స్పందించిన అధ్యక్షుడు పుతిన్ అజర్‌బైజాన్ దేశాధినేత ఇల్హామ్ అలీయేవ్‌ను క్షమాపణలు కోరారు. ఉక్రెయిన్, అజర్‌బైజాన్ ఆరోపణల వేళ రష్యా ప్రకటనతో పాటు పుతిన్ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## గుంతకల్లు రైల్వే ఉన్నత పాఠశాలకు

# జిఎం ఉత్తమ ప్రతిభ పురస్కారం

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 28,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ స్థాయి అతి విశిష్ట్ రైల్ పురస్కారానికి ఎంపికైంది. 2023-24ఆర్థిక సంవత్సరంలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన మరికొన్ని విభాగాలకు అతి విశిష్ట్ రైల్ పురస్కారాలను సంబంధిత ఉన్నతాధికారులు ప్రకటించారు. పర్యావరణ పరిరక్షణ,గృహ సంరక్షణకు సంబంధించిన షీల్డ్‌ను హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్లు, ఉత్తమ మెకానికల్ వర్క్‌షాప్ షీల్డ్‌ను రాయన పాడు వర్క్‌షాప్,ఉత్తమ దూర ప్రయాణం చేసే రైలు నిర్వహణకు సంబంధించిన షీల్డ్‌ను మచిలీపట్నం- యశ్వంతపూర్-మచిలీపట్నం మధ్య తిరిగే నెంబర్ 17211/12కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైలు, మెడికల్ విభాగంలో విజయవాడ డివిజన్,సరుకు రవాణా చేసిన ఉత్తమ డివిజన్‌గా సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లు,ఆపరేటింగ్ విభాగానికి సంబంధించిన షీల్డ్‌ను విజయవాడ డివిజన్,రైల్వే ఉత్తమ పాఠశాలగా గుంతకల్లు డివిజన్‌లోని రైల్వే ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల,ఫిర్యాదుల పరిష్కారపు యంత్రాంగపు షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్,హెచ్ఆర్‌డి(పర్సనల్)విభాగం షీల్డ్‌ను సికింద్రాబాద్, గుంటూరు డివిజన్‌లు సంయుక్తంగా, సెక్యూరిటీ విభాగం షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్,రాజభాష హిందీ భాష షీల్డ్‌ను విజయవాడ డివిజన్,భద్రతా షీల్డ్‌ను గుంతకల్లు డివిజన్, ఎఆర్‌టి నిర్వహణ షీల్డ్‌ను విజయవాడ, ఎంఆర్‌వి నిర్వహణ షీల్డ్‌ను సికింద్రాబాద్ డివిజన్లకు దక్కాయి.

స్క్రాప్ డిస్పోజల్ షీల్డ్‌ను గుం తకల్లు డివిజన్,స్టోర్స్ డిపో షీల్డ్‌ను లాలా గూడలోని ఎంఅండ్ఇ,కాజీపేట విద్యుత్ లోకో షెడ్డులు సంయుక్తంగా దక్కిం చుకోగా, ఎస్ అండ్‌టీ, ఉత్తమ రైల్ మదత్ షీల్డ్‌లను హైదరాబాద్ డివిజన్, సరికొత్త నూతన విధా నాలను ఆవిష్కరించే షీల్డ్‌ను సికింద్రాబాద్ డివి జన్లు రైల్వే జీఎం విశిష్ట రైల్ సేవ పురస్కార్ షీల్డ్‌లకు ఎంపికయ్యాయి. వీటిని జనవరి 3న జరిగే కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ విజేతలకు ప్రదానం చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.



శనివారం బిపిటి ఆయకట్టుకు నీరువిడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

# సాగునీటి రంగానికి స్వర్ణ యుగం

## ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడి

**అనంతపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో సాగునీటి రంగానికి తిరిగి స్వర్ణ యుగం ప్రారంభమైందని ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ నియోజకవర్గం పరిధిలోని గుమ్మగట్ట మండలంలో బిటిపి ప్రాజెక్టు ఆయకట్టుకు శనివారం సాగునీటిని విడుదల చేసిన సందర్భంలో ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడారు. అయిదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఆటకెక్కిన జీడిపల్లి బిటీపీ కాలువ పనులను త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామన్నారు. 2018లో ఈ ప్రాంత ప్రజల పట్ల ఉన్న ప్రేమ అభిమానంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.968 కోట్లు మంజూరు చేశారన్నారు. 2019 ఎన్నికల్లోపు దాదాపు 35 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో ఐదేళ్లు ఉత్పత్తి హామీలతో రైతాంగాన్ని జగన్ మభ్యపెడుతు వచ్చారని కాలవ ఏద్దేవా చేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం సభల్లో సీఎం హోదాలో స్వయాన జగన్ ఇచ్చిన హామీలే అమలుకు నోచుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కడి రైతుల స్థితి గతులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలసి ఇప్పటికే శాసనసభలో వివరించడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన నెమకల్లు పర్యటనలో సీఎం దృష్టికి మరోసారి సమస్య వివరించగా, నిధుల మంజూరుకు ఆయన అంగీకరించారన్నారు. బిటిపికి ఈ సీజన్లో సాగునీరు విడుదల చేసే అద్భుతమైన అవకాశం రావడం నిజంగా తమ అదృష్టంగా బావిస్తున్నా మన్నారు. సాగునీటి పంపిణీ నష్టాలపై అధికారులు ఒకటికి రెండు సార్లు లెక్కలు వేసుకుని ఎంత ఆయకట్టుకు నీరు ఇవ్వగలరో ముందే నిర్ధారించాలన్నారు. సాగు విస్తీర్ణం కాస్తా తగ్గినా పర్వలేదు కానీ, పంట ఆఖరిలో నీరులేక ఎండిపోయే పరిస్థితి మాత్రం తేవద్దని హెచ్చరించారు. ఆయకట్టుదార్లకు అందుబాటులో ఉంటూ మెరుగైన దిగుబడి వచ్చేలా ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు రాజు, సుభాన్‌లతోపాటు ఆయకట్టుదార్ల సంఘాల సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తారని విశ్వసిస్తున్నానన్నారు.



పోలీస్ చాట్‌బాట్ ద్వారా రికవరీ చేసిన మొబైల్ ఫోన్లతో ఎస్పీ మణికంఠ చందోలు, క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు తదితరులు

# రూ.90 లక్షలు విలువైన 450 మొబైల్ ఫోన్స్ రికవరీ: ఎస్పీ మణికంఠ

**చిత్తూరు, డిసెంబరు 28 ప్రభాతవార్త:** జిల్లా క్రైం పోలీసులు మొబైల్ చాట్‌బాట్, సిఇఐఆర్(సెంట్రల్ ఇక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) పరిజ్ఞానంతో శనివారం 90 లక్షల రూపాయల విలువైన 450 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందజేశారని ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ మణికంఠ చందోలు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మొబైల్ చాట్‌బాట్ ద్వారా మొబైల్‌ఫోన్లను రికవరీ చేసిన వివరాలను వెల్లడించారు. జిల్లా క్రైమ్ పోలీసులు ఇప్పటి వరకు పది దశల్లో 6.51 కోట్ల రూపాయల విలువైన 3,085 మొబైల్ ఫోన్లను ఇతర దేశాలు, రాష్ట్రాలు, జిల్లాల నుండి స్వాధీనం చేసుకుని ఇక్కడ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అందజేశారన్నారు. మదనపల్లిలో ఓ వ్యక్తి తన మొబైల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు సిఇఐఆర్ ద్వారా చిత్తూరు చాట్‌బాట్ టీమ్‌కు ఫిర్యాదు చేయగా అందులోని సమాచారం ఆధారంగా దుబాయ్ దేశంలో వున్న ఆ మొబైల్ ఫోన్‌ను రివకరీ చేసి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి అందించడం జరిగిందన్నారు. మొబైల్ చాట్‌బాట్ ద్వారా మొదటి దశలో రూ.1.45 కోట్ల విలువైన 500 మొబైల్‌ఫోన్లు, 2వ దశలో రూ.60 లక్షల విలువైన 200 మొబైల్‌ఫోన్లు, 3వ దశలో రూ.45 లక్షలు విలువైన 300 మొబైల్ ఫోన్లు, 4వ దశలో రూ.65 లక్షలు విలువైన 200 మొబైల్ ఫోన్లు, 5వ దశలో రూ.45 లక్షల విలువైన 300 మొబైల్ ఫోన్లు, 6వ దశలో 70 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లు, 7వ దశలో 66 లక్షల రూపాయల విలువైన 330 మొబైల్ ఫోన్లు, 10వ దశలో 90 లక్షల రూపాయల విలువైన 450 మొబైల్ ఫోన్లను రివకరీ చేసి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందించడం జరిగిందన్నారు. బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఉమామహేశ్వర్‌రావు ఆధ్వర్యంలో చాట్‌బాట్ సిబ్బంది బాపూజీ, శ్రీనివాసన్, రఘురామన్‌లు మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. కొన్ని మొబైల్ ఫోన్ల రికవరీ పెండింగ్‌లో వున్నాయని వీటిని త్వరలో రికవరీ చేయడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ భారాల పాపం జగన్ రెడ్డిదే

## పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ భారాల పాపం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదే అని పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. గత ఐదేళ్లతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలను జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని విమర్శించారు. విద్యుత్ కొనుగోలు పేరుతో హిందూజాకు రూ.1400 కోట్లు ముట్టజెప్పి కేపీహెచ్‌బీలో 10 ఎకరాలు జగన్ బినామీలు కొట్టేశారని ఆరోపించారు. విద్యుత్ రంగంలో రూ.50వేల కోట్లు జగన్ అప్పులు పెట్టారని విమర్శించారు. ఒక్క విద్యుత్ రంగంలోనే జగన్ మోహన్‌రెడ్డి రూ.1,29,500 కోట్లు నష్టాన్ని పెట్టివెళ్లారని అన్నారు. 2014-2019లో చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉత్పత్తి చేసి జగన్ చేతిలో పెట్టి వెళ్లారని మండిపడ్డారు. పోలవరం 2021లో పూర్తి చేసి ఉంటే విద్యుత్ ఆదా అయ్యేదని తెలిపారు.

హిందూజాకు రూ.1400 కోట్లు జగన్ అప్పనంగా ఇచ్చారని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు.

# వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారు

**సుప్రీంకోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ**

**విజయవాడలో రెండు రోజులు పాటు జరిగే 6వ ప్రపంచ తెలుగు సభలను ప్రారంభించి, కీలక ప్రసంగం చేసిన రమణ**

**సందడిగా సాగుతున్న సభలు,1500మంది ప్రతినిధులు హాజరు**



శనివారం విజయవాడలో తెలుగు తల్లికి నివాళిని అర్పిస్తున్న జస్టిస్ రమణ తదితరులు

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని సుప్రీంకోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. మాతృ భాషను భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ప్రపంచ ఆరో తెలుగు రచయితల మహాసభలు విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ ,ప్రపంచ తెలుగు రచయితల నిర్వాహక సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ .సంఘ అధ్యక్ష.ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు.డాక్టర్ జీవి పూర్ణచంద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు తెలుగు తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. వంద బిలియన్లు మన తెలుగు భాషను మాట్లాడుతుంటారని.. తెలుగు ఉనికి అతి ప్రాచీన భాషగా గుర్తింపు పొందిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. భాష లేకపోతే ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం. మన సంస్కృతి భాష చిరకాలం నిలిచి ఉండేలా శ్రీ శ్రీ,ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ సినారెలాంటి గొప్ప కవులు , రచయితలు భానుమతి సూర్యకాంతం జమున, సావిత్రి గుమ్మడి జగ్గయ్య, అక్కినేని ఎన్టీఆర్ రేలంగి ఎస్వీఆర్ ఘంటసాల మంగళంపల్లి బాల మురళీకృష్ణా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. పత్రికలు ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే మాతృభాష అభివృద్ధి వైభవం దక్కుతుంది అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

**ఎన్టీఆర్ వల్లే తెలుగు భాషకు గౌరం:** ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వం తెలుగు భాషను అణచివేసేలా ఇచ్చిన జీవో 85ను రద్దు చేయాలన్నారు. సుప్రీంకోర్టులో ఉన్న ఈ కేసుపై దృష్టి పెట్టాలన్నారు. తెలుగు భాష ప్రాధికారిక సంస్థను మళ్లీ పునరుద్ధరించాలన్నారు. 2019 కి ముందు చంద్రబాబు ఏర్పాటు చేసినా.. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. నేను కోరేది ఇంత అంటూ మహాకవి శ్రీశ్రీ రచనలతో ఎన్వీ రమణ తన ప్రసంగాన్ని ముగించారు. ప్రపంచ తెలుగు రచయిత ల సంఘం సంస్థాగతంగా వృద్ధి చెందడానికి తన వంతు సహకారం అందిస్తానని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధ ప్రసాద్, మాజీ మంత్రి తులసిరెడ్డి, విశ్వహిందీ పరిషత్తు జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, సీనియర్ సంపాదకుడు ఎం.నాగేశ్వరరావు, తెలంగాణ శాసనమండలి సభ్యుడు, కవి గోరటి వెంకన్న, సినీ గేయ కవి భువనచంద్ర, ఆచార్య కొలకలూరి ఇనాక్.గజల్ శ్రీనివాస్ తదితరులు మహాసభల్లో పాల్గొన్నారు.

**మాతృభాషను రక్షించడంలో మీడియాది ప్రధాన పాత్రపై ప్రధాన సదస్సు:** మాతృభాషను రక్షించడంలో మీడియాది ప్రధాన పాత్ర సీనియర్ సంపాదకులు ఎం నాగేశ్వరరావు అన్నారు.చెరుకూరి రామోజీరావు సభావేదికపై ఏర్పాటు చేసిన పత్రికలు, ప్రచురణలు, ప్రసార రంగాల సీనియర్ సంపాదకుడు యాబలూరి సీతారామ శర్మ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగు భాష పై ఆయన ప్రసంగించారు. 10, 12 కోట్ల మంది తెలుగువారున్నా పది వేల కాపీలు అమ్ముడు కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రచయితలు కష్టజీవికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పద్మశ్రీ రైతునేస్తం వెంకటేశ్వరరావు,.అండమాన్ ఆకాశవాణి డైరెక్టర్ మోహితా కౌండిన్య,ఘంటా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సులో గజల్ శ్రీనివాస్ తెలుగభాషా మధురిమపై గజల్స్ పాడి విన్పించారు.అంతకు ముందు మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన శాస్త్ర సాంకేతిక రంగ ప్రతినిధుల సదస్సులో భారత రక్షణ మంత్రిత్వ శాఖముఖ్య సల హదారు డాక్టర్ జి.సంతోషరెడ్డి,మన్నం రాయుడు,తాడేపల్లి రామలక్ష్మి, ప్రమోద ఫణీంద్రలు .డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడి, సరికొండ నరసింహరాజుప్రసంగించారు.ఈ సభలో హాస్య బ్రహ్మ శంకర నారాయణ రచించిన పుస్తకావిష్కరణ జరిగింది. అనుసనణగా మహిళా ప్రతినిధుల సదస్సు నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవాధ్యక్షు రాలు తేళ్ళ అరుణ అధ్యక్షతన జరిగింది.డాక్టర్ కెఆర్ రజని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అత్తులూరి విజయలక్ష్మి అధ్యక్షతన డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ ముఖ్య అతిథిగా జరిగిన సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులు డాక్టర్ దీర్ఘాసీ విజయ భాస్కర్,డాక్టర్ ఎస్పీ భారతి, చేగొండి వీరవెంకట సత్యనారాయణ పూర్తి ఆత్మీయ అతిధులుగా ఆహ్వానించబడ్డారు.సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగు మహనీయుల ఫొటో ప్రదర్శనను అతిథులు తిలకించారు. నగరంలోని కె.బి.ఎన్. కళాశాల ప్రాంగణంలో నేటి నుంచి రెండు రోజులపాటు జరిగే ఈ వేడుకల కోసం దేశవిదేశాల నుంచి 1500 మందికి పైగా కవులు, రచయితలు, భాషాభిమానులు తరలివచ్చారు. పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలోని చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలనూ సదస్సులు, కవితా, సాహిత్య సమ్మేళనాల కోసం సిద్ధం చేశారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కె.బి.యన్.కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో వీటిని నిర్వహిస్తున్నారు. మహాసభల్లో భాగంగా చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికతో పాటు మరో రెండు వేదికలపై రెండు రోజుల్లో 25కు పైగా సదస్సులు, కవితా, సాహిత్య సమ్మేళనాలు జరుగుతాయి. వీటిలో 800 మందికి పైగా భాషాభిమానులకు వేదికలపై పాల్గొనే అవకాశం కల్పించారు.. వెయ్యి మందికి పైగా దివంగతులైన ప్రముఖ కవుల ముఖచిత్రాలతో మహాసభల ప్రాంగణంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రాంగణంలోని అన్ని ప్రాంతాల్లోనూ కనిపించేలా దారిపొడవునా కవుల ముఖచిత్రాలే దర్శనమిస్తున్నాయి.

**ఆలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు,కవితా గోష్టులు**

ఈ సభల సందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్దేంద్ర కళా పీఠం కూచిపూడికి చెంది విద్యార్థుల నాట్యప్రదర్శన ఆచార్య ముసుగు శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగి సభికులను ఆకట్టుకుంది.శ్రీరంగం రాజేష్,డాక్టర్ దామోదరం గణపతిరావు జానపద గేయాలాపన పలువురిని ఆకకట్టుకుంది.డాక్టర్ రాదేయ అధ్యక్షతన కవితా సదస్సు నిర్వహించారు. రాజేందర్‌జింబో, కరిమెళ్ళ వరప్రసాద్,పులికొండ సుబ్బాచారి,పెరుగు రామకృష్ణ,పాలపర్తి శ్యామలానంద్ ప్రసాద్,డాక్టర్ జెల్ది విద్యాధరరావు తదితరులు ఆహ్వానితులుగా జరిగింది.విద్యారంగ ప్రతిపిధుల సదస్సు ఆచార్య బిరుదురాజు సభావేదికపై ఎంసీ దాసు అధ్యక్షతన జరిగింది.ఆచార్య మాడభూషి సంపత్‌కుమార్,విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు ఆచార్య గౌరీశంకర్,కప్పగంతు రామకృష్ణ,ఆచార్య వెలమల సిమ్మన్న ఈ సదస్సులోపాల్గొన్నారు.

# చట్టంలో డిజిటల్ అరెస్ట్ లేదు: డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి 2025నాటికి పోలీసు కమాండ్ కంట్రోల్‌తో లక్ష సీసీ కెమెరాలు అనుసంధానిస్తామని డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యంతో ఇప్పటికే 25 వేల పైచిలుకు సీసీ కెమెరాలను నేర నియంత్రణకు వినియోగిస్తున్నామని వెల్లడించారు. గతంతో పోలిస్తే సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని ఆయన వివరించారు. ఈ ఏడాదిలో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన 916 కేసులు నమోదు చేశామని వివరించారు. మొత్తంగా రూ.1,229 కోట్ల మేర నగదు సైబర్ నేరాల ద్వారా తస్కరించారని వెల్లడించారు. ఇలా సైబర్ నేరాల్లో సొమ్ము పోయిన వ్యవహారాల్లో గంట వ్యవధిలో ఫిర్యాదు చేస్తే దాన్ని రికవరీ చేసేందుకు ఆస్కారం ఉంటుందని ఆయన వివరించారు.

**దేశంలోనే తొలిసారిగా స్మార్ట్ పోలీస్ ఏఐ: చట్టంలో డిజిటల్ అరెస్టు అనేదే లేదని అలాంటి కాల్స్:** నమ్మవద్దని.. విశ్వసించవద్దని ప్రజలకు డీజీపీ విజ్ఞప్తి చేశారు. కొత్తగా ప్రతీ జిల్లాల్లోనూ ఈ తరహా సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ పీఎస్ లను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. గంజాయి, డ్రగ్స్ కేసుల వ్యవహారంలో ఈగల్ వ్యవస్థ ప్రజల్లోకి బలంగానే వెళ్తోందని వీటిని అరికట్టేందుకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తామని వివరించారు. ఈ ఏడాదిలో 10,380 ఎకరాల్లో గంజాయిని ధ్వంసం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాల్సిందిగా సంబంధిత గిరిజన ప్రాంతాల వారికి సూచిస్తున్నట్టు డీజీపీ తెలిపారు. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా దేశంలోనే తొలిసారి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో స్మార్ట్ పోలీస్ ఏఐను వినియోగిస్తున్నామని ఏలూరు పోలీసులు తొలిసారిగా దీన్ని ప్రారంభించారని త్వరలోనే రాష్ట్రంలోని ఇతర జిల్లాలకూ దీన్ని విస్తరిస్తామన్నారు. నేర నమోదు నుంచి కేసు విచారణ వరకూ ఈ స్మార్ట్ పోలీస్ ఏఐ విచారణాధికారికి సహకరిస్తుందని డీజీపీ స్పష్టం చేశారు. దీంతో పాటు ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్ మెంట్ కోసం విజయవాడ పోలీసులు ఏఐ వజ్రాస్త్రం పేరిట ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నారని ఇటీవల భవానీ దీక్షల విరమణతో పాటు దసరా ఉత్సవాల్లోనూ దీన్ని వినియోగించామని అన్నారు.

నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో డ్రోన్ల వినియోగం కూడా పెంచినట్టు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా గ్రేహౌండ్స్, పోలీసు ట్రైనింగ్ అకాడెమీ అప్పా కోసం స్థల సేకరణ చేశామని వివరించారు.

# పరకామణి దోపిడీపై విచారించండి

## డిజిపికి టిటిడి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఫిర్యాదు



**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకటేశ్వరస్వామి పరకామణి డబ్బు దోచినవారిని వదిలిపెట్టబోమని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి అన్నారు. పరకామణిలో విదేశీ డాలర్లు దోచినవారిపై చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఘటనపై టిటిడి ఈవో శ్యామలరావు విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పరకామణి దోపిడీలో పెద్దల పాత్ర ఉందని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణిలో సుమారు 100కోట్ల రూపాయలు దోపిడీకి గురైనట్లు ఆయన తెలిపారు. ఇవన్నీ రహస్య అర అమర్చి తరలించారని తెలిపారు. తరలించిన మొత్తాన్ని వెనక్కి రప్పించాలని డీజీపీని కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను భానుప్రకాశ్‌రెడ్డి మీడియా సమావేశంలో వివరించారు. హుండీ నుంచి నగదు దొంగిలిస్తూ 2023 ఏప్రిల్ లోనే రవికుమార్ పట్టుబడ్డారని ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ కూడా చేశారన్నారు. అయితే కొందరు ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే పోలీసులు నిందితుడిని వదిలేశారని ఆక్షేపించారు. పరకామణిలో అక్రమాలపై విచారణ చేసి నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. భక్తులు ఇచ్చే దానాలు అన్ని స్వామి వారి కార్పస్ నిధికి వెళ్తుందన్నారు. కానీ రవికుమార్ అనే వ్యక్తి పరకామణి నుంచి విదేశీ డాలర్లు మాయం చేశాడని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. తర్వాత ఆ కేసు ఏమైందో కూడా తెలియదన్నారు. గత ప్రభుత్వ హయంలో అలాంటి వ్యక్తులను కాపాడేలా కొందరు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంలో ట్రిపుల్‌లు ఉన్నారన్నారు. త్వరలోనే పాత్రధారులు, సూత్ర ధారుల వివరాలు బయట పెడతా అని స్పష్టం చేశారు. దొంగతనం కేసులో పోలీసుఅధికారి ఒత్తిడితో రాజీకి వచ్చినట్టు విజిలెన్స్ నివేదికలో వెల్లడైందని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయంలో అలాంటి వ్యక్తులను కాపాడేలా కొందరు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ఆపోలీసు అధికారి ఎవరు? అన్నది బయటపెట్టాలని డీజీపీ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. హుండీలో దొంగ తనం చేసిన వారి నుంచి డబ్బులు బహుమతిగా తీసుకోవడం ఏంటని? ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల పై విచారణ జరగాలని తేల్చి చెప్పారు. ఓ క్లర్కు స్థాయి వ్యక్తిని కాపా డుతోంది ఎవరు? అనేది తెలియాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు సర్వీసును పొలిటికల్ సర్వీసుగా మార్చారని టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి విమర్శించారు.

# సైబర్‌నేరాలపై ఉక్కుపాదం

## తిరుపతిలో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుపతి,డిసెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా పుణ్యక్షేత్రం, ఆలయాల నిలయమని, ఇక్కడ శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలని రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు అధికారులకు సూచించారు. భక్తులకు, యాత్రికులకు పూర్తిరక్షణ కల్పించాలన్నారు. సైబర్‌నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మేపాలని, సామాజిక మాద్యమాల్లో పోస్టులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. శనివారంరాత్రి తిరుపతికి చేరుకున్న డిజిపి ద్వారక తిరుమలరావు తిరుపతిజిల్లాకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు జిల్లా పరిపాలన కార్యాలయం భవనాలు, ఫోరెన్సిక్ సైన్స్‌లేబ రేటరీని ఆయన తనిఖీ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు,అదనపు ఎస్పీ రవిమనో హరాచారి, ఏఆర్ డిఎస్పీ రవీంద్రరెడ్డి, అధికారులు ఉన్నారు.

# 30వేల మంది దర్శనం

**శ్రీకాళహస్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. శనివారం త్రయోదశి సందర్భంగా జనం కిట కిట లాడారు. ఏలిననాటి శనికి పూజలు చేయటానికి శ్రేష్టం అని ప్రచారం జరగటంతో ఆలయానికి కడలి తరంగాల్లా కదలి వచ్చారు. త్రయోదశి సందర్భంగా శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. 30వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ప్రకటించారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు జరిగాయి. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 92 జరిగాయి, శనీశ్వరుని అభిషేకాలు 588 జరిగినట్లు ప్రకటించారు.



విశేష అలంకరణలో శనీశ్వరస్వామి



సీఎం చంద్రబాబుకు టిటిడి ఉద్యోగులు వరద బాధితులకోసం విరాళం అందిస్తున్న దృశ్యం

# సిఎం సహాయ నిధికి టిటిడి ఉద్యోగులు, పెన్షనర్ల విరాళం

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల సహాయార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు, పెన్షనర్స్ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం ఇచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుని ఉండవల్లి నివాసంలో శనివారం కలిసి ఉద్యోగుల తరపున రూ.1,18, 36,798, పెన్షనర్స్ తరపున రూ.71.59లక్షల చెక్కును విరాళంగా అందించారు. వీరిని సీఎం అభినందించారు.

అంతకు ముందు టీటీడీ అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజ్యాంగ రచనలో తెలుగువారి పాత్ర చిరస్మరణీయం: సిఎం చంద్రబాబు



రాజ్యాంగ రచనలో భాగస్వాముల చిత్రాలతో ముద్రించిన క్యాలెండరు ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు,శాసనసభాపతి చింతకాల అయ్యన్న పాత్రుడు

**విజయవాడ, డిసెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్ల పూర్తి అవుతున్న సందర్భంగా ఆనాటి రాజ్యాంగ రచనలో భాగస్వామ్యులైన తెలుగు ప్రముఖులను స్మరించుకునేలా 2025 వ సంవత్సరానికి రూపొందించిన నూతన కేలండర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఉండవల్లిలోని నివాసంలో ఆవిష్కరించారు. కేలండర్లో ప్రచురించిన ఒక్కో ప్రముఖుడి గొప్పతనాన్ని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో మరోసారి గుర్తుచేశారు. గో బ్యాక్ సైమన్ అంటూ తెల్లదొరలను ఎదిరించి స్వాంతంత్ర్య ఉద్యమంలో తెగువ చూపిన తెలుగు ధీరుడు టంగుటూరి ప్రకాశం పంతులు భారత రాజ్యాంగ రచనలోనూ అంతే చొరవ కనబరిచారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టంగుటూరి రాజ్యాంగంలోని ప్రధానమైన స్థానిక సంస్థలు, గవర్నర్ విచక్షణ అధికారాలు వంటి అంశాలను రూపొందించడంలో సహాయసహకారాలు అందించారని కీర్తించారు. అలాగే శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజ్యాంగ సభ సంప్రదింపుల కమిటీలో సభ్యుడిగా సేవలు అందించారని, ఢిల్లీలో పరిపాలన - శాసనసభ వ్యవస్థపై సిఫార్సులు చేసిన కేంద్రపాలిత ప్రాంతాల కమిటీకి నేతృత్వం వహించారని ముఖ్యమంత్రి చెప్పారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ జాతీయ భాష, న్యాయ వ్యవస్థ స్వాతంత్రం, మానవ అక్రమ రవాణాపై చేసిన కీలక సూచనలను రాజ్యాంగ సభ ఆమోదించిందని ముఖ్యమంత్రి అన్నారు. మోటూరి సత్యనారాయణ జాతీయ భాష గురించి విలువైన సలహాలిచ్చారని, మరో ప్రముఖుడు శ్రీ గోగినేని రంగనాయకులు(ఎన్జీ రంగా) రాజ్యాంగంలో అధికార వికేంద్రీకరణ, అత్యవసర అధికా రాలు, రెండు సభలు, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై పలు సూచనలు చేశారని ముఖ్యమంత్రి వివరించారు. మతం, జాతి, కులం, లింగం ఆధారంగా నిరాదరణ చూపిం చకుండా నిబంధన రూపొందించాలని వీసీ కేసవరావు రాజ్యాంగసభలో ప్రతిపాదించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డ్రాఫ్టింగ్ కమిటీ, అడ్వైజరీ కమిటీ, ప్రాథమిక హక్కులపై సబ్‌కమిటీతో సహా తొమ్మిది కమిటీలలో శ్రీ అల్లాడి కృష్ణస్వామి భాగస్వామిగా ఉన్నారని; పౌరసత్వం, ప్రాథమిక హక్కులు, ఎమర్జెన్సీ నిబంధనలపై రాజ్యాంగ సభలో జరిగిన చర్చల్లో చురుగ్గా పాల్గొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు. రాజ్యాంగంలో మహాత్మా గాంధీ ఆలోచనలు ప్రతిబింబించేలా శ్రీ మొసలికంటి తిరుమలరావు కృషి చేస్తే.. ఆస్తి హక్కు, జమీందారీ వ్యవస్థ రద్దు గురించిన చర్చలో కళా వెంకటరావు ప్రముఖంగా పాల్గొన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. నీలం సం జీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు, రాజా శ్వేతా చలపతి రామకృష్ణరంగారావు రాజ్యాంగ రూపకల్పనలో అందిం చిన సహకారాన్ని మరువలేమని ముఖ్యమంత్రి అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి బాధ్య త వహించిన నాయకులను దార్శనికులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె రఘు రామకృష్ణరాజు, రాష్ట్ర శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర పాల్గొన్నారు.

## పిజెఆర్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరంజీ

### చివరిశ్వాస వరకు కార్మికుల కోసమే పరితపించారు

### నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొంతమంది రాజకీయ నాయకులే ప్రజల గుండెల్లో చిరంజీవిగా ఉంటారని, ఆ జాబితాలో పిజెఆర్ ముందు వరుసలో ఉంటారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పిజెఆర్(పి.జనార్ధన్ రెడ్డి) అంటే పేరు కాదు, ఒక బ్రాండ్ అని రాష్ట్ర మంత్రి అన్నారు. శనివారం పిజెఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ కూడలిలోని ఆయన విగ్రహానికి ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పిజెఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదలు, కార్మికుల పక్షపాతిగా చివరి శ్వాస వరకు వారి కోసమే తపించారని కొనియాడారు.

చివరి వరకు వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే శ్వాసగా బతికారు. సిఎల్పీ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. నా ప్రాంతం నా ప్రజలే ముఖ్యం అంటూ సొంత పార్టీ సిఎం పైనే ధిక్కార స్వరం వినిపించారు. ఎంతో మందికి రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి, పెద్దపెద్ద నాయకులుగా తయారు చేశారని గుర్తు చేసుకున్నారు. పిజెఆర్ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, పిజెఆర్ కుమార్తె విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పంటల సర్వే పకడ్బందీగా చేయండి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల సర్వే పకడ్బందీగా జరగాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు బంధు, పంటల బీమా, పంటల ఆరోగ్యస్థితి, మొక్కల ఎదుగుదల, చీడపీడలను ఆరంభంలోనే గుర్తించడం, వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేయడంలో కచ్చితత్వం ఉంటుందన్నారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రైతుభరోసాకు సంబంధించిన పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. సాగు చేసిన భూములను వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతువారీ నమోదు చేయడం జరుగు తుందన్నారు. దానితోపాటు, పథకం అమలులో కచ్చితత్వం కోసం శాటిలైట్ డేటాలో గ్రామాల, సర్వేనెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం అందుబాటులో ఉంటుందని చెప్పారు. సాంకేతిక కమిటీ ఈ సర్వే నివేదికలన్నింటినీ పరిశీలించి మంత్రివర్గఉపసంఘం నిర్ణయం మేరకు, కేబినెట్ ఆమోదానికి పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



వరల్డ్‌కప్ జట్టుకు ఎంపికైన త్రిష, ధ్రుతిని సన్మానిస్తున్న హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తదితరులు

## త్రిష, ధ్రుతిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### జాతీయ జట్టులో తెలంగాణ క్రికెటర్ల సంఖ్య మరింత పెంచేందుకు కృషి : హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఐసీసీ మహిళల అండర్19 టీ20 వరల్డ్‌కప్‌కు ఇండియా నుంచి ఎంపికైన తెలంగాణ క్రికెటర్లు జి.త్రిష, కె.ధ్రుతిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఘనంగా సన్మానించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో ఈ ఇరువురుని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌కు ఇద్దరు తెలంగాణ క్రికెటర్లు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. వీరు ఈ స్థాయికి చేరుకోవడానికి వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పడిన శ్రమ మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. వర్ధమాన క్రికెటర్లు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జాతీయ జట్టులో, డబ్ల్యూపీఎల్ (మహిళల ప్రీమియర్ లీగ్)లో మరింత మంది తెలంగాణ క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించేలా తమ కార్యవర్గం కృషి చేస్తోందని చెప్పారు. వరల్డ్‌కప్ లో ఆడి వచ్చాక ఈ ఇరువురు ప్లేయర్లకు నగదు బహుమతి ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్, ఐసీఏ సభ్యురాలు వంకా రోమ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన సర్వేయర్

**దమ్మపేట ఏజెన్సీ, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఓ రైతు వద్ద నుండి సర్వేయర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన దమ్మపేట మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని ఓ రైతు పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ భూమి సర్వే చేయడం కోసం దమ్మపేట మండల సర్వేయర్ గా పనిచేస్తున్న మెరుగు వెంకటరత్నం రైతు భూమి సర్వే చేయడానికి తాత్యరం చేస్తున్నాడు. రైతు సర్వేయర్ నుభూమి సర్వే చేయాలని కోరగా నీ భూమి సర్వే చేయాలంటే అందుకు రూ. 1.50,000 నగదు డిమాండ్ చేశాడు. సదరు రైతు అందుకు అంగీ కారం తెలిపి ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ వారి సహాయంతో శనివారం రైతు సర్వేయర్‌కు మొదటి విడతగా రూ. 50,000 నగదు తెచ్చానని మండల కార్యాలయం వద్ద వేచి ఉన్నానని తెలిపారు. సర్వేయర్ వెంకట రత్నం నగదు తీసుకొని సత్తుపల్లి మార్గంలోని గాంధీనగర్ ఇటుక బట్టీ వద్దకు రావాలని సదరు రైతు ను కోరారు. ఆ నగదు తీసుకొని ఆయన చెప్పిన ప్రదేశానికి రైతు వెళ్లారు. ఆ నగదును సర్వేయర్ రైతు వద్ద నుండి తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ బృందం ఒక్కసారిగా దాడి చేసి సర్వేయర్ మెరుగు వెంకటరత్నం ను నగదుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ రమేష్ తెలిపారు



సర్వేయర్ వెంకటరత్నం

## బడుగుల గళం పిజెఆర్

### నివాళులర్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు28:** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని



ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పనిచేసిన ఆయన నిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సిఎం తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులు అనుభవాన్ని జోడించి పనిచేయాలి

### పాఠశాల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** విద్యశాఖ ఆకాంక్షలను అందుకోవడానికి ప్రధానోపాధ్యాయులు వారి ఉన్నతమైన అనుభవాన్ని జోడించి పనిచేయాలని పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి కోరారు. పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో సమగ్రశిక్ష అదనపు పథక సంచాలకులు రాధా రెడ్డి, సంయుక్త సంచాలకులు పి రాజీవ్, బి వెంకట నరసమ్మతోపాటు సమగ్ర శిక్ష రాష్ట్ర సమన్వయ కర్తలు పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తిని గర్వంగా ప్రకటించుకొని వృత్తికి పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని పిఎంశ్రీ పాఠశాలలు దేశంలోనే అగ్రస్థాయిలో నిలవాలని.. దానికి ప్రధానోపాధ్యాయులు సంవత్సర వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేయబోయే అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్స్, గ్రంథాలయాలు మొదలైనవి నిరంతరం పిల్లలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. హరిత పాఠశాల భావనను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ .. వివిధ పాఠశాలలు తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు. దేశం అభివృద్ధి చెందడానికి పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలు తెలిసికొని వారి అభ్యున్నతి కొరకు ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం చేయాలని సూచించారు. పాఠశాలలకు కేటాయించబడిన బడ్జెట్‌ను చక్కగా వినియోగించు కోవాలని సూచించారు. పాఠశాల నిధులను పారదర్శకంగా, గుణాత్మకంగా ఖర్చుపెట్టాలని, పీఎంశ్రీ కార్యక్రమాలను ప్రతిభావంతంగా నిర్వహించాలని సూచించారు.

## బాండ్ల రూపంలో రూ.10 వేల కోట్ల సేకరణ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయల సంస్థ 10 వేల కోట్ల రూపాయల మేర రుణం సేకరించింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ద్వారా సెక్యూరిటీ బాండ్లను విడుదల చేసి ఈ రుణాన్ని సమకూర్చుకుంది. ఈ బాండ్లను మూడేళ్ల నుండి పదేళ్ల కాల వ్యవధితో విడుదల చేసింది. ఇటీవల ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు 400 ఎకరాల భూమిని బదిలీ చేసింది. అయితే ఈ భూమిని సెక్యూరిటీగా చూపించి బాండ్లను విడుదల చేసినట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది. ఇక ఈ రుణం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న పెట్టుబడి సాయం నిమిత్తం రైతు భరోసా పథకానికి, అలాగే రైతు కూలీలకు 12 వేల రూపాయల చొప్పున భృతి కింద ఇవ్వనున్న ఆర్థిక సాయానికి వినియోగించనుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.




ప్రసంగిస్తున్న సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ కట్కర్

## రెండు విప్లవ స్రవంతుల ఏకంతో ఉద్యమానికి మరింత బలం

### సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ అధికారప్రతినిధి దర్శన్ సింగ్ కట్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 28, ప్రభాతవార్త:** దేశానికి ఫాసిస్టు ప్రమాదం పొంచివున్న సమయంలో విప్లవకారులందరూ ఐక్యం కావాలి. రెండు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభ శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సభకు ముందు రాష్ట్రవ్యాప్తంగా హాజరైన న్యూడెమోక్రసీ పార్టీల శ్రేణుల ఆధ్వ ర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం న్యూడెమోక్రసీ పార్టీ అరుణపతాకాన్ని పార్టీ సీనియర్ నాయకుడు వక్కవంతుల కోటేశ్వరరావు ఎగురవేశారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్‌కట్కర్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో రెండు పార్టీల ఐక్యత ప్రయత్నాలు జరిగాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన రెండు విప్లవ స్రవంతులు ఐక్యం కావడం విప్లవ ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందన్నారు. దేశప్రజల మధ్య సోదరభావాన్ని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఫాసిస్టు శక్తులు దెబ్బతీస్తున్నాయన్నారు. బిజెపి పాలన కాలమంతా కార్పొరేట్లకు కొమ్ముగాసి పేద ప్రజలపై పన్నుల భారం వేయడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా దాడిని కొనసాగిస్తుందన్నారు. దీనిని నిలువరించాల్సిన ఇండియా కూటమి దృఢంగా నిలబడలేక పోతుందన్నారు. రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీనం విప్లవ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ స్ఫూర్తితో బలమైన పోరాటాలను నిర్మిస్తామన్నారు. అంతిమంగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధిస్తామన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర నాయకులు వై.సాంబశివరావు, జేవి చలపతిరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పి. ప్రసాద్, కే గోవర్ధన్,జి. ఝాన్సీ, వి సంధ్య, ఆవునూరి మధు, సిఎస్ సాగర్ మాట్లాడుతూ ప్రజా పోరాటాల పునాదిగా ఏర్పడిన న్యూడెమోక్రసీ పార్టీ అనేక పోరాటాల్లో పాల్గొన్నదన్నారు.

## బిసిలకు వద్దు.. లిక్కర్ దందాగాళ్ల నాయకత్వం

### దేశానికి కులగణనలో తెలంగాణ రోల్‌మోడల్

### బడుగులకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే రాహుల్ ధ్యేయం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మా బిసిలకు లిక్కర్ దందాగాళ్ళనాయకత్వం వద్దని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఖరాఖండిగా త్రోసిపుచ్చారు. సిఎల్‌పి కార్యాలయంలో శనివారం మీడియాతో ఆది శ్రీని వాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని వెనుకబడిన తరగతుల జనంతో అసలు కవితకు ఏం సంబంధం? అని ఆయన ప్రశ్నించారు. బీసీలపైన మొసలికన్నీరు కార్చుతూ కపట ప్రేమ కవిత చూపిస్తోంది అణగారిన వర్గాల ప్రజలు ఎవరు కూడా ఆమె మాటలు నమ్మరని ఆయన అన్నారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముంది? సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉంది అని ఆత్మవిశ్వాసం వ్యక్తంచేశారు. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటాం.కానీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీ ల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు,కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదు అని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీసీ ల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని ఆయన నిలదీశారు. దేశానికి కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా మారింది అని ఆయన అన్నారు. బీసీలకు స్థానిక సంస్థ ల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా రాహుల్ గాంధీ సూచనలతో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని ఆయన మరోసారి గుర్తుచేశారు. గిరిజనులు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ గతంలోనే బీసీ ల గురించి ఎందుకు మాట్లాడలేదు అని నిలదీశారు.పదేళ్లలో బీసీ లను ఏనాడు పట్టించుకోలేదు. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదు. బీసీ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పొరేషన్ల ను నిర్వీర్యం చేశారు. బీసీలకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారుని గతపాలనను ఆయన విమర్శించారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ఆదిశ్రీను ఎద్దేవా చేవారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదు?అని ఆయన ప్రశ్నించారు. కులగణన పైన అసెంబ్లీలో జరిగిన చర్చలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు ఎందుకు పాల్గొనలేదు? సామాజిక, ఉపాధి, విద్యా,రాజకీయంగా బీసీ వాటా కులగణన తో తేలిపోతుంది..దానికి అనుగుణంగా వాటా దక్కుతుంది. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదుని ఆయన కొట్టిపడేశారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆదిశ్రీను ఆపాదించారు. 3వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారు,నిజానికి సభ నిర్వహించడానికి నువ్వెవరు? అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.

## నేడే కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణం



అలయంలోని స్వామివారు

### ముస్తాబైన మల్లన్న అలయం

### భారీ ఏర్పాట్లు.. పటష్ట పోలీసు బందోబస్తు

**కొమురవెల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ అధికారులు, అలయ ధర్మ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ నెల 29న అదివారం 10.45 నిమి షాలకు దేవాల యం ఆవణలో తోటబావి వద్ద స్వామి వారి కల్యాణాన్ని నిర్వహిం చడానికి భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అంగరంగ వైభవంగా అలంక రించారు. మల్లన్న కల్యాణం జరుగనుండడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కల్యాణాన్ని వీక్షించడానికి మూడెకరాల స్థలంలో కల్యాణ వేదికతోపాటు భక్తుల సౌకర్యార్థం చలవ పందిళ్లను ఏర్పాటు చేశారు. కల్యాణానికి రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు హాజరు కాను న్నారు. కల్యాణానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, హాజరు కానున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిం చడానికి ఆలయ నిర్వహకులు నిమగ్న మయ్యారు. గర్భాలయం నుంచి ఉత్సవవిగ్రహాలను 30 కిలోలతో తయారుచేసిన వెండి సింహాసనంపై ఊరేగింపుగా కల్యాణ వేదిక అయిన తోటబావి వద్దకు తీసుకొస్తారు. కల్యాణంలో స్వామివారి తరపున పడిగన్నగారి వంశస్తులు, అమ్మవార్ల తరపున మహాదేవుని వంశస్తులు పాల్గొంటారు. కార్యక్రమానికి ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇఒ బాలాజీ తెలిపారు.

**పటిష్టమైన బందోబస్తు**

మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం ఈనెల 29న నిర్వహిస్తుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బందోబస్తును సెక్టార్లుగా విభజించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ స్థలాలను ఏర్పాటు చేశారు. దేవాలయం ఆవరణలో సీసీ కెమోరాలతో పట్టిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. మల్లికార్జునస్వామి వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య కొమురవెల్లి దేవాలయానికి చేరుకున్నారు. ఆదివారం వేకువజామున ఆలయవర్గాలు నిర్వహించే దృష్టికుంభాల కార్యక్రమంలో స్వామిజీ పాల్గొనడంతోపాటు మల్లికార్జునస్వామి వారి తొలి దర్శనాన్ని చేసుకోనున్నారు.

## శ్రీకృష్ణ కమిషన్‌తో పార్టీలను ఏకం చేసిన మన్మోహన్‌సింగ్

### మాజీ ప్రధానికి భారతరత్న ఇవ్వాలి

### సిఎల్‌పి మీడియా హాలులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన శ్రీ కృష్ణ కమిషన్ ఏర్పాటుతో పార్టీలను బంధించినట్లు అయిందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం సిఎల్‌పి మీడియా హాలులో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని కితాబు ఇచ్చారు. ఏక మొత్తంలో లక్ష రూపాయల వరకు రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనే అని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కు ఉపాధి కలుగుతుంది అంటే ఆయన తీసుకొచ్చిన జాతీయ ఉపాధిహామి పథకం కార్యక్రమం వల్లే అని వివరించారు. ఆహార భద్రత,ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారు. పాలనలోపారదర్శకత కి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్‌సింగ్‌కు దక్కుతుందని జీవన్‌రెడ్డి అన్నారు. దేశ బంగారు నిలువలు ప్రపంచ బ్యాంకు వద్ద కుదవ పెట్టే పరిస్థితి నుంచి ఆర్థిక వ్యవస్థను మన్మోహన్ సింగ్ గట్టెకించారు..మెట్రో రైల్ హైదరాబాద్ కి వచ్చిన దాంట్లో నాటి ప్రధాని పాత్ర ఉంది.దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్దరించిన ఘనత మన్మోహన్ సింగ్.మన్మోహన్ సింగ్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని మోడీ నీ కాంగ్రెస్ పక్షాన కోరుతున్నాం అని ఆయన అన్నారు.పీవీ గౌరవం తెలుగు జాతికి గౌరవంను ఎవరు తగించేది కాదు అని జీవన్ అన్నారు. మన్మోహన్‌సింగ్‌ను గౌరవించడం అంటే పీవీ నరసింహారావును గౌరవించడమేనన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని అభివర్ణించారు. హైదరాబాద్ లో ఐటి ఖ్యాతి పెంచడం, తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని ఆయన 2014 విభజన నాటి రాజకీయ పరిణామాలను వివరించారు.

## రైతుల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

### జమిలి ఎన్నికల పేరుతో బిజెపి కుట్ర




ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త :** రైతుల పక్షాన పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా మొదటిరోజు ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరాస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు సిపిఎం వ్యతిరేకమన్నారు. ఫార్మా కంపెనీలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలకు ఎక్కడ ఆపద వచ్చినా అక్కడ ఎర్రజెండా దీమా వ్యక్తంచేశారు. అదేవిదంగా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ దేశాన్ని శాశ్వతంగా తామే ఏలాలనే ఉద్దేశంలోనే ఈ జమిలీ ఎన్నికల బిల్లును తీసుకవస్తున్నారని, అదేవిధంగా అదానీ, అం బానీలకు దేశ సంపదను దోచి పెడుతు న్నారని విమర్శించారు. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నప్పటి నుండి మోడీ, అదానీ ప్రాణస్నేహితులని అందుకే అతన్ని సమర్ధిస్తూ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పా టై యేడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీ లను ఎన్ని అమలు చేశారన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన తరువాత ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10వేలు కూడ ఆపివేశారని ప్రభుత్వంపై ఆగ్రహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు మహిళలకు ఇస్తామన్న రూ.2500, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రూ.2లక్షల రుణమాఫి, నిరుద్యోగ భృతి, కౌలు రైతులకు ఆర్థిక సాయం, బిసి డిక్లరేషన్, ఎస్సి,ఎస్టీలకు పోడుభూముల పట్టాలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, నరసింహారావు, పోతినేని సుదర్శన్,సీనియర్ నాయకులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న 'సంక్రాంతికి వస్తున్నాం'

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగల్ గోదారి గట్టు గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టులో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ మీను కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్ర స్థానంలో ఉంది. మేకర్స్ థర్డ్ సింగల్ బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 30న పొంగల్ సాంగ్‌ని రిలీజ్ చేయనున్నారు. సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ కలర్ ఫుల్, సిగ్నేచర్ డ్యాన్స్ మూమెంట్‌తో కనిపించడం అదిరిపోయింది. ఈ సాంగ్ కోసం భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్‌ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నంబర్‌ని కంపోజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ స్వయంగా ఈ పాట పాడటం బిగ్గెస్ట్ ఎట్రాక్షన్. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నంబర్‌కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది. ఈ చిత్రంలో వెంకటేష్ ఎక్స్ పోలీస్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా, మీనాక్షి చౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. దిల్ రాజు సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమా టోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడ క్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్రలిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్.



## 'ఓ చెలియా మూవీ ఫస్ట్ లుక్ లాంచ్

ఎస్ ఆర్ ఎస్ క్రియేషన్ పతాకం పై నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య హీరో హీరోయిన్లుగా నాగ రాజశేఖర్ దర్శకత్వంలో రూపా శ్రీ, చంద్రమోళి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఓ చెలియా. ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను జూబ్లీహిల్స్ రోడ్డునెం 5లో ఉన్న హైరిస్‌స్టుడియోలో నటులు కుడితి శ్రీనివాస్, సతీష్ సారిపల్లె చేతులు మీద ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ రూపశ్రీ అండ్ చంద్రమోళిమాట్లాడుతూ, ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పైన ఈ మూవీ నీ నిర్మిస్తా ఉన్నాం. ఈ ఓచెలియా సినిమాకి డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి చాలా కష్టపడ్డారు. అంతా తానే చూసుకొంటూ ఎక్కడ రాజీపడకుండా టైం వేస్ట్ చేయకుండా మంచి టీం నీ సెలెక్ట్ చేసుకొని అనుకొన్న రీతిలో ఔట్పుట్ తీసు కొచ్చారు అన్నారు. డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొడ్యూసర్ చంద్రమోళి ఓ చెలియా స్టోరీ లైన్ విని చాలా బాగా ఉంది అని తన ఫ్రెండ్ సహకారంతో ఈ సినిమానీ నిర్మించారు. ఎక్కడ రాజీపడకుండా మంచి ఔట్‌పుట్ కోసం బాగా సపోర్ట్ చేశారు. హీరో నాగ ప్రణవ్ తను డాక్టర్‌గా చదువుతూ యాక్టింగ్ అంటే ఎంతో ఫ్యాషన్‌తో తన మొదటి సినిమా అయినా కొత్త యాక్టర్ లా కాకుండా ఒక సీనియర్ యాక్టర్ లా సింగిల్ టేక్‌లో డైలాగ్స్ చెప్పడం గానీ, డ్యాన్స్‌లో స్టెప్స్ గానీ, ఫైట్స్ గానీ ఈజీగా సింగిల్ టేక్‌లో చేస్తూ ఫుల్ ఎనర్జీతో చాలా బాగా చేశాడు అన్నారు. హీరోయిన్ కావేరి కర్ణిక మాట్లాడుతూ, నాకు హీరోయిన్‌గా ఛాన్స్ ఇచ్చిన డైరెక్టర్ శేఖర్ సార్‌కి నా కృతజ్ఞతలు. ఈ ఓ చెలియా సాంగ్స్ చాలా చాలా భాగా ఉన్నాయి. ఇందులో నన్ను కెమరామెన్ సార్ చాలా అందంగా చూపించారు. మా హీరో నాగ ప్రణవ్ మొదటి సారి యాక్టింగ్ చేస్తునట్టు అనిపించదు. ఎంతో భాగా చేశారు. నాతో పాటు ఆక్ట్ చేసిన ఆర్టిస్టు లందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. హీరో నాగ ప్రణవ్ మాట్లాడుతూ, తెలుగు సినిమాకి నాకి సరైన కథ కోసం ఎదురుచూస్తున్న టైమ్‌లో వచ్చింది ఓ చెలియ చాలా అద్భుతమైన లవ్ స్టోరీనీ డైరెక్టర్ రెడ్డి సార్ చెప్పారు అన్నారు. సీనియర్ యాక్టర్ అజయ్ ఘోష్ ఇందులో ఇండస్ట్రీలో ఇప్పటి వరకు చేయని వెరైటీ స్పెషల్ రోల్ చేస్తున్నారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. కుడితి శ్రీనివాస్, సతీష్ చాలాబాగా సపోర్ట్ చేశారు. మా ఇంకో హీరోయిన్ ఆధ్య ఎంతో బాగా ఆక్ట్ చేసింది అన్నారు. కుడితి శ్రీనివాస్ మాట్లాడుతూ, డైరెక్టర్ నాగ రాజశేఖర్ రెడ్డి నాకు మంచి రోల్ ఇచ్చారు. ఓ చెలియా స్టోరీ లైన్ చాలా భాగా ఉంది అని ఎక్కడ సీన్ విష యంలో కాంప్రమైజ్ అవ్వకుండా ఔట్పుట్ వచ్చేంత వరకు నీట్‌గా ఎక్స్‌ప్లయిన్ చేసి ఔట్పుట్ రాబట్టుకొనేవాడు అని డైరెక్టర్ గురించి చెప్పారు. స్టోరీ లైన్ చాలా భాగా ఉంది. నాకు హీరోయిన్‌గా సక్సెస్ ఇస్తాది అని గెట్టి నమ్మకం ఉంది. ఇందులో



## కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49'

శాండల్‌వుడ్ గోల్డెన్ స్టార్ గణేష్, తన మూవీ కృష్ణం ప్రణయ సఖి ఇటీవల 100 రోజులు జరుపుకున్న థియేట్రికల్ బ్లాక్‌బస్టర్ విజయంతో దూసుకుపోతున్నాడు. ఇప్పుడు ఆయన తన అభిమానులకు ఎక్సయిటింగ్ వార్తను అందించారు. గణేష్ అప్ కమింగ్ కన్నడ చిత్రం 'పిఎంఎఫ్49' కోసం ప్రతిష్టాత్మకమైన తెలుగు నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కోలాబ్రెట్ అవుతున్నారు. కార్తికేయ 2, వెంకీ మామ, ఓ బేబీ, ధమాకా న్యూసెన్స్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లను అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుగు చిత్ర పరిశ్రమకు గణనీయమైన సహకారం అందించింది. 'పిఎంఎఫ్49'తో, వారు గణేష్ లీడ్ రోల్‌లో గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించడం ద్వారా కన్నడ సినిమా పట్ల తమ నిబద్ధతను చాటారు. టీజీ విశ్వప్రసాద్ నేతృత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ హై క్యాలిటీ స్టోరీ టెల్లింగ్, అత్యాధునిక నిర్మాణం ద్వారా కన్నడ సినిమాను మరో లెవల్‌కి తీసుకు వెళ్లడానికి అంకిత భావంతో ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ కన్నడ సినిమా అపారమైన సామర్థ్యాన్ని ఒక బిగ్ స్టేజ్‌పై ప్రెజెంట్ చేయాలనే వారి లక్ష్యాన్ని తెలియజేస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ బి. ధనంజయ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం యూనిక్ అండ్ లార్జ్ దెన్ లైఫ్ స్టోరీగా వుండబోతోంది. నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఈసినిమా టైటిల్, నటీనటులు, ఇతర సాంకేతిక వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు.



## 'డ్రింకర్ సాయి' సక్సెస్ మీట్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 27న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరణతో విడుదలైన అన్ని చోట్ల విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. డ్రింకర్ సాయి సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టర్ రాజేశ్ వుల్లి మాట్లాడుతూ, మా డ్రింకర్ సాయి సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. నేను నా ఫ్యామిలీతో కలిసి ఈ మూవీ చూసేందుకు థియేటర్ కు వెళ్లాను. మూవీ క్లైమాక్స్‌లో మా వైఫ్ ఎమోషనల్‌గా ఫీలై ఏడవటం చూశాను. మా మూవీ యూత్‌తో పాటు మహిళలకు బాగా నచ్చుతోంది. మా మూవీని మరింతగా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు వస్తున్న టాక్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. డీవోపీగా నాకు డ్రింకర్ సాయి సినిమా మంచి పేరు తీసుకొచ్చింది. మా నాన్న ఫోన్ చేసి మూవీ చాలా బాగుంది, గర్వంగా ఉంది అని చెప్పారు. మహిళలు మా మూవీకి బాగా కనెక్ట్ అవుతున్నారు. ఇలాంటి మంచి చిత్రాలకు మీరు ఇంకాస్త ఆదరణ ఇస్తే మరిన్ని చిన్న చిత్రాలు రూపొందే అవకాశం ఉంటుంది. మరో 40, 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు వస్తాయి. మూవీ చూడని వారు థియేటర్స్ కు వెళ్లి డ్రింకర్ సాయి సినిమా చూడాలని కోరుతున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మాట్లాడుతూ, డ్రింకర్ సాయి సినిమాకు మేము ఆశించినట్లే మంచి రెస్పాన్స్ వస్తోంది. నా ఫ్రెండ్, డైరెక్టర్ కిరణ్‌కు కంగ్రాట్స్, అలాగే టీమ్ అందరికీ నా విశెస్ చెబుతున్నా. ఈ సినిమాను ఎంతవరకు ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలో అంత వరకు మా ప్రొడ్యూసర్స్ ప్రయత్నం చేశారు. డే 1 మంచి ఓపెనింగ్స్ వచ్చాయి. సినిమా చూసిన ఆడియెన్స్ వాళ్లంతట వాళ్లే వచ్చి మేము మా రెస్పాన్స్ చెబుతాం అని ముందుకొస్తున్నారు అన్నారు. ప్రొడ్యూసర్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను ఈ మూవీకి ప్రొడ్యూసర్ అయినా ఫస్ట్ టైమ్ మీడియా ముందుకు వస్తున్నాను. భారత సేవా సహకార ఫోరమ్ అనే సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నా. లాక్ డౌన్ లో నేను చేసిన సేవలకు మాస్క్ మ్యాన్ ఆఫ్ ఇండియా అనే అవార్డ్ వచ్చింది. పద్మశ్రీ పురస్కారానికి ఫైనల్ లిస్ట్ దాకా నా పేరు వెళ్లింది. ఇలాంటి నేపథ్యమున్న నేను డ్రింకర్ సాయి టైటిల్ తో సినిమా చేసినప్పుడు కొందరు మిత్రులు సందేహాలు వెలిబుచ్చారు. కానీ ఈ సినిమా ద్వారా ఒక మంచి సందేశాన్ని ఇస్తున్నామని వారికి చెప్పాను అన్నారు.





మృణాల్ ఠాకూర్ నయా లుక్

## 'డ్రీమ్ క్యాచర్' ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్

ప్రశాంత్ కృష్ణ, అనీషా ధామ, శ్రీనివాస్ రామిరెడ్డి, ఐశ్వర్య హోలక్కల్, తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా డ్రీమ్ క్యాచర్. ఈ చిత్రాన్ని సీయెల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శకుడు సందీప్ కాకుల రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "డ్రీమ్ క్యాచర్" సినిమా జనవరి 3న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రణీత్ గౌతమ్ నందా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాకు వర్క్‌చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్ కు థ్యాంక్స్. ట్రైలర్ చూశారు కదా మీకు బాగా నచ్చిందని ఆశిస్తున్నాం. జనవరి 3న మామూవీని థియేటర్స్‌లో చూసి ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాఅన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన వెంకటేష్ మాట్లాడుతూ డ్రీమ్ క్యాచర్ సినిమాలో ర్యాప్ సాంగ్ చేయాలన్న ఆలోచన సందీప్ ఇచ్చాడు. ఈ పాటకే కాదు మొత్తం సినిమా అంతా చాలా ఫ్రీడమ్ ఇచ్చి తన టెక్నీషియన్స్‌తో వర్క్ చేయించుకున్నారు. ఎడిటింగ్ టైమ్‌లో ఈ సినిమాను వందసార్లు చూశాను. ప్రతిసారీ కొత్తగా అనిపించింది. ఆర్టిస్టులు ప్రశాంత్, అనీషా, శ్రీనివాస్ బాగా నటించారు. అన్నారు. ట్రైలర్ మ్యూజిక్ చేసిన సిద్ధార్థ్ కాకుల మాట్లాడుతూ ట్రైలర్‌లో ఒక మంచి బీట్ తో లౌడ్ గా మ్యూజిక్ వినిపించే సాంగ్ కావాలని సందీప్ అడిగాడు. అలా ఈ ర్యాప్ సాంగ్ చేశాం. ఈ పాట మీ అందరికీ నచ్చుడం హ్యాపీగా ఉంది అన్నారు. యాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో నిఖిల్ అనే క్యారెక్టర్‌లో నటించాను. ఈపాత్రలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సందీప్‌కు థ్యాంక్స్. జనవరి 3న మీరంతా థియేటర్స్‌కు వచ్చి తప్పకుండా మూవీ చూస్తారని కోరుకుంటున్నా అన్నారు. యాక్టర్ శ్రీనివాస్ రామిరెడ్డి మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ సినిమాలో కార్తీక్ అనే క్యారెక్టర్ చేశాను. మనమంతా జీవితంలో ఏదో ఒక సందర్భంలో జరిగిన ఇన్సిడెంట్‌లో స్ట్రక్ అయి పోయి ఉంటాం. ఆ ఘటన జరిగినప్పుడు మనసులో ఒక సంఘర్షణ మొదలవుతుంది. అలా తన జీవితంలో జరిగిన ఓ ఘటన ప్రభావం నుంచి బయటపడేందుకు హీరో ఎలా ప్రయత్నించాడు అనేది ఈ సినిమాలో ఆసక్తికరంగా మా దర్శకుడు సందీప్ తెరకెక్కించాడు. ఆయన ప్రతి ఫ్రేమ్‌ను డీటెయిల్డ్‌గా తెరకెక్కించారు. ఎడిటింగ్‌లో అనేక వెర్షన్స్ చేశాడు. ఇలాంటి పర్ఫెక్ట్ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీని మీరంతా సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నా. అన్నారు. యాక్ట్రెస్ అచ్యస సిన్హా మాట్లాడుతూ, డ్రీమ్ క్యాచర్ లాంటి గొప్ప చిత్రంలో భాగమవడం సంతోషంగా ఉంది.




## 'విడాముయర్చి' నుంచి లిరికల్ సాంగ్

అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం "విడాముయర్చి". ఈ సినిమా వచ్చే 2025 సంక్రాంతికి విడుదలవుతున్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన విడాముయర్చి సినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళుతూ మేకర్స్ ఈ మూవీ నుంచి సవదీక అనే ఫాస్ట్ బీట్ ఎనర్జిటిక్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన తనదైన శైలిలో మరో సూపర్బ్ ట్యూన్‌తో సవదీక సాంగ్‌ను కంపోజ్ చేశారు. ఆంథోని దాసన్ పాడిన ఈ పాటను అరివు రాశారు. స్టార్ హీరోలతో భారీబడ్జెట్ చిత్రాలను, వైవిధ్యమైన చిత్రాలతో యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ సినిమాలను నిర్మిస్తోన్న ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జి.కె.ఎం.తమిళ్ కుమరన్ నేతృత్వంలో సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. యాక్షన్ కింగ్అర్జున్, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, రెజీనా కసండ్ర, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు. కోలీవుడ్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతాన్ని అందిస్తుండగా ఓం ప్రకాష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా, ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహరసుతన్ (వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒతమిల్), నాయుడు సురేంద్ర కుమార్ ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ తెలుగు) సినిమాలో భాగమయ్యారు.




## పింక్ శారీలో శ్రీలీల అల్లరి

ప్రస్తుతం టాలీవుడ్‌లో ఉన్న యంగ్ హీరోయిన్స్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరు అంటే చాలామందికి టక్కున గుర్తొచ్చే పేరు శ్రీలీల. క్రిస్మస్ సందర్భంగా ఇతర ముద్దుగుమ్మల లాగానే శ్రీలీల కూడా కొన్ని స్పెషల్ ఫోటోలు షేర్ చేసింది. పింక్ శారీలో ఉన్న ఫోటోలు షేర్ చేస్తూ నేనే మీ గిఫ్ట్‌ను అంటూ ఫ్యాన్స్‌ను ఆటపట్టించింది. ఇక సినిమాల విషయానికొస్తే.. 2023 చివరి నుండి 2024 మొదటి వారం ప్రతీ నెలా శ్రీలీల నటించిన ఒక సినిమా విడుదల అవుతూ వచ్చింది. తాజాగా పుష్ప 2లో కిస్సిక్ అనే ఐటెమ్ సాంగ్ చేసి మళ్లీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిపోయింది శ్రీలీల. ప్రస్తుతం శ్రీలీల నటించిన దాదాపు మూడు సినిమాలు ఒకే సారి విడుదలకు సిద్ధమవుతున్నాయి.



## 'మార్కో' ట్రైలర్ విడుదల

తెలుగులో పలు సూపర్ హిట్ చిత్రాలలో నటించిన ట్యాలెంటెడ్ మలయాళ యాక్టర్ ఉన్ని ముకుందన్ తన లేటెస్ట్ చిత్రం మార్కోతో బ్లాక్ బస్టర్ సాధించాడు. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు, మార్కో డిసెంబర్ 20న మలయాళ థియేటర్‌లలోకి వచ్చిన భారీ బడ్జెట్ చిత్రం. విడుదలైన తర్వాత ప్రేక్షకులు విమర్శకుల ప్రశంసలను అందుకుని ఘన విజయం సాధించింది. ముఖ్యంగా ఉన్ని ముకుందన్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ప్రత్యేక ప్రశంసలు వచ్చాయి. చిత్రం గ్రిప్పింగ్ యాక్షన్ సన్నివేశాలు, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, పవర్ ఫుల్ మ్యూజిక్, మొత్తం టెక్నికల్ కు ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడు ఈ బ్లాక్ బస్టర్‌ను జనవరి 1న తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది ఎన్వీఆర్ సినిమా. తాజాగా విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ మార్కో ఇంటెన్స్ బ్లడ్ షెడ్ వరల్డ్‌లోకి ఒక గ్లింప్స్‌గా హీరో యాక్షన్‌ప్యాక్డ్ జర్నీని హైలైట్ చేస్తుంది. అది అతని గతాన్ని మనుగడ కోసం హై స్టేక్ బాటిల్‌లో అతను ఎదుర్కోవాల్సిన అనేక మంది శత్రువులను కూడా ప్రజెంట్ చేస్తోంది. ఉన్ని ముకుందన్ టైటిల్ రోల్‌లో అదరగొట్టారు, ముఖ్యంగా సినిమా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలలో ఆకట్టుకున్నాడు. అతని పాత్ర సినిమాకు మెయిన్ స్ట్రెంత్‌లో ఒకటి. ఈ చిత్రంలో సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రలు పోషిస్తున్నారు. చంద్రు సెల్వరాజ్ స్టైలిష్ సినిమాటోగ్రఫీ చిత్రాన్ని విజువల్ ఫీస్ట్‌గా మార్చింది. కెజిఎఫ్, సలార్ ఫేం రవి బస్రూర్ ఇంటెన్స్ స్కోర్‌తో యాక్షన్‌ని ఎలివేట్ చేశాడు. షమీర్ మహమ్మద్ ఎడిటింగ్ నెరేటివ్ వేగంగా సాగేలా చేసింది. ట్రైలర్ తెలుగు ప్రేక్షకులలో సంచలనాన్ని సృష్టించింది, సినిమా గ్రిప్పింగ్ కంటెంట్ విశేషంగా ఆకట్టుకుని హైలీ యాంటిసిపేటెడ్ రిలీజ్‌గా ఆడియన్స్ ముందుకు వస్తోంది. నటీనటులు: ఉన్ని ముకుందన్, సిద్దిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కథ, దర్శకత్వం: హనీఫ్ అదేని, నిర్మాత: షరీఫ్ మహమ్మద్, బ్యానర్: క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: జుమానా షరీఫ్.



## 2024 మేటి మహిళలు

కాలం.. మరో నూతన అధ్యాయాన్ని ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది. జారిపోతున్న కాలపు క్షణాలను అపురూపంగా ఒడిసిపట్టుకొని ఉన్నతంగా ఎదిగినవారు మరికొందరు... ఉదాత్తంగా జీవనాన్ని మలుచుకున్న వారు ఇంకొందరు ఆర్థిక స్థితి గతులు ఎలా ఉన్నా వెనక్కి తగ్గే పరిస్థితులు కూడా కాలానికి ఎదురు అవకాశాలు నిలిచిపోయాయి. గుర్తుచేసుకుందాం. ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం. ఆ గాథలను మరోమారు గుర్తుచేసుకుందాం.

ఎదనిండా స్ఫూర్తిని నింపుకుందాం.



# స్ఫూర్తిని నింపిన మహిళామణులు..

**డాక్టరమ్మ క్రీడా శిక్షణ ..** నిజామాబాద్ పట్టణంలోని బాలికల క్రీడానైపుణ్యాలను చూసి, వారి కోసం తన పేరుతోనే 2019లో ఫుట్‌బాల్ అకాడమినీ ఏర్పాటు చేశారు డాక్టర్ శీలం కవితారెడ్డి. ఈ అకాడమీలో 41 మంది బాలికలకు కోచ్ పర్యవేక్షణలో శిక్షణ ఇస్తున్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు ఈ అకాడమీలో ఉచిత వసతి, ఆహారం, దుస్తులు, వైద్యసేవలను అందిస్తారు. ఇతర ప్రాంతాలలో జరిగే టోర్నమెంట్లలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన ఖర్చులన్నీ చరిస్తున్నారు. ఈ అకాడమీ నుంచి జాతీయఅంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఉన్నారు.

**అమ్మాణులను కాపాడుకుంటారు..** గ్రామీణులను నిత్యం కలుపుతూ వారి సంక్షేమానికి కృషి చేస్తూ పరిష్కారాలను సూచిస్తూ మహిళా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు డాక్టర్ రుక్మిణరావు, హైదరాబాద్ వాసి అయిన ఈ సామాజిక కార్యకర్త డెక్కన్ డెవలపమెంట్ సొసైటీ ఆడైరక్టరుగానూ, వందకు పైగా మహిళా రైతు సంఘాలతో జాతీయ వేదిక 'మకం' సహ వ్యవస్థాపకురాలిగానూ ఉన్నారు. రీశక్తి పురస్కార గ్రహీత అయిన రుక్మిణీరావు ముప్పై ఏళ్లుగా గ్రామ్య రిపోర్స్ సెంటర్ ఉమెన్ తెలంగాణలోని మండలాల్లో 800 మంది మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి, అలాగే ఆడపిల్లల పెంపకం పట్ల వారి వైజరిని పునరాలోచించటానికి కృషి చేస్తున్నారు.

**అమ్మలాంటి అన్నదాత కోసం..** సాయి ప్రియా చదువుకున్నది హైదరాబాద్‌లో, పోషకాహారం దాని ప్రభావవంతమైన అంశాల గురించి చర్చించడానికి 600 మంది ప్రతినిధులతో కొలంబోలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే అవకాశాన్ని పొందింది. ఖమ్మంవాసి అయిన పగడాల సాయి ప్రియాంక తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు, కూతురికి వ్యవసాయ రంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించారు. పొంగలలోని రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న గ్రామాలలో రైతులను కలిసి సింద్రీయ వ్యవసాయ విద్యను పరిరక్షి ంచింది. ఢిల్లీలోని ఐవిలారణ (ఇండియన్ అగ్రికల్చర్ రీసర్ ఇన్ డిగ్రీ)లో పీహెచ్‌డి ఏర్పాటు. ప్రస్తుతం జహీరాబాద్ "కృషి జ్ఞాన వ్యవసాయ అగ్రికల్చర్ ఎక్సిటిన్షన్ సైంటిస్ట్‌గా పనిచేస్తోంది. విభిన్న ఆలోచనలు గల సాయి ప్రియాంక కొత్త దారిలో ప్రయాణించడమే కాదు తన తోటివారి స్ఫూర్తిగా నిలుస్తోంది.

**సవాళ్లే పట్టాలెక్కించేది...** దక్షి ణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పిసిసిఎమ్)గా భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ సీనియర్ అధికారిగా కె.పద్మజ ఈ ఏడాది ఆగస్టులో నియమితులయ్యారు. 1991 ఐఆర్ సీఆర్‌లో మొట్టమొదటి మహిళా పిసిసిఎం, ఉద్యోగంలో మహిళగా ఎదుర్కొన్న వివక్షను వివరించారు. సమస్యలు వచ్చేదే మనల్ని ధైర్యంగా ఉంచడానికి, మనకు ఏం కావాలో స్పష్టత ఉంటే ఆ పని కూడా సులువు అవుతుంది అని అన్నారు.

**'మారతాను' అనుకుంటే మారథాన్ గెలిచినట్టే! .......**
జీవనశైలిని మార్చుకోవాలన్న ఒకే ఒక ఆలోచనతో ఇండియా ఫాసిస్ట్ మారథాన్ రన్నర్గా తినకై తాను ఓ గుర్తింపును సాదించారు కవితారెడ్డి. 50 ఏళ్ల వయసులో ఆరు ప్రపంచ మారథాన్లను పూర్తి చేసి, స్టార్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అన్ని ప్రధానాలలో మాందాస్ రెన్స్‌లో పాల్గొంటున్న కవితారెడ్డి పదేళ్ల క్రితం వరకు గృహిణిగా బాధ్యతల నిర్వహణలో ఉన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కోసం జిమ్‌లో చేరి, అటు నుంచి మారదాన్ రన్నర్ దేశ విదేశాల్లో మహిళల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతున్నారు.

**అన్నీ తానై.. తానే నాన్నయి........** వ్యవసాయం చేసే తండ్రి అనారోగ్యంతో చనిపోత డిగ్రీ చదువుతున్న అతని చిన్న కూరులు ల రైతు భువనగిరి జిల్లా రాజాపేట మండలం నర్సాపురం గ్రామ వాసి అఖిల ఉన్న రెండెకరాల భూమిని సాగుతో బాధపడుతున్న తల్లినీ, నాయినమ్మనూ సంరక్షి స్తోంది. పనులకు ట్రాక్టర్ నడుపుతూ, వ్యవసాయం పరీక్షలకు సిద్ధపడుతోంది. తండ్రిలేని లోటును తీర్చుతూ కుటుంబానికి అండగా నిలబడింది.

**నానన్న గురించి రాస్తా!**
పన్నెంళ్ళ అమ్మాయి పదహారేళ్ల అమ్మాయి గురించి కథలుగా రాసి, దానిని బురీగాఅందరికి ముందుకు ఏడవ తరగతి చదువుతున్న అక్షయిన్‌రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మనవరాలైన అక్షయి తాను సమాజంలో ఉన్న గాథలను కదలుగా పరిచయం చేస్తాను, నానమ్మ గురించి రాస్తాను.. అంటూ తన భవిష్కర ఆ ముందుంచింది. ఆటపాటలతో రోజులు గడిపి ఎంతో మంది పిల్లల మధ్య ఉంటూనే ప్రపంచంలో పేర్లు పుస్తకాలు చదువుతూ, క్రీడల్లో రాణిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్గాన్ని రూపొందించు కుంటూ. నోవాలు నిలుస్తోంది. చిన్నపిల్లలైన పెద్ద కలలు కనవచ్చు అంటూ తన పుస్తకాన్ని చూపుతూ బావితరానికి చెబుతాం.

**చైతన్య లహరి..** బాసర ట్రిపుల్ ఐట్ ఆర్జీయూకిట్లో ఫైనలియర్ చదువుతోంది లహరి, కూటిలో బ్లాక్ బెల్ట్ కిక్ బాక్సింగ్ ప్రావీణ్యం సాదించింది. వేలో ఇండియాలో ఉషూ ప్లేయర్‌గా సత్తా చాటింది. అత్యవసరంగా రక్తం అవసరం ఉన్నవారికి సిద్ధిపేటలో 'టహరి బ్లడ్ ఫౌండేషన్' ఏర్పాటు చేసింది. నేర్చుకున్న ఆత్మరక్షణ విద్యలను విద్యార్థులకు నేర్పిస్తోంది. తేటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు 'హోప హౌజ్ ఫౌండేషన్' కార్యక్రమం జరుగుతోంది.

## తిరుప్పావై

### 14వ పాశురము

ఉజ్జళ్ కపుళైక్కడై
తోట్టత్తువావియుళ్
శెజ్గకునీర్ వాయ్నెకిళున్ద అమ్బల్
వాయ్ కూమినకాణ్,
శెంగల్ పొడిక్కూటై వెణ్ణల్
తవత్తవర్
తంగళ్ తిరుక్కోయిల్ శింగిడువాన్
పోకిన్దార్,
ఎంగళై మున్నమ్ ఎళుప్పువాన్
వాయ్ పేశుమ్,
నంగాయ్ ! ఎళున్దిరాయ్ !
నాణాదాయ్ !
నావుడైయాయ్! శంగొడు శక్కర
మేన్దుమ్ తడక్కైయన్,
పంగయక్కణ్ణానై ప్పాడేలో
రెమ్బావాయ్.



ఎర్రతామరలు వికసించినవి. నల్లకలువలు ముడుచుకొన్నవి. జేగురురాళ్ళ పొడితో రంగు అద్దిన వస్త్రమ లతో తెల్లని పలువరుస కలిగిన సన్యాసులు తమ దేవాల యమునకు ఆరాధన చేయుటకు పోవుచున్నారు. ఓ పరిపూర్ణురాలా, ఓ సిగ్గులేనిదానా, ఓ మాట నేర్పు గలదానా మధురముగా మాటలాడుదానా శంఖ చక్రముల ధరించిన పొడవైన బాహువులగల పుండరీకాక్షుని భజించుటకు రావమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను మేల్కొ లుపుతున్నారు.

ఫలం: "జ్ఞానము కలుగుతుంది"

## రంగ వల్లి





- సిందూష
కె.ఆర్.ఆర్ హిల్స్

20 చుక్కలు
4 వరసలు
ఇటు అటు వదిలి 4 వరకు





వకుళాభరణం స్నేహలత,
మల్కాజిగిరి,
హైదరాబాద్

15 చుక్కలు 6 వరుసలు
పైన సూటిచుక్కలు 5 వచ్చే వరకు
కింద 5 చుక్కలు 2 వరుసలు

## చెలి చిట్కా

★ ఉలిపిరి వున్నవారు వులపిర్లు వున్నచోట ఉత్తరేణి ఆకు రుద్దాలి. ఇలా ప్రతిరోజూ కొంతకాలం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

★ బార్లీగింజలను బాగా ఉడకబెట్టి ఆ నీళ్లలో పాలు పంచదార వేసుకొని రోజూ రెండుపూటలా త్రాగితే వేడి ఎక్కువగా ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుంది.

★ వేడిచేసినవారు బొడ్డునకు నీరుసున్నం వేసుకుంటే (రాయుట) వేడి 10 నిముషాలలో తగ్గి పోతుంది.

# రుచికరమైన కేకులు!

కొత్త సంవత్సరం అనగానే ఇళ్ల మీద స్టార్ల మెరుపులు. శాంటాక్లాజ్ ఇచ్చే కానుకలను తలచుకుని పిల్లల ముఖాల్లో మైమరపులు. ఇక వంటల సందడి గురించి ఎంత చెప్పినా తక్కువే ఎప్పుడు చేసే డోనట్స్, డైమండ్ బిస్కెట్స్ తో పాటు ఈ స్పెషల్ కేక్స్ లో కొన్ని చేసి చూడండి...

## బ్లాక్ ఫారెస్ట్ కేక్ ..

కావలసినవి: మైదా కప్పున్నర, కోకోవా పావు కప్పు, బేకింగ్ పౌడర్ చెంచా, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, పంచదార పొడి కప్పు + పావు కప్పు + 3 టేబుల్‌స్పూన్లు, పాలు కప్పు బటర్ ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్ అర కప్పు, క్రీం 2 కప్పులు, చాక్లెట్ బార్ 1 కొద్దిగా, చెర్రీపండ్లు9, చెర్రీపండ్ల ముక్కలు

తయారీ: చెర్రీపండ్ల ముక్కల్లో 3 టేబుల్స్పూన్ల పంచదార, కొన్ని నీళ్లతో చెర్రీ సిరప్ చేయాలి. చాక్లెట్బార్ను తరగాలి. కప్పు పంచదారపొడిలో బటర్ వేసి బీట్ చేయాలి. అందులో మైదా, కోకోవా, పాలు, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, సగం వెనీలాఎసెన్స్ వేసి కలపాలి. దీన్ని కేక్ ప్యాన్‌లో 180 డిగ్రీల వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. చల్లారాక.. చెర్రీ సిరప్ను లేయర్లా వేయాలి. క్రీంలో పావుకప్పు పంచదార, మిగిలిన వెనీలా కలపాలి. ఇందులో కొంత భాగాన్ని పైపింగ్ బ్యాగ్లో వేయాలి. మిగిలిన క్రీంను కేక్ మీద లేయర్ల అదొకటి, ఇదొకటి చొప్పున ఇంకో రెండు పొరలు వచ్చాక.. పైన వేసి, దాని మీద చెర్రీసిరప్ ఇలా.. చెర్రీపండ్లు, మధ్యలో కొన్ని చాక్లెట్ కర్ల్స్ వేసి మిగిలినవి కేక్ చుట్టూ అద్దాలి. పైపింగ్ బ్యాగ్లో ఉన్న క్రీంతో అందంగా బోర్డర్లు, పూలు, డిజైన్లు వేసి.. కొంతసేపు ఫ్రిజ్‌లో ఉంచితే నోరూరించే ఖిబ్లాక్ ఫారెస్ట్ కేక్ రెడీ.



## కుక్కర్ కేక్ ..

కావలసినవి: మైదాపిండి కప్పున్నర, పాలు కప్పు, పంచదార ముప్పావు కప్పు, వెన్న అర కప్పు, వెనిగర్, బేకింగ్ పౌడర్ చెంచా చొప్పున, బేకింగ్ సోడా అర చెంచా, ఉప్పు చిటికెడు, వెనీలా ఎసెన్స్ కొద్దిగా, చాక్లెట్ చిప్స్ 100 గ్రాములు



తయారీ: ఏడంగుళాల కేక్ ట్రెను వెన్నతో గ్రీజ్ చేసి.. కాస్త పిండి జల్లి అంతటా పరచుకునేలా అటూ ఇటూ కదిలించాలి. ప్రెషర్ కుక్కర్లో ఉప్పు వేసి.. దాని మీద చిన్న స్టాండ్ ఉంచి మూత పెట్టి వేడిచేయాలి. మిక్సింగ్ బౌల్లో మైదాపిండి, పంచదార, పాలు, వెన్న, వెనిగర్, ఉప్పు, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడాలను కలపాలి. ఈ మిశ్రమాన్ని కేక్ ట్రేలో వేసి రెండుసార్లు. కుదించి నట్లు చేసి.. పటకారుతో కుక్కర్లో ఉంచాలి. గ్యాస్‌కట్, వెయిట్ లేకుండా మూతపెట్టి సన్న సెగ మీద సుమారు గంట సేపు ఉడికించాలి. చల్లారాక స్లైసులుగా కట్ చేసుకోవాలి.



## కాఫీ కేక్ ..

కావలసినవి. కేక్ పిండి కోసం మైదాపిండి 3 కప్పులు, పంచదార రెండుంబావు కప్పులు, అన్సాల్టెడ్ బటర్, క్రీం కప్పు చొప్పున, చిక్కటి పాలు పావు కప్పు, బేకింగ్ పౌడర్ ముప్పావు చెంచా, బేకింగ్ సోడా, ఉప్పు అర చెంచా చొప్పున, గుడ్లు 4, వెనీలా ఎక్స్‌ట్రా ట్రాక్ట్ సరిపోతుంది.టాపింగ్ కోసం: మైదాపిండి, బ్రౌన్ షుగర్ కప్పు చొప్పున, అన్సాల్టెడ్ బటర్ అర కప్పు, దాల్చిన చెక్క పొడి చెంచా, ఉప్పు చిటికెడు

**లేయర్ కోసం:** పంచదార పావు కప్పు, మైదాపిండి టేబుల్ స్పూన్, దాల్చిన చెక్క అర

**తయారీ:** చిన్న పాత్రలో మైదా, దాల్చినచెక్క పొడి, బటర్, ఉప్పు, బ్రౌన్ షుగర్లను కలిపి పక్కనుంచాలి. మరో పాత్రలో పంచదార, దాల్చినచెక్క పొడి, మైదాలను కలపాలి. మిక్సీ జార్‌లో మైదాపిండి, పంచదార, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, ఉప్పు, బటర్ వేసి రెండుసార్లు తిప్పాలి. మరో జార్లో క్రీం, పాలు, గుడ్లు, వెనీలాలను గ్రైండ్ చేయాలి. ఈ పిండిలో సగభాగాన్ని వెన్న రాసిన కేక్ ప్యాన్‌లో సమంగా సర్ది.. దాల్చినచెక్క పొడి కొంత చల్లాలి. దాని మీద మిగిలిన పిండి వేసి.. పైన తక్కిన దాల్చినచెక్క పొడి చల్లాలి. ఈ పొర మీద మైదా, బ్రౌన్ షుగర్ మిశ్రమం పరిచినట్లు చేసి.. అవెన్‌లో 350 డిగ్రీల ఫారెన్‌హీట్ వద్ద 55 నిమిషాలు బేక్ చేయాలి. ఆవెన్ లోంచి తీసి.. గది ఇంటికి వచ్చాక పాలిథిన్ కవర్ కప్పి రెండు గంటలు ఫ్రిజ్‌లో ఉంచితే ఖికాఫీ కేక్ తిని ఆనందించవచ్చు.



## కోకోనట్ కేక్ ..

**కావలసినవి:** కొబ్బరి తురుము, ఉప్మారవ్వ, మైదాపిండి, ఆరెంజ్ జ్యూస్ కప్పు చొప్పున, పంచదార కప్పున్నర, వెజిటబుల్ ఆయిల్ పావు కప్పు, ఉప్పు చిటికెడు, కోడిగుడ్లు 4, బేకింగ్ పౌడర్ చెంచా, వెన్న, నిమ్మరసం టేబుల్ స్పూన్ చొప్పున

**తయారీ:** మిక్సింగ్ బౌల్లో కొబ్బరి తురుము, మైదా, ఉప్మారవ్వ, ఉప్పు, బేకింగ్ పౌడర్లను బాగా కలిపి పక్కనుంచాలి. ఆరెంజ్ జ్యూస్లో పచ్చ సొన, వెజిటబుల్ ఆయిల్ వేసి బీట్ చేసి.. కొబ్బరి మిశ్రమంలో కలపాలి. మరో పాత్రలో తెల్లసొన, పంచదారలను ఎలక్ట్రిక్ మిక్చర్తో కలపాలి. మెత్తటి పేస్టులా అయ్యాక.. దీన్ని కూడా కొబ్బరి మిశ్రమానికి జతచేసి కలియబెట్టాలి. అందులో నిమ్మరసం జోడించి ఇంకోసారి కలిపి.. వెన్న రాసిన ప్యాన్‌లో సమంగా సర్దాలి. అవెన్లో 180 డిగ్రీ సెల్సియస్ వద్ద 30 నిమిషాలు బేక్ చేయాలి. బయటకు తీసి.. కాస్త కొబ్బరి తురుము చల్లాలి. అంతే.. ఖికోనట్ కేక్ తిని ఆనందించడమే తరువాయి.

## లెమన్ కేక్ ....



**కావలసినవి.** మైదాపిండి కప్పున్నర, పంచదార కప్పు, పాలు ముప్పావు కప్పు, వెన్న ఆర కప్పు, వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ తగినంత, గుడ్లు 2, బేకింగ్ పౌడర్ చెంచా, నిమ్మరసం, లెమన్ జెస్ట్ టేబుల్ స్పూన్ చొప్పున రువా.

**తయారీ,** పంచదార, వెన్నలను ఎలక్ట్రిక్ మిక్చర్ కలపాలి. అందులో కోడిగుడ్లు, వెనీలా ఎక్స్ ట్రాక్ట్ జతచేసి మళ్లీ కలపాలి. మరో పాత్రలో మైదా, బేకింగ్ పౌడర్లను కలపాలి. దానికి పాలు, నిమ్మరసం, లెమన్ జెస్ట్ జతచేసి మెత్తటి పేస్టులా చేయాలి. ప్యాన్‌లో వెన్న రాసి.. మిశ్రమాన్ని సమంగా సర్దాలి. అవెన్ను హీట్ చేసి.. 175 డిగ్రీల సెల్సియస్ వద్ద 35 నిమిషాలు బేక్ చేస్తే... 'లెమన్ కేక్' తయారైనట్లే.

## పెదిమలు పలిగితే ఏం చేయాలి

★ పెదిమలు పగిలితే వెన్నపూసగాని, నెయినయగాని రాసేనత మపెదిమలు పగలడం తదగ్గుతుంది.

★పినట్ బట్టర్, కోకో బట్టర్‌గాని అప్లై చేస్తే పెదిమలు పగుళ్లపోతాయి.

★ గులాబి రేకులు నూరకి పాలమీగడ కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి.

★ పాలమీగడలో గ్లిజరన్ రెండుచుక్కలు కలిపి పెదవులకు రాస్తే పగళ్ళుపోతాయి. 5. గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటి విశ్రమాల్ని పెదవులకు రాసి పావు గంట తర్వాత కడుగుకోవాలి. పగుళల్ళు తగుతాయి


★ జాజికాయ, పొడిపసుపు, నెయ్యి సమభాగాలుగాచేసి కలిపి పెదవులకు రాస్తే పగుళ్ళుపోతాయి.

**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్,
డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్- 80.
Gmail: cheli@vaartha. com

# ఇన్సులిన్ సూది గుండెకు చేటు

డయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.

**ఇన్సులిన్ సూది..**
గుండెకు చేటుడయాబెటిస్ రోగులు లేని వీధి లేదు. దేశంలో రోజు రోజుకూ చక్కెర వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారు. దీని నివారణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి ఇన్సులిన్‌తో జీవితకాలం నెట్టుకురావాల్సిన దుస్థితే. ఇప్పటికి ఇన్సులిన్‌కి ప్రత్యామ్నాయం లేదు. డయాబెటిస్‌తోపాటు ఎన్నో ఇబ్బందులు పడుతున్న వారికి మరో చేదువార్త చెప్పారు ఫిన్లాండ్‌లోని కువోపి యూనివర్సిటీ హాస్పిటల్ వైద్యులు. ఇన్సులిన్ ప్రభావం వల్ల గుండె కవాటాల పనితీరు తగ్గుతుందని వాళ్లు నిర్వహించిన ఓ అధ్యయనంలో గుర్తించారు.
ఇన్సులిన్ ఉపయోగిస్తున్న 45 ఏళ్ల పైబడిన రోగుల గుండె పనితీరుపై వాళ్లు అధ్యయనం చేశారు. ఇన్సులిన్ ప్రభావం వల్ల ధమని కుంచించుకుపోతున్నట్లుగా గమనించారు. ఇలా జరగడం వల్ల ధమని పూర్తిగా తెరుచుకోదు.అప్పుడు గుండె నుంచి శరీరానికి జరిగే రక్త సరఫరాకు ఆటకం కలుగుతుంది. దీంతో గుండె విఫలమవడం (హార్ట్ ఫెయిల్యూర్) జరగుతుందని, చివరికి ప్రాణహానీ ఉంటుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య మొదలైనప్పుడు గుండె కొట్టుకోవడం (పంపింగ్) కొంచెం కష్టంగా ఉంటుంది. (అధిక) రక్తపోటు, వికలం చెందిన ధమనులు ఉన్నవాళ్లు డయాబెటిస్ వల్ల ఇన్సులిన్ తీసుకుంటూ ఉంటే ధమని మూసుకుపోయే ప్రమాదం మరింత తీవ్రంగా ఉంటుందని కూడా ఈ పరిశోధకులు చెబుతున్నారు.



# వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. టాప్-5లో హారిక, రౌనక్



**ఢిల్లీ:** ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఓపెన్‌విభాగంలో భారత్ నుండి 9 మంది గ్రాండ్ మాస్టర్లు, మహిళల విభాగంలో 8 మంది క్రీడాకారిణులు ఈ మెగా ఈవెంట్‌లో పోటీపడుతున్నారు. న్యూయార్క్‌లో తొలి రోజు ఓపెన్ విభాగంలో 5 రౌండ్ గేమ్‌లు, మహిళల విభాగంలో 4 రౌండ్ గేమ్‌లు జరిగాయి. ఐదు రౌండ్లు ముగిశాక ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వాని 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. భారత్‌కే చెందిన ఇరిగేశి అర్జున్ 4 పాయింట్లతో 12వ ర్యాంక్‌లోను, ప్రణవ్ 3.5 పాయింట్లతో 32వ ర్యాంక్‌లోను ప్రజ్ఞా ప్రజ్ఞానంద 3 పాయింట్లతో 56వ ర్యాంక్‌లోను, దీప్తాయన్ ఘోష్ 3 పాయింట్లతో 69వ ర్యాంక్‌లోను, హర్ష భరతకోటి 2 పాయింట్లతో 108వ ర్యాంక్‌లో, అరవింద్ చిదంబరం 2 పాయింట్లతో 120వ ర్యాంక్ కార్తీక్ వెంకటరామన్ 1.5 పాయింట్లతో 144వ ర్యాంక్‌లో, 1.5 పాయింట్లతో 156వ ర్యాంక్లో ఉన్నారు. ప్లేయర్ల పాయింట్లు సమంగా ఉంటే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకులను వర్గీకరిస్తున్నారు. హెల్గీ గ్రేటర్సన్ (ఐస్లాండ్), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్), షాంగ్లీలు (చైనా)లపై గెలిచిన రౌనక్, సామ్యూల్ సెవియన్ (అమెరికా), రేరాబ్సన్ (అమెరికా)లతో గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. డేవిడ్ బ్రాడ్‌స్కయ్ (అమెరికా), విక్టర్ బోలోగన్ (మాల్డోవా), ఫిడేల్ జిమెనెజ్ (అమెరికా), ఎల్తాజ్ సఫార్లీ (అజర్ బైజాన్)లపై గెలిచిన అర్జున్ సామ్యూల్, సెవియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో నాలుగు రౌండ్ల తర్వాత తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక 3.5 పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో నిలిచింది. ఇనా అగ్‌రెస్ట్ (స్వీడన్), నటాలియా జుకోవా (ఉక్రెయిన్), ఉల్వియా ఫతాలియెవా (అజర్‌బైజాన్)లపై నెగ్గిన హారిక, టియోడోరా ఇన్‌జాక్ (సెర్బియా)తో గేమును డ్రా చేసుకుంది. భారత్‌కే చెందిన వైశాలి 3 పాయింట్లతో 15వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ 2.5 పాయింట్లతో 35వ ర్యాంక్‌లో, కోనేరు హంపి 2.5 పాయింట్లతో 38వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి 2 పాయింట్లతో 57వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక 2 పాయింట్లతో 61వ ర్యాంక్‌లో, దివ్య దేశ్‌ముఖ్ 2 పాయింట్లతో 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ 1.6 పాయింట్లతో 78 ర్యాంక్‌లో ఉన్నారు.



కీలక బాక్సింగ్ డే టెస్టు..

# తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 358

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ నాలుగో మ్యాచ్‌లో ఎట్టకేలకు టీమిండియా ఫాలో ఆన్ ప్రమాదం నుండి బయటపడింది. మెల్‌బోర్న్‌లో మూడో రోజు శనివారం నితీష్, వాష్టింగ్టన్ సుందర్‌ల వీరోచిత ఇన్నింగ్స్ ఆధారంగా టీమిండియా ఆస్ట్రేలియాపై పునరాగమనం చేసింది. ఓ దశలో ఫాలో ఆన్ ప్రమాదంలో పడిన భారత్ జట్టు అనూహ్యంగా 116 పరుగుల వెనుకంజలో నిలిచేలా చేశారు. దీంతో శనివారం నాడు ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 358 పరుగులు చేసింది. క్రీజులో నితీష్‌రెడ్డి 105 పరుగులతో, మహ్మద్ సిరాజ్ 2 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇక ఓవర్‌నైట్ స్కోరు 5 వికెట్లు నష్టానికి 164 పరుగులతో భారత్ మూడో రోజు ఆట ప్రారంభించింది. రిషబ్ పంత్ 6 పరుగులు, రవీంద్ర జడేజా 4 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. తొలి సెషన్‌లో 28 పరుగుల వద్ద రిషబ్ ఔట్ కాగా, 17 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యారు. ఆ సమయంలో ఇండియా స్కోరు 7 వికెట్లు నష్టానికి 221 పరుగులుగా ఉంది. ఇక్కడ నుండి నితీష్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్ 8వ వికెట్‌కు 285 బంతుల్లో 127 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఫాలో ఆన్‌ను తప్పించారు. 162 బంతుల్లో 50 పరుగులు చేసి సుందర్ ఔటయ్యాడు. ఆస్ట్రేలియా తరపున పాట్ కమిన్స్ 3 వికెట్లు, స్కాట్ బోలాండ్ 3 వికెట్లు తీశారు. నాథన్ లియాన్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. కాగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా 116 పరుగుల స్కోరుతో ఆధిక్యంలో కొనసాగుతోంది.

# బంగారానికి పెరిగిన డిమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నిఫ్టీ, ఎస్‌అండ్ పీ 500 ఇండెక్స్ కంటే ఎక్కువ రాబడి ఈ ఏడాది బంగారం అందించింది. మార్కెట్ నిపుణుల లెక్కల ప్రకారం దాదాపు 27 శాతం రాబడితో ఈ ఏడాదిని ముగించనుంది. బంగారం వినియోగం పెరగడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు దీనికి కారణం గా చెప్పవచ్చు. 2024వ సంవత్సరం బంగారానికి బాగా కలసి వచ్చింది. మరి 2025లో ఈ మార్కెట్ మరింత పెరగవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఊహించిన విధంగానే డాలర్ బలపడింది. దీంతో నవంబర్ నుంచి బంగారానికి కొంతమెరుపువచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో బులి యన్ మొత్తం డిమాండ్ వంద బిలియన్ డాలర్ల ను దాటింది. 2010 తర్వాత 2024లోనే బంగారం ధర బాగా పెరిగింది. ఈ లోహానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దానికి పలుకారణాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలలో యుద్ధాలు ముమ్మరంగా జరు గుతున్నాయి. ఒక దేశంపై మరొకటి దాడులు చేసుకుం టున్నాయి ఇజ్రాయెల్ - ఇరాన్, ఉక్రెయిన్ - రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాలతో భయాందో ళనలు కలుగుతున్నాయి. అలాగే సిరియాలో బషర్ అల్ అసద్ పాలన పతనంతో రాజకీయ గందరగోళం నెలకొంది. ఇలాంటి సమయంలో బంగారంపై పెట్టుబడులు పెట్టడమే సురక్షి తమని ప్రజలు భావిస్తున్నారు. వివిధదేశాలకు చెందిన సెంట్రల్‌బ్యాంకులు ఈ యేడాది బంగారాన్ని బాగా కొను గోలు చేశాయి. అలాగే యూఎస్ ఫెడ రల్ రిజర్వ్ బ్యాంకు రేటు తగ్గింపులు కూడా బంగారాన్ని ఆకర్షణీయంగా మార్చాయి. ద్రవోల్బణం నుంచి రక్షణ కోరుకునే పెట్టుబడిదారులు బంగారం కొనుగోలుకు ఆసక్తి చూపారు. ఈ యేడాది అక్టోబర్ 30వ తేదీన బంగా రం ఔన్సు ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 2788.54 డాలర్లకు చేరింది. వచ్చే యేడాది ఈధర మరింత పెరుగుతుందనే అంచనా లు ఉన్నాయి. 2025 డిసెంబర్ నాటికి 30,000డాలర్లకు చేరు తుందని చెబుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సి ల్ (డబ్ల్యూజీసీ) అంచ నాల ప్రకారం, ఆసియాలోని ఈక్విటీలు, రియల్‌ఎస్టేట్ నుంచి వచ్చే యేడాది బంగారానికి పోటీ ఎదురవుతుంది.

# థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు ఓకే!




**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది.ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (పిపిఐ) లను అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లి కేషన్లను వినియోగించి చెల్లింపు లు చేసుకునే విధానంమార్పులు చేసింది. ఈ మేరకు ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపె యిడ్ చెల్లింపు సాధనాల్లో (పిపిఐలు) ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలు స్తారు. మీరు వాటి ద్వారా యుపిఐ, ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా పిపిఐ డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపు లను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐతెలిపింది. వాలెట్, యూపీఐ యాప్ వేర్వేరు కంపెనీల యాజమాన్యంలో ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ వాలెట్‌లను యూపీఐ యాప్‌కి కనెక్ట్ చేయవచ్చు. అంటే వాలెట్‌లోని మొత్తాన్ని వినియోగదారు ఇతర యూపీఐ అప్లికేషన్‌లలో కూడా ఉపయోగించవచ్చు. ఉదాహరణకు.. మీరు మీఫోన్‌పే, పేటిఎంవాలెట్‌లో ఒక మొత్తాన్ని డిపాజిట్ చేశారని అనుకుందాం. ఇంతకుముందు,కంపెనీలు ఉపయోగించినప్పుడు మాత్ర మే ఈ మొత్తాన్ని చెల్లింపుల కోసం ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు మీరు మీ ఫోన్‌పే వాలెట్‌లోని డబ్బుతో చెల్లించడానికి ఇతర యుపిఐ యాప్‌లను ఉపయోగించవచ్చు. ఇది డిజిటల్‌గా చెల్లించే టప్పుడు వినియోగదారులకు కొత్త సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా గిఫ్ట్ కార్డ్‌లు, మెట్రో రైల్ కార్డ్‌లు, డిజిటల్ వాలెట్‌లను ఉపయోగించే పీపీఐ వినియోగదారులు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

# క్రికెట్‌లో కాంట్రవర్సీ

## విమర్శల నిర్ణయాలు

## వివాదాల్లో ప్లేయర్లు




**ఢిల్లీ:** క్రికెట్ వందల కొద్దీ వికెట్లు, అంటే టన్నుల కొద్దీ పరుగులు, కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసాలు, అరుదైన రికార్డులు. ఇవి మాత్రమే కాదు, క్రికెట్‌లో అనేక రకాల వివాదాలు కూడా ఉంటాయి. ఈ ఏడాదిలో క్రికెట్‌లో ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లతో పాటు కొన్ని కాంట్రవర్సీలను కూడా అందించింది. అటు అభిమానులు, ఇటు ఎక్స్‌పర్ట్‌లు తెగ చర్చించేసుకున్న టాప్ 5 వివాదాల గూర్చి తెలుసుకుంటే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల జాబితా నుంచి శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌ను తప్పించి సంచలన నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో రంజీ ట్రోఫీకి వారు గైర్హాజరవడం వల్ల బీసీసీఐ ఆగ్రహించింది. అయితే నేషనల్ క్రికెట్ అకాడమీ రాబోయే దేశీయ సీజన్ కోసం తమ హై పెర్ఫార్మెన్స్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌లో ఇద్దరు ఆటగాళ్లను చేర్చింది. విమర్శకులు ఈ చర్యను తప్పుబట్టారు. మినహాయించిన ఆటగాళ్లకు అకస్మాత్తుగా ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. అలాగే 2024 టీ20 ప్రపంచ కప్‌లో దక్షి ణాఫ్రికాపై భారత్ విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్యకుమార్ రోప్‌ని టచ్ చేశాడా? లేదా? అని థర్డ్ అంపైర్ చాలా యాంగిల్స్‌లో టెస్ట్ చేశాడు. చివరికి అవుట్ అని ప్రకటించాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ రోప్‌కి తగిలాడని, భారత్‌కు ప్రయోజనం చేకూర్చేలా నిర్ణయం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇక కీలక మ్యాచ్‌లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియన్ ఉమెన్స్ ప్లేయర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఎల్‌బీడబ్ల్యూగా అవుట్ అయింది. అంపైర్ అవుట్ ఇచ్చాక, ఆమె రివ్యూ కోరింది. లెగ్ స్టంప్ వెలుపల బంతి పిచ్ అయిందని థర్డ్ అంపైర్ అవుట్ కాదని ప్రకటించాడు. అయితే లిచ్‌ఫీల్డ్ బాల్ ఆడేముందు స్టాన్స్ మార్చిందని, ఆమె రైట్ హ్యాండ్ బ్యాటింగ్ ఆడినట్లు పరిగణించాలని భారత ప్లేయర్లు వాదించారు. అంపైర్ వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున చర్చలు నడిచాయి. కాగా ఐపీఎల్ మాజీ కమీషనర్ లలిత్ మోదీ షాకింగ్ పాడ్‌కాస్ట్‌తో క్రికెట్ ప్రపంచాన్ని షేక్ చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ యజమానులు అంపైర్ నిర్ణయాలను తారుమారు చేయడం, బంతులను మార్చడం, వేలంలో రిగ్గింగ్ చేయడం వంటి అనైతిక పద్ధతులను అనుసరించినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు తీవ్ర చర్చలకు దారితీశాయి. కొందరు లలిత్ వ్యాఖ్యలను నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరికొందరు పూర్తి విచారణకు డిమాండ్ చేశారు. మరో సంఘటనలో 2024లో ఐపీఎల్ అభిమానులకు హార్దిక్ పాండ్య టార్గెట్ అయ్యాడు. దాదాపు ప్రతి మ్యాచ్‌లో పాండ్యపై ముంబయి ఫ్యాన్స్ వ్యతిరేకత వ్యక్తం చేశారు. ముంబయి ఇండియన్స్‌కి తిరిగి రావడానికి గుజరాత్ టైటాన్స్‌ను వదిలేశాడనే పుకార్లు వినిపించాయి. రోహిత్ శర్మ ఉండగా కెప్టెన్సీ తీసుకోవడం వివాదాస్పమైంది. ఈ తీరు ముంబయి అభిమానులకే కాదు, ఐపీఎల్ అభిమానులకు కూడా నచ్చలేదు.



# కబడ్డీ లీగ్ టైటిల్ పోరుకు రెడీ

## అర్హత సాధించిన హరియానా, పాట్నా

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పికేఎల్)-2024 టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. సెమీ ఫైనల్స్ ముగిసిన అనంతరం టైటిల్ పోరులో ఏఏజట్లు ఉన్నాయనేది తేలిపోయింది. సెమీఫైనల్స్‌లో హరియాణా స్టీలర్స్ వరుసగా రెండో సారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. పూణేలో జరిగిన తొలిసెమీఫైనల్లో హరియాణా స్టీలర్స్ 28-25 పాయింట్ల తేడాతో యూపీ యోధాస్‌ను ఓడించింది. తాజా సీజన్లో తిరుగులేని ఆధిపత్యంతో గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన హరియాణా స్టీలర్స్ సెమీస్‌లోనూ అదేజోరు కొనసాగించింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరులో తొలి అర్ధభాగం ముగిసేసమయానికి హరియాణా 12-11తో ముందంజలో నిలిచింది.

ద్వితీయార్థంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఒత్తిడితోకి నెట్టి చివరి వరకూ దాన్ని కొనసాగించిన స్టీలర్స్ తుది పోరుకు చేరింది. హరయాణా తరపున శివమ్ పతారె 7 పాయిం ట్లు, వినయ్ 6 పాయిండుట్ల సాధించారు. రాహుల్ సత్పా ల్ 5 పాయింట్లతో ట్యాక్లింగ్‌లో అదరగొట్టాడు. ఓవరరాల్‌గా ఈ మ్యాచ్లో స్టీలర్స్ 15 రెయిడ్ పాయింట్లు సాధించగా, యూపీ యోధాస్ 18 రెయిడ్ పాయింట్లు ఖాతాలో వేసుకుంది. అయితే డిఫెన్స్‌లో మెరుగైన ప్రదప్రర్శన చేసిన స్టీలర్స్ ప్రత్యర్థిని ఒకేసారి ఆలౌట్ చేయడంతో పాటు, మరో రెండు ఎక్స్ట్రా పాయింట్లు సాధించి ముందంజ వేసింది. యూపీ యోధాస్ తరఫున స్టార్ రెయిడర్ గగన్‌గౌడ 10 పాయింట్లతో పోరాడగా, భవానీ రాజ్‌పుత్, హితేశ్ చెరో 5 పాయింట్లు సాధించారు. కాగా రెండోసెమీ ఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరెట్స్ 32-28 పాయింట్ల తేడాతో మరో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీపై గెలుపొందింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో ఆఖర్లో ఒత్తిడిని అధిగమించిన పైరేట్స్ విజయతీరానికి చేరింది.


वित्त मंत्रालय
MINISTRY OF FINANCE

గమనిక

GST పన్ను చెల్లింపుదారులు!

2023-2024 ఆర్థిక సంవత్సరానికి మీ వార్షిక రిటర్న్, ఫారమ్ GSTR-9* మరియు ఫారమ్ GSTR-9C# లో దయచేసి దాఖలు చేయండి

గడువు తేదీ ముందుగా
డిసెంబర్ 2024
31

CBC 15502/13/0004/2425

*GSTR-9 ఫారం దాఖలు చేయవలసిన, పన్ను చెల్లింపుదారులు

మొత్తంగా వార్షిక టర్నోవర్ రూ. 2 కోట్లు పైగా (ఆర్థిక సంవత్సరం 2023-2024లో) కలిగి వున్న GST పన్ను చెల్లింపుదారులు అందరూ, క్రింద వారు తప్ప

- ఇన్‌పుట్ సర్వీస్ పంపిణీదారుడు
- కాజువల్‌గా పన్ను చెల్లించవలసిన వ్యక్తి
- TDS తగ్గింపుదారుడు
- TCS కలెక్టర్
- నాన్-రెసిడెంట్ అయిన పన్ను చెల్లించవలసిన వ్యక్తి

# ఫారం GSTR-9C దాఖలు చేయవలసిన పన్ను చెల్లింపుదారులు

పన్ను చెల్లింపుదారులు ఎవరి మొత్తంగా వార్షిక టర్నోవర్ రూ.5 కోట్లు పైన వున్నవారు (ఆర్థిక సంవత్సరం 2023-2024లో) GSTR-9 ఫారంలో వార్షిక రిటర్న్‌తో సహా ఒక స్వయం-ధృవీకరణ సమాధానపరిచే స్టేట్‌మెంట్, ఫారం GSTR-9C లో దాఖలు చేయవలసివుంది

ఫారం GSTR-9 మరియు ఫారం GSTR-9C ఆలస్యంగా దాఖలు చేస్తే ఆలస్యపు ఫీజు చెల్లించవలసి వుంటుంది

GST వార్షిక రిటర్న్‌ల పై వివరాల కొరకు దయచేసి స్కాన్ చేయండి

Central Board of Indirect Taxes and Customs

@cbicindia @cbic_india @cbicindia @CBICINDIA @CBIC india www.cbic.gov.in


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.